ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-3-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 55 పేజీలు: 16 వెల: 6.50

## భారత్‌లో పర్యటనకు పుతిన్ అంగీకారం

5లో

## 2వేల వీసా అపాయింట్‌మెంట్లు రద్దు చేసిన అమెరికా

# రెండేళ్లలో పోలవరం పూర్తి

## 2027 డిసెంబర్ నాటికి కల సాకారం

### 11 యేళ్ల తర్వాత నిర్వాసితులను ఆదుకున్న ఘనత కూటమిదే

### ప్రాజెక్టునుంచి నీరు వదిలేలోపే పునరావాసం పూర్తి

### నిర్మాణ పనులు ఏరియల్ సర్వేద్వారా పరిశీలించిన సిఎం చంద్రబాబు




గురువారం పోలవరం ప్రాజెక్టును సందర్శించి నిర్వాసితుల సమస్యలు తెలుసుకుంటున్న సిఎం చంద్రబాబు

**ఏలూరు/పోలవరం,మార్చి,27, ప్రభాతవార్త :** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ఇప్పటికి 829 కోట్ల రూపాయలు నేరుగా నిర్వాసితుల ఖాతాల్లోకి వేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. పోలవరానికి నీరు వదిలే ముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు ఎపికి జీవనాడి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సిఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.అనంతరం నిర్వాసితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారని, 2014లో ప్రభుత్వం వచ్చాక రూ. 4,311 కోట్ల పరిహారం చెల్లించినట్లు ఆయన వివరించారు. ప్రాజెక్ట్ నిర్మాణం చురుగ్గా సాగుతున్న తరుణంలో 2019లో కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్కసారిగా పనులు నిలిచిపోయాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఆఐదేళ్లలో ఒక్కసారి >>2



గురువారం స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో నిర్వహించిన సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి నారాయణ

## 2047కు రాష్ట్రంలో మురికివాడలుండవు..

### మౌలికవసతుల కల్పనలో మరింత అభివృద్ధి - మంత్రి నారాయణ

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** మన రాష్ట్రాన్ని 2047 నాటికి మురికివాడ (స్లమ్ ఏరియాలు)ల రహితంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ అన్నారు. స్వర్ణాంధ్ర 2047పై >>2

## ఉగాది రోజున 'పి4' ప్రారంభానికి ఏర్పాట్లు

### ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారి: సిఎస్ విజయానంద్



**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** పి4 విధానాన్ని ఈనెల30వతేది ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయం వెనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రాష్ట్ర స్థాయిలో లాంఛనంగా ప్రారంభించనున్నారని అందుకు తగిన పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో సమావేశం ద్వారా చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. పి4 (ప్రభుత్వ, ప్రవేట్,ప్రజల, భాగస్వామ్యం)తో సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుండి పైకి తీసుకురావాలనే ఆశయంతో పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ పి4 విధానంపై ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పి4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉగాది పర్వదినం నాడు అమరావతి వేదికగా నిలవనుందన్నారు. 30వ తేదీ సాయంత్రం 5గం.ల నుండి రాత్రి 7గం.ల వరకూ ఈకార్యక్రమం జరగనుందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారందరినీ ఆదివారం మధ్యాహ్నం 3గం.ల లోపు వేదిక వద్దకు తీసుకురావాల్సి ఉందని ఆదిశగా అందరు జిల్లా కలక్టర్లు తగిన తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇప్పటికే ఇందుకు సంబంధించి అమరావతి ప్రధాన వేదిక వద్ద ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి స్వయం సహాయక >>2



గురువారం విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిఎం చంద్రబాబు

## ప్రతి మైనారిటీ కుటుంబాన్ని ఉన్నత స్థితికి తెస్తా

### ప్రభుత్వ ఇఫ్తార్ విందులో సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి ముస్లిమ్ కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకుని వస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడతామన్నారు. ముస్లిములందరికి పూర్తి గౌరవం, భద్రత ఇస్తామన్నారు. మత సామరస్యాన్ని కాపాడాతమన్నారు.తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మైనార్టీలకు అండగా ఉందని స్పష్టం చేశారు. వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ సంక్షేమశాఖ విజయవాడలోని ఓ సమావేశ ప్రాంగణంలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇచ్చింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా >>2

## చేనేత మరమగ్గాలకు ఉచిత విద్యుత్

### రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ.మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** నేత కార్మికులకు, చేనేత మరమగ్గాలకు ఉచిత విద్యుత్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. కార్మికులకు నెలకు 200 యూనిట్లు, మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్పిస్తూ పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ జిఓ 44ను బుధవారం విడుదల చేశారు. ఈ నిర్ణయం వల్ల 93 వేల మంది కార్మికులకు, 10,534 పవర్ లూమ్స్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుం దని ప్రభుత్వం అంచనా వేస్తుంది. చేనేత కార్మికుల మర మగ్గాలకు ఉచిత విద్యుత్తును ఇవ్వాలని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావే శాల్లో కీలక బిల్లుగా ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ మేరకు ఇప్పుడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వీటిని వెంటనే అమలు చేస్తోంది.



28-3pg2fBV.qxd:28-3pg2fBV.qxd 1/1/02 6:54 AM Page 1







గురువారం పోలవరం ప్రాజెక్టు వద్ద నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# రెండేళ్లలో పోలవరం పూర్తి

>> కూడా నిర్వాసితుల గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని ఆరోపించారు. కనీసం నిర్వాసితుల సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవని ఆయన అన్నారు. పోలవరం పూర్తవ్వాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఎపిలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధాని మోడీని ఒప్పించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వీలైనంత వరకు నిర్వాసితులకు న్యాయం చేసి ఆదుకోవాలని ముందుకెళ్లామని. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లో రూ.829 కోట్లు జమ చేసినట్లు ఆయన వివరించారు. 2014-19 మధ్య అప్పటి ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని జగన్ రూ.10 లక్షలు పరిహారం ఇస్తానని అబద్ధపు హామీలు ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఐదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఒక్కపైసా బాధితులకు కూడా ఇచ్చింది లేదని. కనీసం వరదలు వచ్చినప్పుడు కూడా మిమ్మల్ని పట్టించుకోలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. మళ్లీ రానున్న రోజుల్లో మీ దగ్గరకు వచ్చి అది చేస్తాం... ఇది చేస్తాం అని చెప్పి మాయమాటలు చెబుతాడని, ప్రజలు అప్రమత్తతో ఉండాలని ఆయన సూచించారు. గత పాలకులు పోలవరం ప్రాజెక్టుకు ఏ గతి పట్టించారో కళ్లారా చూశారని, 2019లో తెలుగు దేశం ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేదని ఆయన అన్నారు. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయిందని, రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైఎస్సార్సీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని అన్నారు. ఇప్పుడు మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మిస్తున్నామని. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి తప్ప దుర్వినియోగం చేయకూడదని ఆయన అన్నారు. గత పాలకులు పోలవరం నిధులు మళ్లించారని, తాను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశానని అన్నారు. అప్పట్లో 33 సార్లు ప్రాజెక్టును సందర్శించి ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షించినట్లు చెప్పారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తామని అన్నారు. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారని. విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లిస్తామని, ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వమని ఆయన స్పష్టం చేశారు. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించారని, ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే ఈ ప్రాంత రైతులు ఈ పాటికే స్థిరపడేవారని, పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ. 2,500 కోట్ల ఆదాయం వచ్చేదని, దాన్ని కూడా ఆలస్యం చేయడంతో అదనపు భారం పడి ఖర్చు కూడా పెరిగిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. భూనిర్వాసితులు బ్రహ్మాండంగా ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించారని ఆయన అభినందించారు. మీరు ధైర్యంగా ఉండాలని, ఇది ప్రజల ప్రభుత్వమని, మనందరి ప్రభుత్వమని. మంచిని మంచిగా చెప్తే మరింత మంచి జరుగుతుందని, మంచి చేసిన వారికి సహకరించకపోతే తప్పే అవుతుందని అన్నారు. ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75 వేలు అదనంగా మన కూటమి ప్రభుత్వం అందిస్తోందని అని సీఎం చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు గురువారం పోలవరం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్రమంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.

గురువారం మధ్యాహ్నం 12.10 ని॥లకు హెలికాప్టర్ ద్వారా పోలవరం చేరుకున్న ముఖ్యమంత్రి ముందుగా ఏరియల్ సర్వే ద్వారా ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా॥ నిమ్మల రామానాయుడు, రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మద్దిపాటి వెంకటరాజు, పత్సమట్ల ధర్మరాజు, డా॥ కామినేని శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఏలూరు రేంజి ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఎపి ఎఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత, ప్రభృతులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

# మురికివాడలుండవు..

>> నేషనల్ కాన్ఫరెన్స్‌లో భాగంగా ఒక రోజు వర్క్ షాపును స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ విజన్ 2047లో పది సూత్రాల అమలుతో మన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని తెలిపారు. 2047 నాటికి దేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటుందని, ఆ సమయానికి మన రాష్ట్రాన్ని సమగ్రమైన, సమతుల్యమైన అభివృద్ధికి నమూనాగా రూపొందిస్తామన్నారు. వికసిత్ భారత్ ఆశయాలను దృష్టిలో ఉంచుకుని సిఎం చంద్రబాబు విజన్ 2047ను రూపొందించారని పేర్కొన్నారు. విజన్ 2047లో కీలక అంశంగా అమరావతి కూడా ఉందన్నారు. అమరావతిని కేవలం మౌలిక వసతుల ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా నాణ్యమైన జీవన ప్రమాణాలు కలిగి ఉండేలా డిజైన్ చేశామని చెప్పారు. పట్టణాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అర్బన్ డెవలప్మెంట్‌కు నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతో రాష్ట్రంలో పట్టణాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఆర్థిక వనరుల వినియోగం ద్వారా పట్టణాల అభివృద్ధికి ప్లానర్‌లు, ఆర్కిటెక్ట్‌లు తమ వంతు సహకారం అందించాలని కోరారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ వ్యూహాత్మక పెట్టుబడులు, సహకారం ద్వారా స్థిరమైన పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల వృద్ధి, ఆర్థిక స్థితిస్థాపకతపై ప్రాధాన్యత ఉంటుందన్నారు. భారత దేశంలోనే ఏపీని ఒక ప్రముఖ రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి ఒక రోడ్ మ్యాప్‌ను రూపొందిస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి పనికి ఒక ప్రణాళిక అవసరమని, ఒక్క రోజులో అద్భుతాలు జరగవని, మన రాష్ట్రాన్ని దేశంలోనే ప్రత్యేక గుర్తింపు రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి పక్కా ప్రణాళిక అవసరమని, ఆ దిశగా ముందుకు సాగుతున్నామన్నారు, నిత్య కృషి ఉత్తమ ఫలితాలను ఇస్తుందని తెలిపారు. మన దేశంలో ప్లానింగ్ సిటీలు లేవన్నారు. ఇప్పటికీ వరదల సమయంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటున్నామని, కాని అమరావతిని ఒక ప్లానింగ్ సిటీగా రూపొందిస్తున్నామన్నారు. క్లీన్, గ్రీన్ సిటీగా అమరావతి నిలవనుందన్నారు. అనంతరం నిపుణులు నీతి అయోగ్, ఆర్థిక సలహా, ప్రజా విధానం, పట్టణ పాలన మరియు పట్టణ ప్రణాళిక తదితర అంశాలపై తమ విలువైన సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో టీసీపీవో చీఫ్ ప్లానర్ ఎన్. ధీరేన్, డాక్టర్ అమోఘ కుమార్ గుప్తా, డాక్టర్ రమేష్ శ్రీకొండ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలకన్న ముందే పోలవరం జాతికి అంకితం

**ఏలూరు/పోలవరం, ప్రభాతవార్త :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయడం నిర్వాశితులకు నీడకల్పించడం, 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని సంకల్పించినా 2027 పుష్కరాల కన్నా ముందే ప్రాజెక్టును జాతికి అంకితం చేయడానికి కాంట్రాక్టర్లు అధికారులు చిత్తశుద్దితో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం ప్రాజెక్టు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. నిర్ధేశిత సమయానికి పని పూర్తిచేయని కాంట్రాక్టర్లలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టగలమన్నారు. కాంట్రాక్టర్ల అలసత్వం వహించొద్దని హెచ్చరించారు. డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలన్నారు. ఇసిఆర్ఎఫ్ గ్యాప్ -2 పనులను 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అనుకున్న ఈ పనులను ఏప్రియల్ నాటికి పూర్తయ్యేలా కృషిచేయాలన్నారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మించాలన్నారు. ఒక్కసారి ఓట్లు వేసినందుకు రాష్ట్రానికి ముఖ్యమైన జీవనాడి దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు. వైఎస్సార్సీ హయాంలో జరిగిన తప్పులను చరిత్ర ఎప్పటికి క్షమించదన్నారు. గత పాలకులు అహంభావం, తెలియనితనం, రాజకీయ వివక్షత వల్ల జాతికి నష్టం చేకూరిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# ఇక విదేశాలకు 'వెంకన్న'!

## అన్ని దేశాల్లోనూ తిరుమల తరహాలో ఆలయాల నిర్మాణానికి ప్రణాళికలు

## దేశంలోని రాష్ట్రాల రాజధానులకు విస్తరణ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కోట్లాదిమంది భక్తుల ఇష్టదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని, సేవలను ఖండాంతరాలకు వ్యాప్తి చేయడానికి అవసరమైన దేవాలయాల నిర్మాణం చేపట్టాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తోంది. నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల ఏడుకొండల వేంకటేశ్వరుడు అందరి దేవుడని, మహిమాన్వితగల స్వామిగా వైఖానస ఆగమోక్తంగా పూజలందు కుంటున్నాడు. హిందువులు ఉన్న ప్రతి చోటా ఆలయాలు ఉండాలనే ధృఢ సంకల్పం ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యక్తంచేయడంతో టిటిడి పాలకమండలి, అధికారులు కార్యాచరణ అమలుచేసే దిశగా అడుగులేస్తున్నారు. దేశంలోనేగాక విదేశాల్లోనూ అత్యధికంగా హిందువులు ఉన్న ప్రతి చోటా శ్రీనివాసుడి ఆలయాలు నిర్మాణం చేసి, హిందూ సనాతన ధర్మవ్యాప్తికి మరింతగా కృషి చేయాలనే భావన వ్యక్తమవుతోంది. ఇప్పటికే దేశంలోని అనేక రాష్ట్రాల రాజధానుల్లోనూ వెంకన్న ఆలయాల నిర్మాణం చేయాలని టిటిడి కృత నిశ్చ యంతో ఉంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయా రాజధానుల్లో ఆలయాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని కోరుతూ లేఖలు కూడా రాశారు. మరికొన్ని రాష్ట్రాలకు లేఖలు రూపంలో విజ్ఞప్తి చేస్తోంది. శేషాచలం కొండ ల్లోని సప్తగిరులపై సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా సాలగ్రామ శిల ద్వారా స్వయంభువుగా ...అర్చనా మూర్తిగా ఆవిర్భవించారనేది పురాణాలద్వారా తెలుస్తున్న విషయం. తిరుమల ఆలయంలో జరిగే తరహాలోనే అన్ని చోట్లా ఆలయాలు నిర్మించి నిత్యం శ్రీవారి కైంకర్యాలు, సేవలు, పూజలు జరిపించి అక్కడి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించాలనే అభిప్రాయంతో ముందుకు కదులుతున్నారు. ఇప్పటికే తెలుగురాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణాతోబాటు తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా, మహారాష్ట్ర, జమ్మూకాశ్మీర్, ఉత్తరాఖండ్, హర్యానా, కన్యాకుమారి, రామేశ్వరం వంటి నగరాల్లోనూ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి. రాష్ట్రంలో ఇటీవల కాలంలో అమరావతి, విశాఖపట్నంలో శ్రీవారి ఆలయాలు నిర్మించిన టిటిడి అక్కడ తిరుమల ఆలయంలో జరిగేలాగే పూజలు, సేవలు నిర్వహిస్తున్నారు. దాదాపు 14రాష్ట్రాల్లో ఇప్పటికే వెంకన్న ఆలయాలు నిర్మించిన టిటిడి దైనందిన పూజా కార్యక్రమాలు చేపడుతోంది. అక్కడి స్థానిక ప్రజలకు, హిందు భక్తులకు స్వామివారి సేవలను చేరువచేసింది.

**ఇక విదేశాల్లో 'వెంకన్న' ఆలయాలు:**

సనాతనహిందూధర్మం ఆచరింపబడుతున్న భారతదేశంలో హిందువులు పవిత్రంగా, విశ్వాసంతో నమ్మికొలిచే శ్రీవేంకటేశ్వరస్వామిపట్ల భక్తిభావంతో ఉంటున్నారు. హిందు కుటుంబాల్లో ఏ చిన్న కష్టం వచ్చినా, ఆపద కలిగినా వెంటనే తిరుమల వేంకటేశ్వరస్వామిని మొక్కుకుని ముడుపు కట్టి మొక్కులు తీర్చుకోవడం జరుగుతుంది. ఇందుకోసం దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. ఇప్పుడు విదేశాల నుండి తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగింది. దేశంలోని తెలుగురాష్ట్రాల్లో విశాఖపట్నం, అమరావతి, హైదరాబాద్, కరీంనగర్, సిద్దిపేట, తమిళనాడులోని చెన్నై, కన్యాకుమారి, రామేశ్వరం, వేలూరు ఉలుందూరుపేట, కర్నాటక బెంగుళూరు, రాయపూర్, మహారాష్ట్ర నవీముంబై, ఒరిస్సా భువనేశ్వర్, దేశరాజధాని నగరం ఢిల్లీ, హర్యానా కురుక్షేత్ర, జమ్మూకాశ్మీర్ జమ్మూలో, ఉత్తరాఖండ్ రుకిషకేశ్‌లో, గుజరాత్ అహమ్మదాబాద్‌నగరాల్లో ఇలా అనేక చోట్ల వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి. ఈ ఆలయాల్లో తిరుమల తరహాలోనే వైఖానస ఆగమోక్తంగా నిత్యపూజలు, సేవలు చేస్తూ ఆయా ప్రాంత భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. ఇంకా దేశంలోని అనేక రాష్ట్రాల్లోనూ శ్రీవారి ఆలయాలు నిర్మించాలనే ఆశయంతో ఆయారాష్ట్రాలకు టిటిడి లేఖలు కూడా రాసింది.

**అన్నిరాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు: టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు**

హిందూ ధర్మపరిరక్షణ వ్యాప్తికి, సనాతన ధర్మం పరిరక్షణలో బాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించేందుకు ధృడసంకల్పంతో ఉన్నామని, కార్యాచరణ అమలుచేస్తున్నామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు హిందువులు ఎక్కువగా ఉన్న ప్రతిచోటా ఆలయాలు నిర్మిస్తామన్నారు. ఆలయాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని లేఖలు కూడా రాశామన్నారు. వేగంగా అన్ని రాజధానుల్లో ఆలయాల నిర్మాణాన్ని మొదలుపెడతామన్నారు. అదేగాక చిన్నచిన్నపట్టణాలు, గ్రామాల్లో ఆర్థికస్థోమత లేక నిర్మాణంలో ఆగిపోయిన దేవాలయాలను, శిథిలావస్థకు చేరిన ఆలయాలను పునరుద్ధరిస్తామని నాయుడు తెలిపారు.

## కొత్త బడ్జెట్ పన్ను శ్లాబ్‌లు ఏప్రిల్ 1 నుంచి అమలు

**న్యూఢిల్లీ, మార్చి 27:** బడ్జెట్‌లో పొందుపరిచిన కొత్త అంశాలన్నీ కూడా మరో రెండుమూడు రోజుల్లో అమలుకు రానున్నాయి. ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి క్రెడిట్‌కార్డు రివార్డులు, యుపిఐ సేవలు, ఆదాయపు పన్ను శ్లాబుల్లో మార్పులు అమలులోకి వస్తాయి. ఐటికి సంబందిం చినంతవరకూ ఇటీవల బడ్జెట్‌లో 12 లక్షల రూపాయల వరకూ ఎలాంటి పన్నులేదని తేల్చారు. ప్రామాణిక తగ్గింపు కింద రూ.75 వేలు కలుపుకుంటే రూ.12.75 లక్షలవరకూ ఎలాంటిపన్ను చెల్లించనవసరంలేదని వేతన జీవులకు ఊరట ఇచ్చారు. రూ.25 వేలుగా ఉన్న రిబేట్‌ను ఇపుడు రూ.60 వేలకు పెంచారు. బ్యాంకు డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు వార్షిక వడ్డీ 50 వేలు దాటితే టిడిఎస్ వసూలుచేస్తారు. ఇపుడు ఆమొత్తం వడ్డీ పరిమితి రూ.లక్షకు పెంచారు. అలాగే 60 ఏళ్లలోపు వారికి రూ.40 వేలనుంచి ఉన్న పరిమితి 50 వేలకు పెంచారు. ఇక సరళీకృత విదేశీ చెల్లింపులు కింద ఒక ఆర్థికసంవత్సరంలో ఏడు లక్షలు దాటితే టిడిఎస్‌కింద వసూలు చేస్తున్నారు. ఈ పరిమితిని ఇపుడు రూ.10 లక్షలకు పెంచారు. బ్యాంకులనుంచి విద్యారుణం తీసుకుని ఆ మొత్తం విద్యార్థి ఫీజుకోసం విదేశాలకు పంపిస్తే ఇకపై ఎలాంటి టిసిఎస్ ఉండదు. క్రెడిట్‌కార్డులపై రివార్డుల్లో ఎస్బీఐ కోతపెట్టింది.

# 'పి4' ప్రారంభానికి ఏర్పాట్లు

>> సంఘాలు, విద్యార్థులు, రైతులు, ఉపాధి కూలీలను ఆహ్వానించి ప్రత్యేక బస్సులు ద్వారా వారిని అమరావతి పి4 ప్రారంభోత్సవ వేదిక వద్దకు తీసుకురావాల్సి ఉంటుందని సిఎస్ చెప్పారు. సుమారు 11వేల 500 మందిని వారిలో సుమారు 3వేల మంది మహిళలు ఉండేలా ఈకార్యక్రమానికి తీసుకు రావాల్సి ఉందని తెలారు. అమరావతి సమీప జిల్లాలైన ఏలూరు, కృష్ణా, ఎన్టిఆర్, గుంటూరు జిల్లాల నుండి సుమారు 7వేల మందిని, పల్నాడు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి కనీసం 500 మంది వంతున ఈకార్యక్రమానికి తీసుకు రావాలన్నారు. అదే మిగతా జిల్లాల నుండి 300 మంది వంతున, దూర ప్రాంత జిల్లాలైన మన్యం, అల్లూరి సీతారామరాజు, చిత్తూరు, అన్నమయ్య, కర్నూల్, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నుండి 50 మంది వంతున తీసుకురావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన ఆర్టీసు బస్సులను ఆయా జిల్లాల నుండి అందుబాటులో ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. బస్సులు ద్వారా కార్యక్రమానికి తీసుకువచ్చే వారిని సురక్షితంగా తరలించి సురక్షితంగా వారి గమ్య స్థానాలకు తిరిగి చేర్చేందుకు వీలుగా ట్రాఫిక్, భద్రత తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు తగిన ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రజలను తరలించే ప్రక్రియను రాష్ట్ర స్థాయి నుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయిలో స్టాంప్స్ అండి రిజిస్ట్రేషన్ శాఖ ఐజి హరినారాయణను మరో ముగ్గురు ఉన్నతాధికారులను నియమించడం జరిగిందని ప్రతి జిల్లాకు ఒక నోడలు అధికారిని, ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారిని నియమించాలని సిఎస్ కలక్టర్లకు చెప్పారు. గతంలో బహిరంగ సభలకు తరలించినట్టు రొటీన్ విధానంలో కాకుండా ఒక ప్రత్యేక ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఈకార్యక్రమానికి ఆయా వర్గాల ప్రజలను తీసుకురావాలని అంతేగాక ఉగాది పర్వదినాన్ని కోల్పోతున్నామనే భావన వారిలో కలగకుండా ఉండే రీతిలో తగిన వసతులు కల్పించి తీసుకురావాలని స్పష్టం చేశారు. అమరావతికి సమీప జిల్లాల నుండి తరలించే వారిని అదే రోజు ఉదయం బయలు దేరే విధంగా చూసుకుని వారికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజన ఏర్పాట్లు, దూర ప్రాంత జిల్లాలకు చెందిన వారు ఒక రోజు ముందే బయలుదేరాల్సి ఉన్నందున రెండు రోజులకు తగిన వసతి ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 28-03-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి రా.7.56
పూర్వాభాద్ర రా.10.09
వర్జ్యం ఉ.6.19-7.45
దు.ఉ.8.41-9.30,
2) మ.12.45-1.34
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక పరిస్థితి కొంతవరకు అనుకూలం.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో విస్తరిస్తారు. నూతన ఉద్యోగావకాశాలు పొందుతారు. వాహనసౌఖ్యం.

**మిథునం:** రుణవత్తిడులు తొలగుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**కర్కాటకం :** అనుకోని అతిథుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఆకస్మిక ధనలాభాలు పొందుతారు.

**సింహం:** దీర్ఘకాలిక సమస్యలు ఎదురైన నిదానంగా పరిష్కరించుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి.

**కన్య :** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** బంధువులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. సంతానం నూతన విద్యావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. కొత్త పరిచయాలు పెరుగుతాయి. క్రయవిక్రయాలు.

**మకరం:** చేపట్టిన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. రుణబాధల నుండి విముక్తి పొందుతారు.

**కుంభం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తు వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వల్లభనేని బెయిలు పిటిషన్ డిస్మిస్

**విజయవాడ, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సెషన్స్ కోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. వంశీ బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో బెయిల్ కోరుతూ విజయవాడ 12 అదరపు డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులో వంశీ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణను నిర్వహించింది. వాదోపవాదాలను పరిశీలించిన న్యాయస్థానం ఇటీవల ఈ అంశంపై తీర్పు రిజర్వు చేసింది. గురువారం తీర్పును ప్రకటిస్తూ బెయిల్ పిటిషనన డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది ధర్మాసనం. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ ఏ71గా ఉన్నారు. ఇక సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులోనూ వంశీ ముద్దాయిగా ఉన్నారు. ఈ కేసుల్లో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ కోరుతూ కోర్టులను ఆశ్రయిస్తు న్నప్పటికీ.. ఆయనకు చుక్కెదురవుతుంది.

## ఎపి-గేట్స్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం

### అమలుకు టాస్క్ ఫోర్స్

**విజయవాడ మార్చి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి-బిల్‌గేట్స్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది. సుపరిపాలన, సాగులో ఏఐ సాంకేతికత, వైద్యారోగ్యం, జీవన ప్రమాణాల పెంపుపై ఏపీ ప్రభుత్వం గేట్స్ ఫౌండేషన్‌తో ఇటీవల ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే దీని అమలుపై మొత్తం 26 మంది అధికారులతో తాజాగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది మానవ వనరుల అభివృద్ధి సాధారణ పరిపాలన శాఖతో పాటు గ్రామవార్డు సచివాలయశాఖ కార్యదర్శులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఎంవోయూ కుదుర్చుకున్న అంశాల అమలును పర్యవేక్షించాల్సిందిగా టాస్క్ ఫోర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.



## సొంతగడ్డపై ఖంగుతిన్న ఆరెంజ్ ఆర్మీ

### ఐదు వికెట్ల తేడాతో సన్‌రైజర్స్‌పై లక్నో సూపర్‌జెయింట్స్ విక్టరీ

**హైదరాబాద్, మార్చి 27:** ఐపిఎల్ 2025 సీజన్‌లో ఏడో మ్యాచ్‌గాజరిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నోసూపర్‌జైయింట్స్ మధ్యజరిగిన మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. చివరివరకూ ఉత్కంఠగా సాగిన ఈమ్యాచ్‌లో చివరకు ఎల్ఎస్జీ జట్టు ఐదు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 9 వికెట్లనష్టానికి 190 పరుగులుచేసింది. ఈ లక్ష్యాన్ని లక్నో జట్టు 16.1 ఓవర్లలోనే ఛేదించింది. నికోలస్ పూరన్ 26 బంతుల్లో ఆరుఫోర్లు, ఆరుసిక్స్‌లుచేసి 70 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. ఈమ్యాచ్‌లో మిచెల్‌మార్ష్, నికోలస్ పూరన్‌ల భాగస్వామ్యంలోనే 116 పరుగులు వచ్చాయి. ఐపిఎల్‌లో ఎల్ఎస్జీ రెండో రికార్డును సాధించింది. అంతకుముందు సాధించిన కెఎల్‌రాహుల్ దీపక్‌హుడాల 95 పరుగుల రికార్డును ఎల్ఎస్జీయే అధిగమించింది. టాపార్డర్ వైఫల్యంతో భారీ స్కోరు సాధించలేకపోయిన పాట్‌కమిన్స్ ఆరెంజ్ ఆర్మీ లక్నో బ్యాటర్లను కట్టడిచేయడంలో కూడా విఫలం అయింది.

190 పరుగుల ఛేదనలో నికొలస్ పూరన్ 70, ఓపెనర్ మిచెల్‌మార్ష్‌లు 52 పరుగులతో విధ్వంస అర్థసెంచరీలతో ఆడారు. బౌండరీలతో ఉప్పల్‌స్టేడియాన్నిహోరెత్తించిన ఇద్దరూ లక్నోను గెలుపుదిశగా నడిపారు. అబ్దుల్‌సమద్ 22 పరుగులుచేసినా నాటౌట్‌గా నిలిచాడు. డేవిడ్‌మిల్లర్ 13 నాటౌట్‌లు దూకుడుగా ఆడి లాంఛనం ముగించారు. ఐదు వికెట్ల తేడాతో జయభేరి మోగించిన లక్నో 18వ సీజన్‌లో అదిరే బోణీ కొట్టింది. కాగా హైదరాబాద్ జట్టులో విధ్వంసంచేసే బ్యాటర్లు చేతులెత్తేసారు. ట్రావిస్ హెడ్ 47, అనికిత్‌వర్మ 36లపోరాటంతో 190 పరుగులుచేసింది. ఛేదనలో తన తొలి ఓవర్‌లోనే మహ్మద్‌షమీ డేంజరస్ బౌలింగ్‌తో ఎయిడెన్ మార్క్‌రమ్‌ను ఒకే ఒక్క పరుగుతో వెనక్కిపంపించాడు. మిడాఫ్‌దిశగా మార్క్‌రమ్ ఆడిన బంతిని అక్కడే కాచుకుని ఉన్న కమిన్స్ ఒడిసిపట్టుకున్నాడు. దాంతో నాలుగు పరుగుల వద్ద లక్నో మొదటి వికెట్‌పడినా మార్ష్, పూరన్‌లు నిలబెట్టారు.

## మైనారిటీ కుటుంబాన్ని ఉన్నత స్థితికి తెస్తా

>> పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలతో తానుండాలనేదే తన జీవితాశమయని ఆయన పేర్కొన్నారు. నూటికి నూరు శాతం పేదల్నిపైకి తీసుకొచ్చేందుకే పీ4ను మార్చి 30వ తేదీ నుంచి చేపడుతున్నామని ఆయన వివరించారు. సమైఖ్య ఆంధ్రలోనైనా.. నవ్యాంధ్రలోనైనా ముస్లింలకు న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. ఉర్థూని రెండో భాషగా గుర్తించటంతో పాటు వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని కాపాడుతూ వచ్చామని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. అలాగే హైదరాబాద్, కర్నూల్‌లో ఉర్థూ విశ్వవిద్యాలయాలు తీసుకొచ్చామన్నారు. ఇక హైదరాబాద్, కర్నూల్, విజయవాడల్లో హజ్ హౌస్ నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. రంజాన్ పండగ సందర్భంగా తోఫా ఇవ్వటంతో పాటు ఇమామ్‌లు, మోజమ్‌లను ఆదుకుంది తెలుగుదేశం పార్టీనేనని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో గతంలో కంటే ఈ సారి రూ. 1,300 కోట్లు అదనంగా మైనార్టీలకు కేటాయించామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రతీ పేదవాడినిపైకి తీసుకొచ్చే కార్యక్రమమే పీ4 అని ఆయన అభివర్ణించారు.

రంజాన్ మాసంలో ఈ రోజు మీ అందరికి కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా అందరికి సిఎం చంద్రబాబు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. క్రమ శిక్షణ, దాతృత్వంతోపాటు ధార్మికచింతన కూడికే రంజాన్ మాసమని ఆయన పేర్కొన్నారు. ఉదయం నుంచి ఖురాన్ చదవడం.. ఇతరలుకు సహాయం చేయడం వంటి మంచి పనులు చేస్తున్నారంటూ ముస్లిం సోదరులపై ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశంసల జల్లు కురిపించారు. ఈ ఇఫ్తార్ విందులో మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎండి ఫరూక్ పాల్గొన్నారు. అంతకుముందు ముస్లిం సోదరులతో కలిసి సీఎం చంద్రబాబు నమాజ్ చేశారు. ఇఫ్తార్ విందుకు వచ్చిన ముఖ్యమంత్రికి మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్, వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు ఘన స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబుకు రంజాన్ సంప్రదాయక కానుకను మంత్రి ఫరూక్ అందించారు.

28-03Pg3exHMNWJQEKLT.qxd:28-03Pg3exHMNWJQEKLT.qxd 1/1/02 6:45 AM Page 1





ఉగాది పురస్కారాల ప్రధానోత్సవానికి సీఎం చంద్రబాబును ఆహ్వానించిన మంత్రి కందుల

## ఉగాది పురస్కారాల ప్రదానోత్సవానికి సిఎం చంద్రబాబును ఆహ్వానించిన మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఉగాది పురస్కారాల ప్రదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరుతూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ , రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి అజయ్ జైన్ ఆహ్వానం అందించారు.ఏపీ సంస్కృతి. సృజనాత్మక శాఖ రాష్ట్ర స్థాయిలో ప్రతి ఏటా ఉగాదికి వివిధ రంగాల్లో ప్రతివంతులకు కళారత్న, పురస్కారాలు అందిస్తుంది.అయితే గత ఆరేళ్ళగా ఈ ఉత్సవాలు జరుగడం లేదు.తిరిగి ఈ ఉగాదికి వీటిని నిర్వహిస్తాన్నారు. ఎన్నడులేని రీతిలో ఉగాది పురస్కారాలు 100 మందికి,76 మందికి కళారత్న అవార్డులను అందిస్తారు.జ్ఞాపికతో పాటు అవార్డు గ్రహీతలకు నగదు పురస్కారం ఆయా అవార్డుల స్థాయిని బట్టి ఇస్తారు.ఈ నెల 30వ తేది ఆదివారం ఉగాది రోజున అవార్డుల ప్రధానం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబును ముఖ్య అతిథిగా కందుల దుర్గేష్ ఆహ్వానించారు.

## కొడాలి నానికి మాజీ సీఎం జగన్ పరామర్శ

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** హృద్రోగ సమస్యలతో ఇబ్బంది పడుతున్న మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని)ని మాజీ సీఎం జగన్ గురువారం ఫోన్లో పరామర్శించారు.కొడాలి నాని అనారోగ్య సమస్యలతో హైదారాబాద్‌లోని ఓ కార్పోరేట్ ఆస్పత్రిలో చేరారు.గ్యాస్ సంబంధమైన సమస్యతో వెళ్ళిన నానికి పరీక్షల అనంతరం నానికి హృద్రోగపరమైన కారణాలున్నట్లు ఆస్పత్రి వైద్యులు గుర్తించారు.సంబంధిత వైద్యచికిత్సను ప్రారంభించడంతో పాటు నాలుగు స్టంట్‌లు వేయాల్సి ఉంటుందని ప్రకటించారు.ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్ ఆయనకు ఫోన్‌చేసి ధైర్యం చెప్పారు.త్వరంగా కొలుకుని రావాలని ఆకాంక్షించారు.

## రాష్ట్రంలో ఇంజినీరింగ్ క్వాంటం కంప్యూటింగ్!

**విజయవాడ మార్చి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉన్నత విద్యారంగంలో ప్రభుత్వం పలు మార్పులు చేస్తోంది.ఈ క్రమంలోనే ఇంజినీరింగ్ విద్యలో నూతన పాఠ్యాంశాలను అందుబాటులోకి తీసుకుని రానున్నది. బీటెక్‌లో క్వాంటం కంప్యూటింగ్ సబ్జెక్టును ప్రవేశ పెట్టడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిలబస్ ఉండేలా ఉన్నత విద్యామండలి కసరత్తు చేస్తోంది. ఇంజినీరింగ్ లో మూడు నాలుగో ఏడాది సిలబస్ లో మార్పులు సూచించేందుకు ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఐఐటీ తిరుపతి డైరెక్టర్ సత్యనారాయణను ఛైర్మన్‌గా ఎనిమిది మందిని సభ్యులుగా నియమించింది. ప్రత్యేక ఆహ్వానితులుగా ఆరుగురు నిపుణులు ఉండనున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి ఇప్పటికే క్వాంటం కంప్యూటింగ్ కు సంబంధించిన సిలబస్, దానికి ఇవ్వాల్సిన క్రెడిట్లను సూచించింది. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్ , డిగ్రీ కళాశాలలు పరిశ్రమలతో అనుసంధానమై ఇంటర్న్‌షిప్ నిర్వహించేలా కొత్త సిలబస్‌ను తీసుకురానున్నారు. స్వయంప్రతిపత్తి కళాశాలలు నూతన సిలబస్‌లో 20% వరకు మార్పు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఉన్నత విద్యామండలి భావిస్తోంది. సిలబస్ మార్పు ప్రక్రియలో ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తోంది.

## ప్రవీణ్ పగడాల మృతి పై ఫాస్ట్రాక్ విచారణ జరిపించాలి

### - పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** పాస్టర్ ప్రవీణ్ పగడాల గారిది రోడ్డు ప్రమాదం కాదని వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు.సంఘటన స్థలంలో ఇది హత్య అనడానికి చాలా రుజువులు ఉన్నాయన్నారు.ఇది పక్కా ప్రణాళికతో చేసిన హత్యే అన్నారు.ఈ విషయంలో ప్రవీణ్ మరణంపై వారి కుటుంబ సభ్యులతో పాటు అందరికీ అనుమానాలు ఉన్నాయన్నారు. హత్యను ప్రమాదం చూపించే ప్రయత్నాలను ప్రభుత్వం మానుకోవాలన్నారు.ప్రవీణ్ హత్య అత్యంత అమానుషం అన్నారు.ఈ దారుణ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. విజయవాడ పీసీసీ కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో షర్మిల ప్రవీణ్‌ది హత్యేనని,ఈ విషయంలో పక్కదారిని పట్టించే ప్రయత్నాలు మంచివి కావన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవీణ్ పగడాల మృతి పై వెంటనే ఫాస్ట్రాక్ విచారణ జరిపించాలి.

## ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కెపిసి గాంధీ సలహాదారుగా నియామకం: హోంమంత్రి అనిత



ఫోరెన్సిక్ సైన్స్ రంగానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కేపీసీ గాంధీతో హోంమంత్రి అనిత

విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఏ కేసులోనైనా నేరస్తుడు తప్పించుకోరని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు.ఈ విషయంలో ఏపీ పోలీసు పూర్తిస్థాయి సాంకేతికతను వినియోగించుకుంటుందన్నారు.ఫోరెన్సిక్ సైన్స్ విషయంలోను నూతన ఆవిష్కరణలను వినియోగిస్తున్నామన్నారు.ఫోరెన్సిక్ సైన్స్ రంగానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కేపీసీ గాంధీ ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్ర కూటమి ప్రభుత్వం కేబినెట్ హోదాతో ఆయనను సలహాదారుగా నియమించిన నేపథ్యంలో ఫోరెన్సిక్ సామర్థ్యాలను బలోపేతం చేయడం, మౌలిక వసతుల కల్పనపై ఆయనతో మంత్రి అనిత చర్చించారు. ఏపీలో నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు దిశగా చేపట్టాల్సిన బాధ్యతలపై మాట్లాడారు. ఈ విషయాన్ని "ఎక్స్" వేదికగా అనిత వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతిపై వస్తున్న ఆరోపణలపట్ల పోలీసు అధికారులను ఆరా తీసినట్లు హోం మంత్రి అనిత తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహకిశోర్ ఫోన్ చేసి జరిగిన ఘటనపై గల కారణాలపై కచ్చితమైన నివేదికతో పాటు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు. పాస్టర్ ప్రవీణ్ ప్రమాదం జరిగిన సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీలు క్షుణ్ణంగా పరిశీలించాలని హోంమంత్రి ఆదేశించామన్నారు. క్రైస్తవసంఘాలు కోరిన మేరకు పోస్టుమార్టం వీడియో రికార్డింగ్‌కు కూడా అంగీకరించినట్లు ఎస్పీ నరసింహకిశోర్ హోంమంత్రికి వివరించారు.ఇక విశాఖపట్నం వన్ టౌన్ పరిధిలో ఎనిమిదేళ్ల చిన్నారిపై అత్యాచార ఘటనపట్ల హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చితో ఫోన్ లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమాయక చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన కీచకుడిని వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని హోంమంత్రి ఆదేశించారు. విశాఖ నగరంలోని చంగల్రావ్ పేట ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించామని పోలీసులు హోంమంత్రికి తెలిపారు. పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.

## ఇక డిగ్రీలో రెండు మేజర్ సబ్జెక్టుల విధానం

**విజయవాడ మార్చి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో డిగ్రీ పాఠ్యప్రణాళికను మార్చబోతున్నారు.ఇకపై వచ్చే విద్యా సంవత్సరం నుంచి రెండు మేజర్ సబ్జెక్టుల విధానాన్ని తీసుకురానున్నారు. రాష్ట్రంలో డిగ్రీ కరిక్యులమ్ మార్పు చేసేందుకు ఉన్నత విద్యామండలి కమిటీ ఏర్పాటు చేసింది. కృష్ణా విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి వి.వెంకయ్య ఛైర్మన్‌గా 12 మందిసభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేసింది . ఉన్నత విద్యామండలి అకడమిక్ అధికారి శ్రీరంగం ఈ కమిటీకి సభ్య కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ట్రిపుల్ ఐటీ బెంగుళూరు మాజీ డైరెక్టర్ ఎస్ సదాగోపన్, అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా విల్మింగ్టన్ చాన్సలర్ అశ్వనీ కె.వోలేటిని నియమించారు. ఈ కమిటీ మూడు వారాల్లో డిగ్రీలో రెండు మేజర్ సబ్జెక్టుల విధానంపైఊ నివేదిక సమర్పించాల్సి ఉంటుందని ఉన్నత విద్యామండలి ఇన్‌చార్జి కార్యదర్శి కృష్ణమూర్తి తెలిపారు. గత ప్రభుత్వంలో 2023-24 సంవత్సరం నుంచి సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానాన్ని తీసుకొచ్చారు. అంతకుముందు మల్టీడిసిప్లీనరీ విధానంలో మూడు సబ్జెక్టుల విధానం ఉండేది. దాన్ని తొలగించి సింగిల్ మేజర్, మరో మైనర్ సబ్జెక్టుల విధానాన్ని తీసుకొచ్చారు. సింగిల్ మేజర్ కారణంగా చాలా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అన్ని సబ్జెక్టులను అందుబాటులో ఉంచలేని పరిస్థితి ఏర్పడింది. మేజర్ , మైనర్ సబ్జెక్టులను విద్యార్థులకు అందుబాటులో ఉంచితే అధ్యాపకుల సమస్య ఏర్పడుతుందని , కొన్ని సబ్జెక్టులను కొన్ని కళాశాలలకే పరిమితం చేశారు. దీంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు బీఎస్సీ కంప్యూటర్, బీకాం కంప్యూటర్ లాంటి కోర్సులనే అత్యధికంగా ప్రవేశపెట్టాయి. విద్యార్థుల డిమాండ్‌కు అనుగుణంగా కోర్సులను మార్పు చేసుకున్నాయి. సింగిల్ మేజర్‌పై ఎప్పటి నుంచో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొత్తగా రెండు మేజర్ సబ్జెక్టుల విధానంతోపాటు ప్రాధాన్యత కలిగిన సబ్జెక్టులను మైనర్లుగా అమలు చేయాలని భావిస్తున్నారు. విశ్వవిద్యాలయాల నిధుల సంఘం ప్రకారం మూడేళ్ల డిగ్రీకి 120 కెడిట్లు ఉండాలి. నాలుగేళ్ల డిగ్రీకి 160 క్రెడిట్లు ఉండాలి. రాష్ట్రంలో 2020-21 నుంచి నాలుగేళ్ల డిగ్రీని అమలు చేస్తున్నా ఎక్కువ మంది విద్యార్థులు మూడేళ్ల డిగ్రీనే చదువుతున్నారు. యూజీసీ ప్రకారం మేజర్ సబ్జెక్టుకు 50% క్రెడిట్లు ఇవ్వాల్సి ఉంటుంది. రెండో మేజర్‌కు 40% క్రెడిట్లు ఇవ్వాల్సి ఉంటుంది. దీంతోపాటు కృత్రిమ మేధ, క్వాంటం కంప్యూటింగ్, డాటా అనలిటిక్స్ లాంటి వాటిల్లో మైనర్ డిగ్రీని ప్రవేశ పెట్టడంపైనా కసరత్తు చేస్తున్నారు. ఇలా మూడు సబ్జెక్టుల విధానం వస్తే ఇది మల్టీడిసిప్లీనరీ అవుతుందని విద్యానిపుణులు సూచిస్తున్నారు.

## ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్‌గా ముత్యాల రామగోవింద రెడ్డి

**కడప కార్పొరేషన్, మార్చి 27 ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ గా వైయస్సార్సీపీ బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు రామ గోవిందరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం కడప ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎన్నిక ప్రత్యేక సమావేశం కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి నేతృత్వంలో నిర్వహించారు. పోరుమామిళ్ల జడ్పిటిసి సభ్యులు ముత్యాల ప్రసాద్ చెన్నయ్య, వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డిలు బి. మఠం జెడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవింద రెడ్డి పేరును ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ గా ప్రతిపాదించడంతో పాటు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. ఏ ఒక్క అభ్యర్థి పేరును కూడా ప్రాదేశిక సభ్యులు ప్రతిపాదించకపోవడం, వైఎస్ఆర్సీపికి చెందిన ప్రాదేశిక సభ్యుల కోరం కూడా సరిపడా ఉండడంతో.. బి.మఠం మండలానికి చెందిన ముత్యాల రామ గోవిందా రెడ్డిని ఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్ గా జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించడం జరిగింది. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ గా ముత్యాల రామ గోవింద రెడ్డితో.. జిల్లా కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అమలులో వున్న శాసనం, రాజ్యాంగం పట్ల శ్రద్ధతో స్వీకరించ బోవు బాధ్యతలను సత్యనిష్టతో భగవంతుని సాక్షి గా నిర్వహిస్తానని జడ్పీ చైర్మన్ గా ఎన్నికైన ముత్యాల రామ గోవిందరెడ్డితో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు ఉదయం 10 గంటలకు బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యుడు ముత్యాల రామ గోవిందరెడ్డి జడ్పీ సీఈఓ ఓబులమ్మకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆయన వెంట కడప ఎంపీ అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధా, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఆర్.వి రమేష్ యాదవ్, యంవి. రామచంద్రారెడ్డి, డిసీ గోవింద రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 50 మంది జెడ్పీటీసీ సభ్యులుండగా ఇందులో పులివెందుల జెడ్పీటీసీ, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలు ఖాళీ ఏర్పడగా.. ప్రస్తుతం జిల్లా పరిషత్లో 48 మంది జెడ్పీటీసీ సభ్యులున్నారు. వారిలో గోపవరం మండల జెడ్పీటీసీ జయరామిరెడ్డి మాత్రమే తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. మిగతా అందరూ వైఎస్సార్సీపీ నుంచి ఎన్నికైన జెడ్పీటీసీ సభ్యులే వుండడంతో జడ్పిటిసి అధ్యక్ష ఎన్నిక లాంఛన ప్రాయంగా ముగిసింది.




## మాజీ మంత్రి విడదల రజిని ముందస్తు బెయిల్ పిటిషన్ వాయిదా

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజినిపై శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్ యజమాన్యం నుండి అక్రమంగా వసూలు చేశారనే ఎసిబి నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఈ పిటిషన్ పై విచారణను వచ్చే బుధవారం వాయిదా వేస్తున్నట్లు కోర్టు పేర్కొంది. జగన్ హయాంలో పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్ యజమాన్యాన్ని విజిలెన్స్ తనిఖీల ముసుగులో బెదిరించి.. రూ.2.20 కోట్లు అక్రమంగా వసూలు చేశారనే అభియోగంపై వైకాపా నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజిని, అప్పటి గుంటూరు ఆర్‌వీఈవో, ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపై ఏసీబీ కేసు నమోదు చేశారు.విడదల రజని ముందస్తు బెయిల్‌ను కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు.

## ఉగాదికి ముస్తాబైన శ్రీకాళహస్తి

**శ్రీకాళహస్తి,మార్చి 27 ప్రభాతవార్త** దక్షిణ కైలాసం తెలుగుసంవత్సరాదికి ముస్తాబౌతుంది. ఆలయంలోనూ, నాలుగుమాడావీధుల్లోనూ దేవస్తానం ముస్తాబులు ప్రారంభించారు. దేవస్థానం నాలుగు మాడావీధుల్లో తెలుగు సంవత్సరాది సంబరాలకు సిద్ధం చేస్తున్నారు. నాలుగు మాడావీదుల్లో మామిడి తోరణాలు, అరటి చెట్లతో నిత్య కళ్యాణం పచ్చతోరణం అన్నట్లు తీర్చిదిద్దుతున్నారు.ఇక ఆలయంలో ప్రత్యేకలైటింగ్‌ను ఏర్పాటు చేయగా బిక్షాల గాలిగోపురానికి విద్యుత్ దీపాల అలంకరణతో కన్నులు మిరుమిట్లు గోల్పునట్లు ముస్తాబు చేశారు.గతంలో ఆలయం ఆంగ్ల సంవత్సరాదికి భారీ ఎత్తున ముస్తాబు చేసే వారు.అయితే దేవాదాయశాఖ గత కొన్ని సంవత్సరాలుగా మన పండగలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించటంతో తెలుగు సంవత్సరాది ఉగాదికి ప్రత్యేక చోటు చేసుకుంది.దాంతో నాలుగు గోపురాల వద్ద ఇట్టే ఆకట్టుకునేటట్లు పూల ముస్తాబులు చేస్తున్నారు. దక్షిణ గోపురం నుంచి కంచుగడప వరకు పూల ముస్తాబులు అలాగే విజయస్థంభం, ధ్వజస్థంభంలను చక్కగా బెంగుళూరు పూలతో అలంకరించుటకు నిర్ణయించారు. శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని ఉగాది సంబరాలకు ముస్తాబులు చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం తెలుగుసంవత్సరాది దర్శనాలకు సిద్ధం చేస్తున్నారు.ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. ఆలయంలో వేకువ జాము నుంచి దర్శనాలకు అనుమతిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు మాడావీధుల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్లు చేపట్టారు. ఏర్పాట్లను ఇఓ డికె బాపిరెడ్డి ఆదేశాలతో వారి సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ఇక పలు సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలకు సిద్దమౌతున్నారు. ఉగాది సందర్భంగా స్వామి అమ్మ వార్లకు స్వామి సన్నిధి ముందు ఉత్సవ మూర్తులకు అభిషేకం నిర్వహించబడు తుందని ఇఓ తెలిపారు.



సాయంత్రం నాలుగుగంటలకు పంచాంగ పఠనం,శ్రవణం నిర్వహించబడుతుందన్నారు.సాయంత్రం 7గంటలకు కోట మండపం వద్ద కవి సమ్మేళనం,కవి సత్కారం ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాత్రి 8గంటలకు రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవాలకు సింహాసనం వాహనం మరియు చప్పర వాహనాలపై గ్రామోత్సవం నిర్వహించబడుతుందన్నారు.

## ఎఐతో మరింత సమర్ధవంతంగా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్



### - పద్మావతి వర్సిటీలో ఎఐ స్కిల్స్‌సదస్సులో వక్తలు

**తిరుపతి, మార్చి27ప్రభాతవార్తప్రతినిధి:** ఎఐ ఆధారిత టూల్స్‌తో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌ను మరింత సమర్ధవంతంగా, సులభంగా చేయగలమనే అంశాలపై విద్యార్థినులకు శిక్షణ నిర్వహించారు. డిఎస్‌టి క్యూరీ ఏఐ కేంద్రం ఆధ్వర్యంలో ,ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ విభాగం, మైక్రోసాఫ్ట్,కోయినిగ్ సోల్యూషన్స్ తో తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో మూడురోజుల జరిగిన సదస్సు గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆచార్య పి.వెంకట కృష్ణ, అక్విందర్‌కౌర్ ,ాలిని రఘువంశీ వక్తలుగా పాల్గొని విద్యార్థినులకు ఏఐ సాంకేతికత, పరిజ్ఞానం, ప్రాక్టికల్ అను భవం అందించి వారి నైపుణ్యాలను పెంపొందించే వేదికగా మారింది.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఆలయంలో 30వ తేదీ ఉగాది ఆస్థానం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు ఆలయంలో గోవిందరాజస్వామి సన్నిధి, ఆల యాల పై గోడలు,కప్పు, పూజా సామాగ్రి తదితర వస్తువులను



సుగందపరిమళ ద్రవ్యాలతో శుద్దిచేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంద ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. ఈ మహాయజ్ఞం కార్యక్రమం తరువాత భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యకమంలో ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ చిరంజీవి, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ,అర్చకులు పాల్గొన్నారు.

## టిటిడి ట్రస్టులకు రూ.2.45కోట్ల విరాళాలు



**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని వివిధ ట్రస్టులు,పథకాలకు గురువారం 2.45కోట్ల రూపాయలు విరాళాలందించారు.చెన్నైకి చెందిన జినేశ్వర్ ఇన్‌ఫ్రా వెంచర్స్‌సంస్థ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు కోటిరూపాయలు విరాళంగా అందించగా, శ్రీలంకకు చెందిన ఓ దాత మరో కోటిరూపాయలు అన్నప్రసాదం ట్రస్ట్‌కే డిడి ఇచ్చారు. నోయిడాకు చెందిన పసిఫిక్ బిపిఓ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీవేంకటేశ్వరప్రాణదాన ట్రస్టుకు చెందిన 45లక్షలు రూపాయలు విరాళంగా అందించింది. ఈ విరాళాలను గురవారం ఉదయం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి డిడిలను అందజేశారు.

## ధ్వజారోహణంతో కోదండరాముని బ్రహ్మోత్సవాలు ఆరంభం

**తిరుపతి,మార్చి27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం ధ్వజారోహణంతో అంగరంగవైభవంగా మొదలయ్యాయి. ఉదయం 9.15గంటల నుండి 9.30 గంటల మధ్య మేషలగ్నంలో ధ్వజారోహణఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చరణల మధ్య అర్చకులు భక్తుల గోవింద నామస్మరణ, రామనామ మధ్య ధ్వజపట్టాన్ని అధిష్టింపజేశారు. సకలదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడంతోబాటు సమాజ శ్రేయస్సుకు, వంశాభివృద్ధికి



ధ్వజారోహణం దోహదపడుతుందని అర్చకులు తెలిపారు. ఉదయం ఆస్థానం, సీతాలక్ష్మణసమేత కోదండరామస్వామికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి పెద్దశేషవాహనంపై కోదండరాముడు భక్తులకు కటాక్షించాడు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయరుస్వామి, చిన్నజీయరుస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఆగమసలహాదారుడు సీతారామాచార్యులు, డిప్యూటీ ఇఒలు గోవిందరాజులు, నాగరత్న, ఎఇఒ రవి, సూపరింటెండెంట్ మునిశంకరన్, ఆలయ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అధికారులు,భక్తులుపాల్గొన్నారు.

## మంత్రి లోకేశ్ చొరవతో ఒకరికి అవయవ దానం, మరొకరికి ప్రాణదానం

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు రమేష్ హాస్పిటల్స్ లో తీవ్ర అనారోగ్యంతో చేరిన చెరుకూరి సుష్మ అనే మహిళకి బ్రెయిన్ డెడ్ అయ్యింది. జీవచ్ఛవంలా మారిన తమ ఇంటి వెలుగు సుష్మ మరణం సజీవం చేయడానికి కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. ఆమె అవయవదానానికి అంగీకరించారు. వెంటనే రమేష్ హాస్పిటల్స్ గుంటూరు వైద్యులు ఆగమేఘాలపై అవయవాలు తరలించి మరికొందరికి ప్రాణదానం చేసే అవకాశం కల్పించాలని మంత్రి నారా లోకేష్ కు ఒక్క మెసేజ్ పంపారు వెంటనే ఆసుపత్రి వైద్యులు అవయవాలు తరలించి మరికొందరికి ప్రాణదానం చేసే అవకాశం కల్పించాలని మంత్రి నారా లోకేశ్ ను కోరారు. తక్షణమే స్పందించిన మంత్రి సొంత ఖర్చుతో గుండె తరలింపునకు అవసరమైన ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. తిరుపతిలోని ఆస్పత్రికి గుండె చేరే వరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసేలా సంబంధిత యంత్రాంగంతో మాట్లాడారు. రాత్రి 7 గంటలకు గ్రీన్ ఛానెల్ ద్వారా గుంటూరు రమేష్ ఆస్పత్రి సిబ్బంది గుండెను



తరలించనున్నారు. మంత్రి నారా లోకేశ్ కు ఆయా కుటుంబ సభ్యులు, రమేష్ హాస్పటల్ వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సకాలంలో స్పందిం చడంతో వైద్యులు ఒకరి అవయవ దానం, మరొకరికి ప్రాణదానం చేయనున్నారు. సొంత ఖర్చులతో గుండె తరలింపునకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేయడమే కాకుండా, గ్రీన్ ఛానల్‌కు మార్గం సుగమం చేసిన మంత్రి నారా లోకేష్‌కు ఆయా కుటుంబ సభ్యులు తెలిపారు.

## భూ కేటాయింపుల సమీక్షా కమిటీ పునర్నిర్మాణం

### రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లా స్థాయి భూ కేటాయింపు సమీక్షా కమిటీను పునర్ నిర్మాణం చేస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. సిసోడియా ఉత్తర్వులు జారీచేశారు. గతంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు (జి.ఓ. నంబర్లు 1 నుండి 7) రద్దు చేసారు. సి సి ఎల్ ఏ చేసిన ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పునర్‌రచించిన కమిటీకి జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షత వహించనుండగా, సంబంధిత జిల్లా మంత్రి, జాయింట్ కలెక్టర్ (సభ్య కార్యదర్శి), నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఎమ్మెల్యే, ఆర్‌డిఓ/సబ్ కలెక్టర్ సభ్యులుగా నియమితులయ్యారు. అదనంగా, అవసరమైన సంద ర్భాల్లో ప్రత్యేక ఆహ్వానితులను కూడా కమిటీకి పిలిచే అవకాశం ఉంది. కమిటీ ప్రధానంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు మరియు మిగులు భూపరిమితి భూములను అర్హులైన



భూహీన పేదలకు వ్యవసాయ ప్రయోజనాల కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకోనుంది. అలాగే, భూ కేటాయింపుల్లో మాజీ సైనికుల కోటాపై ప్రత్యేక పరిశీలన చేయాలని కమిటీకి దిశానిర్దేశం ఇచ్చారు. అన్ని జిల్లా కలెక్టర్లు, సి సి ఎల్ ఏ ఈ ఉత్తర్వులను అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆర్.పీ. సిసోడియా ఆదేశించారు.

28-3Pg6exHMNWJQE.qxd OK:28-3Pg6exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1



# వివిధ కారణాలతో ఖాళీ అయిన స్థానిక సంస్థల స్థానాలకు ఎన్నికలు

**విజయవాడ, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో వివిధ కారణాలతో ఖాళీ అయిన స్థానిక సంస్థల స్థానాలకు గురువారం ఎన్నికలు జరిగాయి, ఇందు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీలు, సర్పంచ్, ఉప సర్పంచ్ ఎన్నికలు పలు ప్రాంతాల్లో ఉత్రికత ఉద్రిక్తత ఎర్పడినా పోలీసులు పరిస్థితులను అదుపుచేసారు. 28 ఎంపీపీలు 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధానంగా కూటమి వైకాంగ్రెస్‌పార్టీ మధ్య పోటీ నెలకొంది. ఉమ్మడి కడప జడ్పీచైర్మెన్ గా వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఒకే నామినేషన్ రావడంతో ఎన్నికైనట్లు కలెక్టర్ వెల్లడించారు. కడప పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జడ్పీ చైర్మన్‌గా రామ గోవిందరెడ్డి చేత కలెక్టర్ ప్రమాణస్వీకారం చేయించారు. పశ్చిమగోదావరి అత్తిలిలో ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ కూటమి, వైకాంగ్రెస్ పార్టీ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. వైసీపీకి చెందినవారు కారుమూరి నివాసం నుండి ఎంపీటీసీలతో వెళుతుండగా అక్కడ వారిని టీడీపీ కూటమి నేతలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు చేశారు. చిత్తూరు జిల్లా: కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీపీ ఎన్నికలో ఉత్కంఠత నెలకొంది. గతంలో ఎంపీపీగా ఉన్న శాంతకుమారి మరణంతో ఇక్కడ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల్లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఒక్క ఎంపీటీసీ కూడా టీడీపీకి దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైకాంగ్రెస్‌పార్టీకి సంబంధించిన కొంతమంది ఎంపీటీసీలు టీడీపీలో చేరారు. ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఎవరు ఎంపీపీగా ఎన్నిక అవుతారన్న ఉత్కంఠత కలిగిం,ఇంది.. ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎంపీపీ స్థానం మళ్ళీ వైకాంగ్రెస్‌కే దక్కింది. ఇక్కడ టీడీపీ పోటీ చేయలేదు. కైకలూరు వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. ప్రధానంగా టీడీపీ కూటమి, వైసిపి మధ్య పోటీ నెలకొంది. మొత్తం 22 మంది ఎంపీటీసీలకు ఒకరు మరణించగా, మరొకరు రాజీనామా చేయగా 20 మంది మధ్య పోటా పోటీ నెలకొంది. కూటమికి పది వైసీపీకి పది మంది ఉండటంతో పోటీ ఉత్కంఠతగా మారింది. ఎన్నిక జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. సబ్బవరం మండలం, నారపాడులో వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది.




ఫోక్స్ యాక్టుకు సంబంధించిన స్టాటిస్టిక్స్ యాప్ షేప్ పుస్తకాలను సభలో ఆవిష్కరిస్తున్న రాష్ట్ర హోం మంత్రి అనిత, రాష్ట్ర డిజిపి

# సిసి కెమెరాలు, డ్రోన్‌లతో నేరస్తుల భరతం పడతాం : మంత్రి అనిత

## - జగ్గయ్యపేట సర్కిల్‌లో 509 సిసి కెమెరాల ఏర్పాటు

**జగ్గయ్యపేట, మార్చి 27, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో క్లోజ్డ్ సర్క్యూట్ కెమేరాలు (సిసి కెమేరాలు), డ్రోన్ కెమేరాలను ఏర్పాటుతో డ్రోన్ కెమేరాలతో నేరస్తుల భరతంపడతాం మంటూ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అసాంఘిక శక్తులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని బి కన్వెన్షన్ హాలులో గురువారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 509 సిసి కెమేరాల పైలెట్ ప్రాజెక్టును మంత్రి అనిత రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్, స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ప్రభుత్వవిప్-నందిగామ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, సిటి కమిషనర్ రాజశేఖరబాబులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో హోం మంత్రి అనిత ప్రసంగించారు. సిసి కెమేరాల ఏర్పాటు ద్వారా ప్రతి గ్రామంలో ప్రజలకు రక్షణ కల్పిస్తామన్నారు. జగ్గయ్యపేటలో 509 కెమేరాలను ఏర్పాటు చేయటం గొప్ప విషయమంటూ స్థానిక ఎంఎల్‌ఏ రాజగోపాల్‌ను అభినందించారు. అదే స్ఫూర్తితో తన నియోజకవర్గం పాయకరావుపేటలో కూడా సిసి కెమేరాలను విస్తరింపజేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పటి వరకు వెయ్యి సిసి కెమేరాలు, 28 డ్రోన్‌లను ఏర్పాటుచేశామన్నారు. ప్రతి ఇంటిలో ప్రిజ్, ఏసిలతోపాటు సిసి కెమేరా ఉండాలన్నారు. సిసి కెమేరాలు, డ్రోన్ల ప్రయోగంతో నేరస్థులు చెల్లాచెదురవుతున్నారన్నారు. విజయనగరంలోని ఒక లారీ ట్యాంక్ లోపల కూర్చొని పేకాట ఆడుతున్న విషయం డ్రోన్ కెమేరా పసిగట్టటంతో జూదరులు పోలీసులకు దొరికిపోయారన్నారు. నేర నియంత్రణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, ప్రతి ఇల్లు, దుకాణంలలో కూడా సిసి కెమేరాలను ఏర్పాటుచేసుకోవటం ద్వారా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని విచారం వ్యక్తపర్చారు. రాష్ట్రంలో మద్యం, డ్రగ్స్, గంజాయి, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ బైక్ నడిపే సందర్భాల్లో తప్పకుండా హెల్మెట్ ధరించాలని, సెల్‌ఫోన్‌ను జాగ్రత్తపర్చుకున్నట్లు, జీవితాన్ని కాపాడుకునేందుకు హెల్మెట్ వాడాలన్నారు. పోలీసులు పట్టుకున్న సందర్భాలో ఎంఎల్‌ఏలు పైరవీలు చేయవద్దని కోరుతూ వేదికపై ఉన్న స్థానిక ఎంఎల్‌ఏ రాజగోపాల్‌ను కూడా పైరవీ చేయవద్దని సూచించారు. ఫోక్స్ యాక్టుకు సంబంధించిన స్టాటిస్టిక్స్ యాప్ షేప్ పుస్తకాలను సభలో ఆవిష్కరించారు. నేర నియంత్రణలో సిసి కెమేరాల పాత్ర కీలకమైందని స్థానిక ఎంఎల్‌ఏ రాజగోపాల్ అన్నారు. నేర నియంత్రణలో ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ పోలీస్ క్వార్టర్స్ శిధిలావస్థలో ఉన్నాయని, వాటిని పునర్నిర్మించాలని మంత్రిని కోరారు. సిటి కమిషనర్ రాజశేఖరబాబు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలో ఇంత వరకు 2,500ల సిసి కెమేరాలు ఏర్పాటుచేవామన్నారు. ప్రభుత్వవిప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈప్రాజెక్టును నందిగామ ప్రాంతంలో కూడా ఇదే స్ఫూర్తితో ఏర్పాటుచేస్తామన్నారు.

కాగా సభానంతరం ఎంఎల్‌ఏ రాజగోపాల్ నివాసానికి వెళ్ళిన మంత్రి అనిత రాజగోపాల్ మాతృమూర్తి సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

# మనసును నియంత్రించటం కోసం సాధన అవసరం

## పురాతన ఆలయాన్ని జీర్ణోద్ధరణ చేయటం మంచిది: కంచి స్వామి



తంగేళ్ళ పాళెం సభలో మాట్లాడుతున్న కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి

**తొట్టంబేడు, మార్చి 27 ప్రభాతవార్త** 'వాయువును నియంత్రించటం ఎంత కష్టమో మనస్సును నియంత్రించటం కూడా అంతే కష్టమని అందుకు ఎంతో సాధన అవసరమని కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్రసరస్వతి అన్నారు. గురువారం శ్రీకాళహస్తికి సుమారు 4 కిలో మీటర్ల దూరంలోని గిరి సుత సమేత నీలకంఠేశ్వరస్వామి పురాతన శిధిల ఆలయాన్ని స్వామి సందర్శించారు. మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అభ్యర్థన మేరకు స్వామి గ్రామాన్ని సందర్శించారు. ఘనస్వాగతం: కంచిస్వామి శంకరవిజయేంద్ర సరస్వతి తంగేళ్ళ పాళెం గ్రామానికి రాగా గ్రామంలో పండగ వాతావరణం చోటు చేసుకుంది. ఎప్పుడూ క్వారీల్లో శబ్దాలతో సతమతమయ్యే ప్రజలకు స్వామి రాకతో మేళ తాళాలు, మంగళవాయిద్యాదలు, తప్పెట్ల మోతతో దద్దరిల్లింది. స్వామి రాకతో గ్రామంలో మామిడి తోరణాలు, అరటి చోట్లతో శోభాయమానంగా తిర్చి దిద్దారు. వేదపండితులు వేద మంత్రాలను చదువుతుండగా స్వామి రాకతో గ్రామం పునీతమైనట్లు గ్రామస్థులు భావించారు. స్వామికి నిమ్మకాయల మాలలను అలంకరింపజేసారు. అలాగే పూల మాలలతో ముంచెత్తారు కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అభ్యర్థన మేరకు సుమారు వెయ్యి సంత్సరాల నాటి శిధిలమైన గిరిసుత నీలకంఠేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ స్వామి గోపూజలను నిర్వహించి, గోవులకు ఆహారాన్ని అందించారు. తరువాత ఆలయ పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఉన్న చారిత్రక ఆధారాలతో ఆలయ నిర్మాణం శైలి పరిస్థితిని గమనించిన స్వామి ఇది ఎంతో మహిమాన్వితమైన ఆలయమని దీని స్థానంలో కొత్త ఆలయాన్ని నిర్మించటం కన్నా పునర్నిర్మాణమే మంచిదని సూచించారు. దాంతో వెంటనే ఆలయ మరమ్మత్తులకు భూమి పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభావేదికలో కంచికామకోటి పీఠాధిపతి చుట్టుపక్కల గ్రామస్థులను ఆశీర్వదించారు. తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం పరిసరాల్లో ఎన్నో విశేషాలు దాగి ఉన్నాయని వివరించారు. నాడు కంచికామకోటి పీఠాధిపతి చంద్రశేఖర్ సరస్వతి పర్యటించిన ఈ ప్రాంతాల విశిష్టత ఇంతా అంత కాదన్నారు. ఇక్కడ శిధిలమైన ఆలయాన్ని తొలగించి కొత్త ఆలయాన్ని నిర్మించటం ఎంతో సులభమని అయితే అతి పురాతనమైన ఆలయాన్ని పునర్నిర్మించటం ఎంతో శ్రేష్టమన్నారు.

# నాలా చట్టం రద్దు పై త్వరలోనే విధివిధానాలు

## - నారెడ్కో ప్రతినిధులతో మంత్రి అనగాని సత్యప్రసాద్

**సచివాలయం, మార్చి 27, ప్రభాతవార్త :** నాలా చట్టం రద్దుపై త్వరలోనే విధివిధానాలను విడుదల చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న నాలా చట్టాని రద్దుచేయాలని సీఎం చంద్రబాబు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ప్రకటించిన విషయం విధితమే.. ఈ నేపథ్యంలో రియాల్టీ సంస్థ అయిన నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) ప్రతినిధులు గురువారం అమరావతిలోని సచివాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలసి ధన్యవాదాలు తెలిపారు. నాలా చట్టం రద్దు వెనుక మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషి ఎంతో ఉందన్నారు. మంత్రి సత్యప్రసాద్‌కు దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారితో మంత్రి అనగాని మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ డైనమిక్ నిర్ణయాలు తీసుకుంటారని, నాలా చట్టం రద్దు నిర్ణయం కూడా అందులో భాగమేనని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ లోభాగంగా ఈ సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సీఎం వద్దకు తీసుకెళ్ళి త్వరగా నిర్ణయం తీసుకోగలిగామని చెప్పారు. నాలా చట్టం రద్దు పై విధివిధానాలు అతి త్వరలోనే వస్తాయని చెప్పారు.

# వేసవి తాపానికి దుర్గమ్మ ఆలయంలో భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ



**ఇంద్రకీలాద్రి, మార్చి 26, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వారిని దర్శించుకోడానికి వచ్చే భక్తులకు ఉచితంగా మజ్జిగను పంపిణీ చేయనున్నట్లు ఆలయ ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. వేసవి సందర్భంగా ఎండవేడిమినుండి కాపాడుకోడానికి వీలుగా వైట్‌కూలింగ్ పెయింట్‌ను భక్తులు తిరుగాడే రాజగోపారం, పాత రాజగోపురం తదితర ఆలయంలోని ముఖ్య ప్రాంతాల్లో వేయిస్తామన్నారు.

# ఎల్లలు దాటుతున్న బండరాళ్లు రవాణా! పట్టించుకునే అధికారులే లేరు..

**రౌతులపూడి, మార్చి 27( ప్రభాతవార్త ):** కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలంలోనిఎస్. పైడిపాల, మల్లంపేట, ములగపూడి, ఉప్పంపాలెం క్వారీ ప్రాంతాల నుండి భారీ బండరాళ్ల ను కాకినాడ సెజ్, అనకాపల్లి జిల్లారాంబిల్లి ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. అంతేకాకుండా కాకినాడ పోర్ట్ నుండి బంగ్లాదేశ్ కు షిప్ ద్వారా రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం రవాణా చేసే సమయంలో తీసుకోవాల్సిన నిబంధనలు ఎవరు పాటించడం లేదు. సుప్రీంకోర్టు ఆదేశాలను పట్టించుకోవటం లేదు. రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా బండరాళ్లను రవాణా సాగించేస్తున్నారు. ఏ అధికారులు మా వైపు కన్నెత్తి చూడరనేదీమాను వ్యక్తం చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలు వలే బినామీ వ్యాపారులు సొమ్ములు చేసుకుంటున్నారు. బండరాయి రోడ్డుపై జారిపడితే ప్రయాణికులు ప్రమాదం కొని తెచ్చుకున్నట్లే అనే విధంగా రవాణా చేస్తున్నారు. లారీ కంపెనీ మ్యానుఫ్యాక్చరింగ్ బాడీ కంటే అదనపు ఎత్తును తయారు చేయించి అధిక లోడు రవాణా చేస్తున్నారు. ఈ బండరాళ్ల రవాణాపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఇంటర్మీడియట్ విద్యాస్థాయిలో సిబిఎస్ఇ సిలబస్ !

**విజయవాడ, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్య స్థాయిలో సీబీఎస్ఈ సిలబస్ ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందుకనుగుణంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించనుంది. ఏప్రిల్ ఏడోతేదీ నుంచే ఓరియంటేషన్ తరగతులు మొదలు కానున్నాయి. ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి తద్వారా ప్రవేశాలు పెంచేందుకు ఇంటర్ విద్యాశాఖ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం సీబీఎస్ఈ పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా అందించనుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా వాటితోపాటు నోటు పుస్తకాలు, రికార్డు షీట్లు ఉచితంగా ఇవ్వనున్నారు. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. పదో తరగతి విద్యార్థులకు సెమిస్టర్ విధానంలో పుస్తకాల ఏర్పాటు తరహాలోనే ఇంటర్ విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ కలిపి ఒక పుస్తకం బోటనీ, జువాలజీ కలిపి మరో పుస్తకంగాను, గణితం 1ఏ గణితం 1బిని కలిపి ఒకే పుస్తకంగాను రూపొందించనున్నారు. కొత్తగా ఎంబైపీసీ సైతం అమలు చేయనున్నారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులకు యథావిధిగా పాత సిలబస్‌లోనే పాఠ్యాంశాలు బోధించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సు, అభివృద్ధే ధ్యేయంగా నూతన విద్యావిధానాన్ని అమలు పరుస్తోందని తిరుపతి ఆర్‌ఐవో ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తద్వారా వారిలో నైపుణ్యం పెరిగి విజ్ఞానవంతులుగా ఎదుగుతారన్నారు. సీబీఎస్ఈ సిలబస్ ద్వారా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారు. దీనికి సంబంధించి జిల్లాలో అధ్యాపకులకు త్వరలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని వివరించారు.

# హైకోర్టు మెట్లెక్కిన టెన్త్ డిబార్ విద్యార్థిని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 27:** నల్లగొండ జిల్లా నకిరేకల్ లో పదో తరగతి పరీక్షా పత్రం లీకేజీ వ్యవహారం ఎట్టకేలకు తెలంగాణ హైకోర్టు కు చేరింది. ఇప్పటికే ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మొత్తం 11 మందిపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా పేపర్ లీకేజీకి సహకరించిందంటూ విద్యార్థిని ఝాన్సీలక్ష్మీని అధికారులు డీబార్ చేశారు. అయితే, మొత్తం వ్యవహారంలో తన తప్పేమీ లేదని, పరీక్షకు అనుమతించాలని ఝాన్సీలక్ష్మీ అధికారులను వేడుకుంది. ఎవరో ఆకతాయిలు వచ్చి కిటికీ దగ్గర ఎగ్జామ్ రాస్తున్న తనను బెదిరించి ప్రశ్నాపత్రాన్ని ఫోటో తీసుకుని వెళ్లారని వాపోయింది. ఫోటోలు తీసిన వ్యక్తులు ఎవరో తెలియదని బాధితురాలు కన్నీళ్లు పెట్టింది.

# గాండ్ల పెంట ఎంపిపి టిడిపి ఖాతాలోకి వెళ్లనుందా?

## - వ్యూహాన్ని రచించడంలో వైఎస్సార్సీ ఫెయిల్ అయిందా..

**అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో** కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండల ఎంపిపి స్థానానికి గురువారం ఎన్నికలు జరగాల్సి ఉండగా కోరం లేక వాయిదా పడ్డాయి. శుక్రవారం తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గాండ్లపెంట మండలంలో ఏడు ఎంపిటిసిలు ఉండగా ఆరు ఎంపిటిసిలను వైసిపి, ఒక ఎంపిటిసిని టిడిపి చేజిక్కించుకుంది. ఇప్పటి వరకు ఎంపిపిగా వైసిపి వారే ఉన్నారు. గాండ్లపెంట ఎంపిపి ఉప ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైసిపి కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మక్బుల్ పర్యవేక్షణలో ఎంపిటిసిలను క్యాంపుకు తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే గురువారం రోజు సరైన సమయానికి వైసిపి వారు నామినేషన్లు వేయకపోవడంతో ఎన్నికలు వాయిదా పడినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎన్నికలు జరగనున్నాయి. ఇదిలా ఉండగా ఆరు మంది ఎంపిటిసిలలో ఉదయానికే ఒక ఎంపిటిసి టిడిపి వర్గీయుల ఆధీనంలోకి వెళ్లినట్లు తెలిసింది. మరో ఇద్దరు వైసిపి ఎంపిటిసిలను టిడిపి వారు తమవైపు తిప్పుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గాండ్లపెంట ఎంపిపి స్థానం టిడిపి ఖాతాలోకి వెళ్లే అవకాశం కనిపిసుస్తున్నట్లు తెలుస్తోంది. వైసిపి నాయకులు సరైన వ్యూహాలు రచించక పోవడం వల్ల టిడిపి వారి ప్రలోభాలకు వైసిపి ఎంపిటిసిలు వెళ్లినట్లు తెలుస్తోంది. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక దృష్టి పెట్టిగాండ్ల పెంట ఎంపిపి స్థానాన్ని చేజిక్కించుకోవాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. రాప్తాడు నియోజకవర్గం రామగిరి ఎంపిపి స్థానానికి గురువారం కోరం లేక ఎ న్నికలు వాయిదా పడ్డాయి. ఈనేపథ్యంలో శుక్రవారం ఈ స్థానానికి ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ఎంపిపి స్థానం విషయంలో టిడిపి, వైసిపి వర్గాలు గొడవ పడటంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు ఉషాశ్రీచరణ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ తదితరులతో కలిసి రామగిరి మండల వైసిపి ఎంపిటిసి ఎంపిపిలు గురువారం పెనుకొండకు చేరుకుని అక్కడ పోలీసు అధికారుల వద్ద హాజరై, ఆ తర్వాత కర్ణాటకకు క్యాంపు వెళ్లినట్లు తెలిసింది.

# దేశంలోనే ఎపి ముందుండాలనేది సిఎం చంద్రబాబు లక్ష్యం

## - ప్రజల నుంచి మేం ఏమీ ఆశించం.. గంజాయి విక్రయిస్తే ఒక్క ఉతుకు ఉతకండి: నారా భువనేశ్వరి




కుప్పం మండలం జరుగు గ్రామంలో మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సిఎం సతీమణి నారా భువనేశ్వరి

**కుప్పం, మార్చి 27 ప్రభాతవార్త** దేశ ంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుండాలనేది సిఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని సిఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. గురువారం కుప్పం మున్సిపల్ పరిధి మోడల్ కాలనీ, కెడిపల్లి, జరుగు పంచాయతీల్లో ఆమె పర్యటించి మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు దృష్టి పెట్టారన్నారు. అలాగే రాజధాని అమరావతి నగర నిర్మాణం పూర్తికి కృషి చేస్తున్నారన్నారు. 2019-24మధ్య చంద్రబాబునాయుడే సిఎంగా ఉంటే రాష్ట్రం నెంబర్‌వన్‌గా ఉండేదన్నారు. అయితే ఆయన నిరుత్సాహం చెందక రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ప్రజలు రోడ్లపై రావాలంటే భయపడేవారన్నారు. నేడు చంద్రబాబు పాలనలో ప్రజలు సంతోషంగా తిరుగుతున్నారన్నారు. వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలు కూడా వెళ్లిపోయారన్నారు. నేడు సిఎం చంద్రబాబుపై నమ్మకంతోనే ఇతర దేశాలు, రాష్ట్రాలనుంచి ఎపికి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. తాము ఏమీ ఆశించేది లేదని ప్రజలకు మేలు చేయాలన్నదే తమ తపన అని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. వైకాపా పాలనలో సంక్షేమ పథకాలు ఆగాయని అయితే మరలా సిఎం చంద్రబాబు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు పరిశ్రమలు తేవాలని ఆయన కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని మహిళలకు సిఎం చంద్రబాబు గౌరవం తెచ్చారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముప్పై ఏళ్ల క్రితం డ్వాక్రా సంఘాలు స్థాపించారన్నారు. తాను కూడా గతంలో ఇంటికే పరిమితం అయ్యేదాన్నని అనంతరం బాబు ప్రోత్సాహంతో వ్యాపార రంగంలో అడుగుపెట్టానని పేర్కొన్నారు. మహిళలు తమ వద్ద డబ్బులేదనే విషయం ఉండరాదని మహిళలను అన్ని విధాలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. గంజాయి విక్రయిస్తే ఒక్క ఉతుకు ఉతకండి : గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయాలు చేపడితే మహిళలంతా చేయిచేయి కలిపి ఒక్క ఉతుకు ఉతకాలని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. గత వైఎస్సార్సీ పాలనలో 20-30వేల కోట్ల విలువ చేసే గంజాయి ఎగుమతయ్యేదని, విచ్చలవిడిగా విక్రయాలు జరిగేవన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో గంజాయి విక్రయాలపై చర్యలు చేపట్టారన్నారు. అంతకుముందు గ్రామాల్లో నారా భువనేశ్వరికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్,

ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, సలహాదారు నరేష్‌చారి, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, నేతలు సాంబశివం, డా॥ వెంకటేష్, రామచంద్ర, మహేంద్ర, సోమశేఖర్, గనిఉల్లా, నబీఉల్లా, నాగభూషణం, కార్పోరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, మహిళా నేతలు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

## క్రిస్టియన్ సంఘాల డిమాండ్



పాస్టర్ ప్రవీణ్ అంతిమయాత్రలో పాల్గొన్న క్రిస్టియన్లు, అభిమానులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 27, ప్రభాతవార్త:** రాజమండ్రిలో ఇటీవల అనుమానస్పదస్థితిలో మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ భౌతిక కాయాన్ని సికిందరాబాద్ సెంటనరీ బాప్టిస్ట్ చర్చిలో గురువారం సందర్శకుల కోసం ఉంచారు. సెంటనరీ బాప్టిస్ట్ చర్చికి చెందిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున పాస్టర్లు, క్రిస్టియన్లు తరలివచ్చి సంతాపం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పలు చర్చిల పాస్టర్లు, ఫాదర్లు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మరణం క్రైస్తవ లోకానికి తీరనిలోటన్నారు. అనుమా నస్పద స్థితిలో ప్రవీణ్ మృతి చెందడం క్రైస్తవ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందన్నారు. కొంతమంది మతో న్మాద శక్తులు ఆయనను హత్యచేసి రోడ్డు ప్రమా దంలో మృతి చెందినట్లు ప్రకటించారు. ప్రవీణ్ హత్యపై సమగ్రవిచారణ జరిపి నిందితులను అరెస్టు చేయాలన్నారు. దేశంలో శాంతిభద్రతలు దెబ్బతినడంతో పాటు క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందన్నాం అనుమానస్పదస్థితిలో మృతి చెందిన పగడాల ప్రవీణ్ మరణవార్త తెలియగానే గురువారం సికిందరాబాద్ బాప్టిస్ట్ చర్చికి ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు పాస్టర్ కె.ఎ పాల్, బ్రదర్ అనీల్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎం. రాజీవ్ సాగర్, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు, ఉపాధ్యక్షుడు డేవిడ్ కడారి, కుల వివక్ష వ్యతి రేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు, బాప్టిస్ట్ చర్చి అధ్య క్షుడు క్యాలిస్టర్, ప్రధాన కార్యదర్శి సోలమన్ లతోపాటు వేలాదిమంది క్రిస్టియన్లు తరలివచ్చి సంతాపం వ్యక్తం చేశారు.

# ఇంటర్ తరువాత ఏం చదవాలి?

## నేడు టి-శాట్‌లో ప్రత్యేక లైవ్

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తరువాత ఏ కోర్సులను చదవాలని విద్యార్థులు ఆందోళన పడుతుంటారు. అటువంటి వారి కోసం టి-సాట్ ప్రత్యేకంగా ఇంటర్మీడియట్ తరువాత ఏ కోర్సులను చదవాలనే అంశాలపై నేడు(శుక్రవారం) ప్రత్యేక లైవ్ షోను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన విషయాన్ని టి-శాట్ సిఇఒ వేణుగోపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేశాక విద్యార్థులు ఏ కోర్సు చదవాలనే సందిగ్ధం వీడేందుకు టి-శాట్ నెట్‌వర్క్ ప్రత్యేక లైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఇంటర్ విద్య పూర్తి చేశాక ఏ కోర్స్ చదవాలి, సైన్స్, మ్యాథ్స్ లేదా ఏ ఇతర వృత్తి విద్య కోర్సులు ఎంచుకోవాలనే విషయమై అవగాహన కల్పించేందుకు తెలంగాణ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో నిర్మాణ్, ఆస్మాన్ ఫౌండేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని సీఈవో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుండి టి-శాట్ నిపుణలో జరిగే ప్రత్యేక లైవ్ కార్యక్రమంలో ఇదే అంశంపై నిపుణులు ప్రత్యేక సలహాలు సూచనలు అందించనున్నారని వేణు ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 10 లక్షల మంది ప్రభుత్వ, ప్రయివేటు విద్యార్థులు ఈ యేడాది ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరయ్యారని, వారి భవిష్యత్‌ను నిర్ణయించే సరైన నిర్ణయాన్ని సూచించే విధంగా ప్రసార కార్యక్రమం ఉంటుందన్నారు. కార్య క్రమాన్ని విద్యార్థులు, విద్యార్థుల తల్లదండ్రులు సద్వినియోగ పరుచుకోవాలని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి పత్రిక ప్రకటనలో కోరారు. లైవ్ ప్రసారాలు టి-సాట్ నెట్వర్క్ చానళ్లతో పాటు టి-సాట్ యాప్, యూట్యూబ్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. భారత రాజ్యాంగంపై ప్రత్యేక ప్రసారాలు భారత పౌరులు అత్యంత ప్రాధాన్యంగా భావించే భారత రాజ్యాంగంపై టి-సాట్ ప్రత్యేక ప్రసారాలు అందించనుంది. భారత రాజ్యాంగం రూపకల్పన, నిర్మాణం, ప్రాథమిక సూత్రాలు, కేంద్రరాష్ట్రాల మధ్య సంబంధాలు తదితర ప్రధాన అంశాలపై 30 నిమిషాల నిడివిగల సుమారు 15 ఏపిసోడ్స్ ప్రసారం కానున్నాయని తెలిపారు. ఈ నెల 29వ తేదీ శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి ఒంటి గంటన్నర వరకు నిపుణ, తిరిగి సాయం త్రం 6 గంటల నుండి ఆరున్నర గంటల వరకు విద్యలో ప్రసారమవుతాయన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించి సుమారు 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కొత్త సమాజానికి రాజ్యాంగం ప్రాధాన్యతలు తెలియజెప్పేందుకు టి-సాట్ ప్రయత్నిస్తోందని.. ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువత తప్పనిసరిగా వినియోగించుకోవాలని వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు.

28-3Pg5.qxd:28-3Pg5.qxd 1/1/02 5:58 AM Page 1



# సభాసంప్రదాయాలు అక్కరలేదా?

## స్పీకర్ తీరుపై ఇండియా కూటమి నేతల ధ్వజం

## ఓంబిర్లాకు వినతిపత్రం ఇచ్చిన వివిధ పార్టీల నేతలు



**న్యూఢిల్లీ,మార్చి 27:** లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడంలేదని కాంగ్రెస్‌ఎంపిలు అందరూ కలిసి స్పీకర్‌కు ఫిర్యాదుచేసిన వెనువెంటనే ఇండియా కూటమి నాయకులు కూడా ఓంబిర్లాను కలిసి గురువారం ఒకవినతిపత్రం అందచేసారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ విధానాలను గౌరవించక పోవడంపై వీరంతా తమ వినతి పత్రంలో విమర్శించారు. కాంగ్రెస్ డిప్యూటీ నాయకుడు గౌరవ్ గగోయ్, సమాజ్‌వాదిపార్టీ ధర్మేంద్రయాదవ్, డిఎంకె ఎ రాజా, టిఎంసి కల్యాణ్ బెనర్జీ, ఎన్సీపీ సుప్రియా సులే తదితరులున్నారు. స్పీకర్‌ను కలిసిన తర్వాత గగోయ్ మీడియాతో మాట్లాడుతూ ఇండియా కూటమి నాయకులంతా కలిసి పార్లమెంటరీ విధానాలను ఉల్లంఘిస్తోందని విమర్శించారు.

వివిధ అంశాలనుప్రస్తావించిన బ్లాక్ నేతలు సభలో రాహుల్‌గాంధీ మాట్లాడే అవకాశం ఇవ్వక పోవడాన్ని కూడా ప్రస్తావించామని చెప్పారు. సభలో ఎప్పుడు ఎల్వోపీ లేచి నిలబడినా వారికి మాట్లాడే అవకాశం లభిస్తుందని, ఈ వ్యవస్థ షక్దర్ అండ్ కౌల్ పార్లమెంటరీ కార్యాచరణలో కూడా నమోదయిందని, అయితే ప్రస్తుతం ప్రభుత్వం పదేపదే ఎల్వోపీకి మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని ఎన్నోసార్లు విజ్ఞప్తులుచేసినా అవకాశం కూడా ఇవ్వడంలేదని ఇండియా కూటమి నేతలు ఆరోపించారు. వివాదాస్పదమైన అంశాల్లో చర్చించేందుకు ప్రతిపక్షనేత స్వరం వినేందుకు స్పీకర్ సుముఖంగా లేరని వారు విమర్శించారు. ఇండియాకూటమి, ప్రభుత్వం మధ్య కీలక అంశంగా నడుస్తున్న ఈ వివాదంపై కూటమి పార్టీలన్నీ కూడా రాహుల్‌గాంధీకి మద్దతుగా నిలిచాయి. స్పీకర్ అప్రజాస్వామిక పద్దతిలో సభను కొనసాగిస్తున్నారని, ప్రతిపక్ష నేతను మాట్లాడనీయడంలేదని ఆరోపించిన సంగతి తెలిసిందే.

జీరో అవర్‌లో పార్లమెంటు విధివిధానాలకు కట్టుబడి ఉండాలని,సభ హుందా తనాన్ని పరిరక్షించాలని స్పీకర్ రాహుల్‌ను స్వల్పంగా మందలించిన సంగతి తెలిసిందే. ఈ సభలో తండ్రి కుమార్తె, తల్లికుమార్తె, భార్య భర్త అందరూ సభ్యులుగా ఉన్నారని, ఈక్రమంలో ప్రతిపక్షనేత రూల్ 349కి అనుగుణంగా నడుచుకోవాలని స్పీకర్ రాహుల్‌కు హితవు పలికారు. రాహుల్ మాట్లాడేందుకు ప్రయత్నిస్తుండగానే స్పీకర్ వెంటనే సభను వాయిదావేయడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. అలాగేసభలో విపక్ష సభ్యులు మాట్లాడుతున్న వేళ మైక్రోఫోన్‌లను స్విచ్ఛాఫ్‌చేయడాన్ని కూడా కూటమి నాయకులు స్పీకర్‌వద్దప్రస్తావించారు. వారి అభిప్రాయాలు, ఆందోళనలు ఆన్‌రికార్డు వ్యక్తంచేసే వీలులేకుండా మైక్రోఫోన్లు కట్‌చేస్తున్నారన్నారు. అదే మంత్రులు, అధికార ఎంపిలు మాట్లాడుతుంటే మాత్రం వారికి అన్ని అనుమతులు ఇస్తున్నారని, ఏకపక్షంగా సభను నిర్వహించడం సభాసాంప్రదాయం కాదంటూ ఆరోపించారు. గడచిన ఆరేళ్లుగా లోక్‌సభకు డిప్యూటీ స్పీకర్‌ను నియమించకపోవడంపై స్పీకర్‌ను నిలదీసారు. 2019నుంచి డిప్యూటీ స్పీకర్‌పదవి ఖాళీగానే ఉందని, ఇది ఎంతమాత్రం సముచితం కాదని వారు గుర్తుచేసారు. సభ తటస్థ వైఖరితో కొనసాగేందుకు డిప్యూటీ స్పీకర్ పాత్ర ఎంతో కీలకం అవుతుందని ప్రభుత్వం ఇప్పటికీ ఎన్నిక నిర్వహించడంలో విఫలం అయిందన్నారు.

అలాగే బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో తీసుకున్న నిర్ణయాలు కూడా అమలుకురాక పోవడం పైనా స్పీకర్‌వద్ద ప్రస్తావించారు. సభలోప్రధాని ప్రకటన అంశం ముందుగా బిఎసిలో చేర్చిన అంశంకాదని గుర్తుచేసారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఏకపక్షంగా సభా కార్యకలాపాలు జరుగుతున్నాయని, ఎలాంటి ముందస్తు సంప్రదింపులు కానీ, సమాచారం కానీ ఉండటంలేదన్నారు. గతవారంలో జరిగిన సభలోప్రధాని ప్రకటన ఇందుకు నిదర్శనం అని గగోయ్ చెప్పారు.

వాయిదా తీర్మానాలను విస్మరిస్తున్నారని, తిరసనకరిస్తున్నారని, ప్రైవేటు సభ్యుల బిల్లులు తీర్మానాలను కూడా తిరస్కరిస్తుండటాన్ని సభా మర్యాదగా భావించలేమని ఇండియా కూటమి సభ్యులు చెప్పారు. వాయిదా తీర్మానం ప్రవేశ పెట్టినపుడు స్పీకర్ ఎంపిల పేర్లు ప్రస్తావించి వారిని జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలపై మాట్లాడేందుకు జీరో అవర్‌లో అనుమతిస్తారని, అందుకువిరుద్ధంగా ఇపుడు పూర్తిగా తిరస్కరించారన్నారు. ప్రైవేటు బిల్లుల్లో కూడా చర్చకు అనుమతించడంలేదని తరాలుగా వస్తున్న సాంప్రదాయాన్ని ప్రస్తుత సభ విస్మరించిందని అన్నారు. బడ్జెట్, గ్రాంట్లడిమాండ్‌పై చర్చల్లో కీలక మంత్రిత్వశాఖలను కూడా నిలిపివేస్తోందని ఆరోపించారు. 193వ నిబంధన ప్రకారం అత్యవసర ప్రజాప్రాధాన్యం కలిగిన అంశాలను ఎలాంటి ఓటింగ్‌లేకుండా చర్చకు అనుమతించాల్సి ఉండగా అలా కూడా జరగడంలేదన్నారు.



# భారత్‌లో పర్యటనకు పుతిన్ అంగీకారం!

## రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్ వెల్లడి

**మాస్కో, మార్చి 27:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. భారత్ పర్యటనకు రావాల్సిందిగా ప్రధాని నరేంద్రమోడీ చేసిన ఆహ్వానాన్ని తమ దేశాధినేత పుతిన్ అంగీకరించినట్లు రష్యా విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్ వెల్లడించారు. 'రష్యా అండ్ ఇండియా: టువార్డ్ ఏ బైలాటరల్ అజెండా' పేరుతో రష్యన్ ఇంటర్నేషనల్ అఫైర్స్ కౌన్సిల్ (ఆర్ఐఎసి) నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో లావ్రోవ్ మాట్లాడుతూ.. ఈ పర్యటన కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన ప్రధాని మోడీ.. తొలి అంతర్జాతీయ పర్యటన రష్యాలో చేసిన విషయాన్ని లావ్రోవ్ గుర్తు చేశారు. ఇప్పుడు తమ వంతు వచ్చిందన్నారు. అయితే, పర్యటన తేదీలను మాత్రం ఆయన వెల్లడించలేదు.

ఇదిలా ఉంటే, ప్రధాని మోడీ గతేడాది జూలైలో రష్యాలో పర్యటించారు. ఐదేళ్ల వ్యవధి తర్వాత అక్కడ పర్యటించడం అదే తొలిసారి. అంతకు ముందు 2019లో రష్యాలోని వ్లాదివోస్టోక్ నగరంలో నిర్వహించిన ఆర్థిక సదస్సులో మోడీ పాల్గొన్న సంగతి తెలిసిందే.

ఇటీవల రష్యా పర్యటన సందర్భంగా భారత్‌కు రావాలని పుతిన్‌ను మోడీ ఆహ్వానించారు. అమెరికా నుంచి టారిఫ్‌ల ముప్పు, ఉక్రెయిన్–రష్యా యుద్ధం ముగింపునకు సంప్రదింపులు జరుగుతోన్న సమయంలో పుతిన్ భారత్‌లో పర్యటించనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# మొబైల్‌ఫోన్లలోనే అగ్రనేతల దౌత్యం!



**పారిస్, మార్చి 27:** ప్రపంచనాయకులమధ్య మొబైల్‌ఫోన్లు కొత్త దౌత్యమార్గాలకు ద్వారాలు తెరుస్తున్నాయి. నేరుగా సంభాషణలకు ఆకస్మిక కాల్స్‌కు వేగంగా చర్చలు జరిపేందుకు ఇవి ఉపయోగపడుతున్నాయని మేక్రాన్ సహాయకులు ఒకరు తెలిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు సుమారు ప్రతిరోజు ఒక్కసారైనా జెలెన్‌స్కీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సంభాషిస్తున్నట్లు చెప్పారు. బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌పరిస్థితి కూడా ఇలాగే ఉంది. మొబైల్‌ఫోన్ దౌత్యంతో భౌగోళిక రాజకీయాలో సాంప్రదాయ రాయబారులపని తగ్గిపోయింది. ట్రంప్ శ్వేతసౌధంలో అడుగుపెట్టాక నేతలమధ్య మొబైల్‌ఫోన్ సంభాషణలు పెరిగిపోయాయి. టెలిఫోన్‌లో నాయకులు మాట్లాడాలంటే ముందు వారి సహాయకులు చాలాముందుగానే ఏర్పాట్లు చేసేవారు. ఇపుడు అవి తగ్గిపోయాయి. రోజుకు ఒకసారైనా ట్రంప్ తనతో మాట్లాడతారని ఇటీవలే ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తెలిపారు. కొన్ని సందర్భాల్లో తాను మీటింగ్‌ల్లో ఉన్నా వాటిని త్వరగా ముగించి తనతో మాట్లాడాలని ఒత్తిడిచేస్తారని కూడా ఆయన చెప్పారు. వాస్తవానికి నాయకులు మొబైల్‌లలో మాట్లాడుకోవడం కొత్తేమీ కాదు. కానీ ట్రంప్ నేరుగా ఆవలి నేతతో మాట్లాడటానికి ఇష్టపడతారు. గతంలో బైడెన్ మాత్రం సాంప్రదాయ టెలిఫోన్ కాల్స్‌కే ప్రాధాన్యం ఇచ్చేవారు. యుద్ధం ప్రారంభ సమయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా వేగంగా నాయకులతో మాట్లాడేందుకు ఇదే విధానం వాడేవారు.

దేశాధినేతలు మొబైల్స్‌లో నేరుగా సంభాషించుకని ఆ వివరాలను సహాయకులకు చెప్పకపోతే చర్చల్లో వచ్చిన అంశాలు మరుగునపడిపోవడమే నిర్లక్ష్యానికి గురవడమో జరుగుతుందని దౌత్యరంగ నిపుణులు పేర్కొంటున్నారు. కొన్నాళ్లక్రితం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మీడియా మీట్‌లో మాట్లాడుతుంటే ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌నుంచి కాల్‌వచ్చింది. కొద్దిసేపు పక్కకువెళ్లిమాట్లాడి ఓపావుగంట తర్వాత చేస్తానని తిరిగి మీడియామీట్‌లో పాల్గొన్నారు. తాను రోజుకు ఒక్కసారైనా మేక్రాన్‌తో మాట్లాడతానని ఉక్రెయిన్ అధ్యక్షుడుజెలెన్‌స్కీ చెప్పారు. దీన్నిబట్టిచూస్తే అగ్రనేతలమధ్య మొబైల్ సంభాషణలతో దౌత్యబంధంమరింత పటిష్టం అవుతున్నదని నేరుగాసంభాషించేందుకు మరింతగా దోహదంచేస్తోందని దేశాధినేతలు పేర్కొంటున్నారు.

# ఇయు, కెనడా చేతులు కలిపితే మరింత భారీగా సుంకాలు

## హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 27:** తమ దేశ ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీయడానికి ఐరోపా సమాఖ్య, కెనడా చేతులు కలిపితే మరింత భారీగా టారిఫ్‌లను విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ప్రస్తుతం ప్రకటించిన మొత్తం కంటే చాలా ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అమెరికా దిగుమతి చేసుకొనే ఆటోమొబైల్స్‌పై 25 శాతం సుంకాన్ని ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక ట్రంప్ నిర్ణయంపై ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ఈ నిర్ణయం వ్యాపారాలకు ఏమాత్రం మంచిదికాదు.. వినియోగదారుల కోణంలో దారుణమైంది' అని విమర్శించారు. మరోవైపు కెనడా ప్రధాని మార్క్ కార్నీ కూడా ట్రంప్ నిర్ణయాన్ని తప్పుపట్టారు. కెనడా కార్మికులపై ప్రత్యక్షదాడిగా పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రతీకరా చర్యలను తాము పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.

మరోవైపు ఐరోపా సమాఖ్య తన ప్రతిఘటన నిర్ణయాలను ఏప్రిల్ మధ్య వరకు వాయిదా వేసింది. వీటిల్లో అమెరికా బర్బన్‌పై 50 శాతం సుంకాల విధింపు కూడా ఉంది. ఈ నిర్ణయం అమలుచేస్తే.. తాము ఐరోపా వైన్లు, ఆల్కహాల్‌పై 200 శాతం పన్ను విధిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి ఆటోమొబైల్స్ దిగుమతులపై అదనపు సుంకాల నిర్ణయం అమల్లోకి రానుంది. దీంతో అమెరికాలోకి దిగుమతి అయ్యే కార్లు, తేలికపాటి ట్రక్కుల ధరలు పెరగనున్నాయి.

# ఎర్రసముద్రంలో మునిగిన జలాంతర్గామి



## ఆరుగురు మృతి, మరో తొమ్మిది మందికి గాయాలు!

**కైరో, మార్చి 27:** ఈజిప్టు తీర నగరమైన హుర్‌ఘడలో ఎర్ర సముద్రంలో పర్యాటకుల జలాంతర్గామి మునిగిపోయింది. ప్రమాద సమయంలో సబ్‌మెరైన్‌లో దాదాపు 40 మంది ఉండగా వీరిలో ఆరుగురు మృతి చెందినట్లు తెలిసింది. మరో తొమ్మిది మందికి గాయాలు కాగా వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నౌకాశ్రయం సమీపంలోనే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. హుర్‌ఘడ నగరం పర్యాటకానికి ఎంతో ప్రసిద్ధి. ఇక్కడి బీచ్‌లు, పగడపు దిబ్బలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంటాయి. దీంతో పర్యాటక జలాంతర్గాములు ఇక్కడ సేవలందిస్తుంటాయి. ఇందులో సింద్‌బాద్ అనే టూరిస్ట్ సబ్‌మెరైన్ కూడా ఒకటి. సముద్రంలో 25 మీటర్ల లోతువరకు పర్యాటకులను అనుమతిస్తుంటారు. తాజా ప్రమాదంపై సదరు సంస్థ స్పందిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఇటువంటి జలాంతర్గాములు 14 మాత్రమే ఉన్నాయని, వాటిలో రెండు తమవేనని పేర్కొంది.

# పాక్ జైల్లో భారత్ మత్స్యకారుడి ఆత్మహత్య!

**ఇస్లామాబాద్, మార్చి 27:** కారాగారంలో మగ్గిపోతున్న భారత్‌కు చెందిన ఓ మత్స్యకారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాత్‌రూమ్‌లో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. జైలు సూపరింటెండెంట్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు సమాచారం. భారత్, పాకిస్తాన్ జలసరిహద్దులపై సరిగా అవగాహన లేకుండా చేపల వేటకు వెళ్లి అక్కడి అధికారులకు చిక్కినవారు ఎంతో మంది ఉన్నారు. అదేవిధంగా భారత్‌కు చెందిన మత్స్యకారుడు గౌరవ్‌రామ్ ఆనంద్‌ను (52) 2022లో అదుపులోకి తీసుకున్నారు.

అతడిని అరెస్టు చేసి కరాచీ జైల్లో ఉంచారు. నాటి నుంచి అతడు అక్కడి కారాగారంలోనే మగ్గిపోతున్నాడు. అయితే బాత్‌రూమ్‌లోకి వెళ్లిన మత్స్యకారుడు తాడుతో బలవన్మరణానికి పాల్పడ్డాడు. అతడు ఎంతసేపటికి బయటికి రాకపోవడంతో అనుమానించిన జైలు అధికారి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే అతడు ప్రాణాలో కోల్పోయాడు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసేంతవరకు మృతదేహాన్ని కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచనున్నట్లు పాక్ అధికారులు తెలిపారు.

కాగా గత నెలలో తమ కారాగారంలో ఉన్న 22మంది మత్స్యకారులను పాక్ ప్రభుత్వం విడుదల చేసిన సంగతి తెలిసిందే. వారి శిక్షాకాలం పూర్తికావడంతో కరాచీలోని మాలిర్ కారాగారంనుంచి విడుదల చేసింది. మత్స్యకారులు సరిహద్దులను సరిగా గుర్తించకపోవడంతో ఇరువైపులా ఈ అరెస్టులు జరుగుతున్నాయి.

ఇదిలా ఉంటే జనవరి 1న ఇరుదేశాల ఖైదీల జాబితా మార్పిడి జరిగింది. పాకిస్థాన్‌లో 266 మంది భారత ఖైదీలున్నారు. భారత జైళ్లలో మొత్తం 462 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు మనదేశ జాబితా పేర్కొంది.

# 2వేల వీసా అపాయింట్‌మెంట్లు రద్దుచేసిన అమెరికా!



**న్యూఢిల్లీ, మార్చి 27:** భారత్‌లోని అమెరికా దౌత్యకార్యాలయం రెండువేల వీసా అపాయింట్‌మెంట్లను రద్దుచేస్తున్నట్లు ప్రకటించింది. మోసపూరిత కార్యకలాపాలతో సంబంధం ఉండటంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. అపాయింట్‌మెంట్ వ్యవస్థలో ఒక భారీ లోపాన్ని గుర్తించామని దౌత్యకార్యాలయం ప్రకటించింది. ఇవిమొత్తం బాట్స్‌ద్వారా వచ్చినట్లు గుర్తించామని వివరించింది.ఎక్స్‌పోస్టులో దౌత్యకార్యాలయం ఇతర వివరాలను కూడా వెల్లడించింది. బాట్స్‌చేసిన 2వేల వీసా అపాయింట్‌మెంట్‌లు భారత్‌లో కాన్సులర్ బృందం రద్దుచేస్తోంది. మా షెడ్యూలింగ్ విధానాలు ప్రభావితంచేసే ఏజెంట్స్, ఫిక్సర్లను ఎంతమాత్రం సహించబోమని ఈ అపాయింట్‌మెంట్లను రద్దుచేయడంతోపాటు అనుబంధ ఖాతాలకు షెడ్యూలింగ్ అధికారాలను కూడా సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించింది. మోసాల నిర్మూలనకు మా ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయని వాటిని ఎంతమాత్రం అనుమతించబోమని అన్నారు. అమెరికా బిజినెస్, విజిటర్స్, బీ1, బీ2 స్టూడెంట్ వీసాలకు అపాయింట్‌మెంట్లకోసం సుదీర్ఘ సమయం వెయిటింగ్ ఉంటుందన్న విషయం తెలిసిందే. ఏజెంట్లకు డబ్బులు చెల్లిస్తేమాత్రం కేవలం నెలరోజుల్లోనే అపాయింట్‌మెంట్లు లభించడం పర్యాటకరంగంలో సర్వసాధారణం. ఇందుకోసం ఒక్కోవీసా దరఖాస్తుదారుడినుంచి 30 వేలనుంచి 35వేలవరకూ ఏజెంట్లు వసూలుచేస్తారు. తమ కుమారుడు అమెరికా యూనివర్సిటీలోచేరేందుకు సొంతంగా అపాయింట్‌మెంట్ ప్రయత్నిస్తే సాధ్యంకాలేదని, అదే ఏజెంట్‌కు 30వేలు చెల్లిస్తే వెంటనే వచ్చిందని ఒక వ్యక్తి చెప్పడం లోపాలను స్పష్టంచేస్తోంది. దరఖాస్తుదారుడు సొంతంగా అప్లికేషన్ పంపిస్తే సమీపకాలంలో అపాయింట్‌మెంట్ తేదీలు ఉండవు. కానీ ఏజెంట్లుకొన్ని రకాల ప్రత్యేకమైన బాట్స్‌ను వినియోగించి స్లాట్లను బ్లాక్‌చేస్తారు. 2023లో బీ1, బీ2 అపాయింట్‌మెంట్ల 999 రోజుల మార్పును చూపించింది. దీనితో భారతీయ దరఖాస్తుదారులకోసం ఫ్రాంక్‌ఫర్ట్, బ్యాంకాక్ ఇతరప్రదేశాల్లో అమెరికా అపాయింట్‌మెంట్లను తెరిచింది. మూడేళ్లక్రితంవరకూ వీసా వెయిటింగ్ సమయం చాలా ఎక్కువగా ఉందని భారత ప్రభుత్వం అమెరికా దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై సీరియస్‌చర్యలు తీసుకన్న అమెరికా ప్రభుత్వం గణనీయంగా వెయిటింగ్ పీరియడ్‌ను తగ్గించింది. ఇపుడు బాట్స్ వినియోగాన్ని అడ్డుకోవడంపై దృష్టిపెట్టింది.

# ఉక్రెయిన్‌పై యుద్ధానికి మరో 3 వేల మంది ఉత్తరకొరియా సైనికులు

**క్యీవ్, మార్చి 27:** రష్యా తరపున ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి ఉత్తరకొరియానుంచి మరోమూడువేల మంది సైనికులను పంపించినట్లు దక్షిణకొరియా సైనిక విభాగం గురువారం వెల్లడించింది. ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ తమ దేశంలో పర్యటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రష్యా విదేశాంగశాఖ సహాయ మంత్రి ఆండ్రీ రూడెంకో తెలిపారు. ఇప్పటికే రష్యా తరపున పోరాడేందుకు 11 వేలమందిని కిమ్ ప్రభుత్వం పంపించింది. వీరిలో నాలుగువేల మందికిపైగా మరణించడమో గాయపడటమో జరిగిందని దక్షిణకొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ వెల్లడించారు. కేవలం సైన్యమే కాదు పెద్ద మొత్తంలో షార్ట్‌రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను కూడా రష్యాకు తరలించింది. దీనితోపాటు 220కిపైగా 170 ఎంఎం, 240 ఎంఎం శతఘ్ను లను కూడా మాస్కోకు పంపించిందని ఆయన తెలిపారు. అదేసమయంలో రష్యా అత్యాధునిక స్పేస్, ఉపగ్రహ సాంకేతికతను ఉత్తరకొరియాతో పంచుకుంటున్నదని అమెరికా వర్గాలు ఇప్పటికే తెలిపాయి. ప్యాంగ్‌యాంగ్‌సేనలకు ఆయుధ వినియోగం శిక్షణ కూడా మాస్కో అందచేస్తోంది. ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్‌ఉన్ సమక్షంలో నేడు ఆత్మాహుతిడ్రోన్లను పరీక్షించారు. కృత్రిమ మేధతో ఇవి పనిచేస్తాయని పేర్కొన్నాయి. తమ సేనల డ్రోన్ల సామర్థ్యాన్ని కిమ్ తనిఖీచేసినట్లు వెల్లడించాయి.ఈ సందర్భంగా మానవ రహిత విమానాలు నిర్దేశిత లక్ష్యాలను ఛేదించాయి.

తమ దేశ అత్యాధునిక డ్రోన్లు శత్రువులపై నిఘా వేయడంతోపాటు భూమి సముద్రంపై దాడులు చేయగలవని కెసిఎన్ఎ సంస్థ ప్రకటించింది. ఇప్పటికే ఉత్తరకొరియా ఎయిర్‌బార్న్ ఎర్లీ వార్నింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను కూడా తయారు చేసింది. ఇది ఆదేశరక్షణ సామర్థ్యం గణనీయంగా పెంచింది. రష్యాకు చెందిన ఐఎల్ 76 విమానాన్నే ఎర్లీవార్నింగ్ వ్యవస్థ అమర్చేందుకు వాడినట్లు నిపుణులు చెపుతున్నారు.

# మనిషికి పంది కాలేయం.. చైనా డాక్టర్ల ఘనత!



**బీజింగ్, మార్చి 27:** వైద్య రంగంలో మరో అరుదైన ప్రయోగం. బ్రెయిన్ డెడ్ అయిన మనిషి శరీరంలో పంది కాలేయాన్ని అమర్చారు. ఈ మేరకు చైనా వైద్యులు ప్రకటించారు. భవిష్యత్తులో రోగుల ప్రాణాలు కాపాడేందుకు ఈ ప్రయత్నం దోహదపడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. మానవ శరీరంలోకి సరిపోయేలా జన్యు సవరణలు చేసిన ఓ పంది కాలేయాన్ని వైద్యులు సేకరించారు. బ్రెయిన్ డెడ్ అయిన మానవ శరీరంలోకి దాన్ని మార్పిడి చేశారు. గతంలోనూ అమెరికా వైద్యులు పంది మూత్రపిండాలు, గుండెను విజయవంతంగా అమర్చారు. అయితే.. ప్రపంచవ్యాప్తంగా కాలేయ దాతలకు భారీగా డిమాండ్ పెరుగుతోంది. ఈ పరిణామాల దృష్ట్యా వైద్యులు మానవులకు ఈ సమస్య నుంచి ఉపశమనం కల్పించేందుకు పరిశోధనలు చేస్తున్నారు.

'జన్యు సవరణలు చేసిన పందుల అవయవాలను.. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు తాత్కాలిక ఉపశమనాన్ని కల్పించే అవకాశం ఉంటుంది. మళ్లీ మానవ కాలేయ దాత దొరికేంతవరకు ఆ రోగికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉపయోగపడుతుంది. 10 రోజులపాటు ఆ వ్యక్తి వైద్యుల పర్యవేక్షణలో ఉంటారు. పంది కాలేయం పనితీరు.. మానవ శరీరం ప్రతిస్పందనను మా వైద్య బృందం పరిశీలిస్తుంది. ఇప్పటివరకు కాలేయం పనితీరు సక్రమంగా జరుగుతోంది' అని చైనాలోని జియాన్‌లో నాల్గో మిలిటరీ మెడికల్ యూనివర్సిటీ వైద్యులు తాజా ప్రకటనలో పేర్కొన్నారు. కాలేయ సంబంధ వ్యాధులతో బాధపడేవారికి ఈ ప్రయోగం ఎంతో మేలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ఓ వ్యక్తికి అమెరికా వైద్యులు పంది గుండెను విజయవంతంగా అమర్చారు. సర్జరీ తర్వాత అతడు 40 రోజుల వరకు బాగానే ఉన్నాడు. తర్వాత ఆ గుండె వైఫల్యం చెందడంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ అధికారికంగా ప్రకటించింది. తాజాగా చైనా వైద్యులు చేసిన ఈ ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయనే అంశం ఆసక్తికరంగా మారింది.

# కన్నడ నటి రన్యారావు బెయిల్ పిటిషన్ నిరాకరణ

## ఈ కేసులో మరో వ్యక్తిని అరెస్టు చేసిన అధికారులు!



**బెంగళూరు, మార్చి 27:** బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావు బెయిల్ పిటిషన్‌పై బెంగళూరులోని సెషన్స్ కోర్టు విచారణ చేపట్టింది. ఆమెకు బెయిల్ మంజూరుచేసేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ప్రస్తుతం తమ కస్టడీలో ఉన్న రన్యారావును అధికారులు విచారిస్తున్నారు. అయితేబెయిల్ కోసం ఆమె హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

రన్యారావు కేసులో మరో వ్యక్తిని అధికారులు తాజాగా అరెస్టు చేశారు. రన్యారావు కేసులో మరో వ్యక్తిని అధికారులు తాజాగా అరెస్టు చేశారు. సాహిల్ జైన్ అనే వ్యక్తి గోల్డ్ డీలర్‌గా వ్యవహరించాడు. నటి అక్రమంగా బంగారాన్ని రవాణా చేసేందుకు ఇతడు సహకరించాడు. అంతేకాకుండా గతంలోనూ రెండుసార్లు ఆమెకు సహాయం చేశాడని డిఆర్ఐ అధికారుల దర్యాప్తులోతేలింది. అందుకు సంబంధించిన ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా దుబాయ్ నుంచి అక్రమంగా 14కేజీలకు పైగా బంగారం తరలిస్తుండగా ఎయిర్‌పోర్టులో రన్యారావును అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో మరో నిందితుడు తరుణ్ రాజ్‌కు ఆమె ఆర్థిక సహాయం చేసినట్లు డిఆర్ఐ విచారణలో తేలింది. ఆమె పంపిన డబ్బుతోనే నిందితుడు దుబాయ్ నుంచి హైదరాబాద్ వెళ్లాడని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా బ్యాంకాక్, జెనీవాలకు బంగారాన్ని అక్రమంగా రవాణా చేసేవారని పేర్కొంది. తరుణ్ రాజ్‌దుబాయ్ వెళ్లినరోజే తిరిగి వచ్చే వాడని ఆరోపించింది. తరుణ్‌రాజ్, రన్యారావు స్నేహితులని, వీరిద్దరూ2023లో దుబాయ్‌లో విరా డైమండ్స్ ట్రేడింగ్ ఎల్ఎల్‌సి అనే ట్రేడింగ్ కంపెనీని స్థాపించారని, నాటి నుంచి వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతూ దీనిని నిర్వహిస్తున్నారని తెలిపింది. ఇప్పటివరకు ఈకేసులో ముగ్గురిని అధికారులు అరెస్టుచేశారు. తరుణ్ రాజ్‌ను ఎ2గా మరో వ్యాపారి అయిన సాహిల్ జైన్ ఏ3గా కస్టడీలోకి తీసుకున్నారు. బంగారాన్ని కొనుగోలు చేసేందుకు ఆమె హవాలా మార్గాల ద్వారా నగదు బదిలీ చేసినట్లు రన్యా రావు అంగీకరించారని ఇటీవల న్యాయస్థానంలో డిఆర్ఐ తెలిపింది. ఈ క్రమంలోనే మరోసారి విచారణ జరిపిన న్యాయస్థానం ఆమె బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది.

## మంత్రి నారా లోకేష్ పర్యటన విజయవంతం చేయండి..

### ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..





ఎలమంచిలి, మార్చి 27, ప్రభాతవార్త:


నియోజకవర్గం వెంకటాపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం నాలుగు మండలాల కూటమి ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 31వ తారీఖున మంత్రి నారా లోకేష్ అచ్యుతాపురం లోని ఫ్లైఓవర్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్నారని ఈ కార్యక్రమాన్ని నాలుగు మండలాలకు చెందిన కూటమి నాయకులు విజయవంతం చేయాలని కోరారు. అచ్యుతాపురం జంక్షన్ వద్ద ఎప్పటినుండో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నదని ఈ ఫ్లైఓవర్ నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య లేకుండా ఉంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిలో నూ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, మాజీ జెడ్పీ చైర్మన్ లాలం భవాని భాస్కర్, జనసేన, తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీకి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఫుల్‌బ్రైట్ స్కాలర్‌షిప్‌లతో

# అమెరికాలో అధ్యయనం

(మొదటి పేజీ నుంచి)

సబ్జెక్టుల్లో లోతైన పరిజ్ఞానం, సామాజిక ప్రయోజనాలు, వ్యక్తిగత ప్రతిభను పరిగణలోకి తీసుకుని అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. ఎస్సార్ మాధ్యమాలు అందుబాటులోకి వచ్చి దేశాల మధ్య దూరం తగ్గిపోయిన నేపథ్యంలో అమెరికా లోని విద్యాలయాలకు వెళ్ళి ఎందుకు అధ్యయనం చేయదలిచారో సరైన అవగాహనతో సమాధానం తెలపవలసి ఉంటుందన్నారు. ప్రతిభ ఆధారంగా భారత దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థులను ఎంపిక చేసి అమెరికాలోని వారు ఎంపిక చేసుకున్న విద్యా సంస్థలలో అధ్యయనం చేయడానికి అవసరమైన వ్యయాన్ని ఫెలోషిప్ రూపంలో అందిస్తామన్నారు. పూర్తి సమాచారం కోసం యునైటెడ్ స్టేట్స్ ఇండియా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ (యుఎస్ఐఇఎఫ్) వెబ్ సైట్ ను పరిశీలించాల్సిందిగా సూచించారు. ఈ ఫెలోషిప్ లను పొందడానికి ఏవిధమైన వయోపరిమితి లేదని తెలిపారు. కార్యక్రమంలో గీతం ఫుల్‌బ్రైట్ ఫెలోషిప్ గ్రహీత ప్రొఫెసర్ బి.సతీని మాట్లాడుతూ దేశ, విదేశాలలో ఫుల్‌బ్రైట్ స్కాలర్ లతో పరిచయాలు, పరస్పర విజ్ఞాన సమన్వయం ద్వారా తన కెరీర్ లో ఫుల్‌బ్రైట్ ఫెలోషిప్ చక్కటి ప్రభావాన్ని చూపిందని వెల్లడించారు. విద్యార్థులు, పరిశోధకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.



## నేడు వేంపాడు నూకాలమ్మ జాతర - ఘనంగా ఏర్పాట్లు..!

(మొదటి పేజీ నుంచి)

ఆకట్టుకుంటున్నాయి. ఈ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సి.ఐ కే. కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్ఐ సన్నీ బాబు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ జాతర సందర్భంగా ఎన్నడూ ఊహించని విధంగా క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఊహించని బహుమతులు అందజేయనున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత రానున్నట్లు తెలిసింది.! ఈ ఏడాది పెద్ద ఎత్తున భక్తులు వస్తారనే అంచనాతో పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

### టెర్రరిస్టుల దాడులపై అవగాహన

## కలిగి అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ నుంచి)

ముందుగా ఆ సంస్థ ద్వారా అందే సేవలను విపులంగా వివరించారు. ఊహించని ప్రమాదాల నుంచి ప్రజలకు సంపూర్ణ రక్షణ కల్పించేందుకు ఆక్టోపస్ పని చేస్తోందని, రాష్ట్రంలోని తిరుపతి, గన్నవరం కేంద్రాలుగా రెండు ఆపరేషన్ యూనిట్లు సేవలందిస్తున్నాయని, మూడో యూనిట్ విశాఖపట్నంలో నెలకొల్పేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆక్టోపస్ శిక్షణ, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజల రక్షణకు సంబంధించి ఆక్టోపస్ అభినందనీయమైన సేవలందిస్తోందని ప్రశంసించారు. ఆక్టోపస్ ద్వారా అందే సేవలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, అనుకోని ప్రమాదాల సమయంలో ఎలా వ్యవహరించాలి, ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై సంబంధిత అధికారుల ద్వారా తెలుసుకోవాలన్నారు. టెర్రరిస్టుల నుంచి ఊహించని రీతిలో ఏదైనా ప్రమాదం వాటిల్లితే అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి దాడులను ఎదుర్కోవాలని చెప్పారు. ఫైర్, విద్యుత్, వైద్యారోగ్య, పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ సిబ్బంది, అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ నష్టం వాటిల్లకుండా జాగ్రత్త వహించాలని డీఆర్వో సూచించారు. 1971 పాకిస్తాన్ దాడి, ముంబయిలో తాజ్ పై జరిగిన దాడులు, హైదరాబాద్ గోకుల్ చాట్, లుంబినీ పార్కు వద్ద జరిగిన దాడుల తర్వాత ఆక్టోపస్ లాంటి సంస్థల ఏర్పాటు జోరందుకుందని, ఆంధ్రప్రదేశ్ లోని ఆక్టోపస్ మిగతా రాష్ట్రాల్లోని సంస్థల కంటే భిన్నంగా సేవలందిస్తోందని గుర్తు చేశారు. ఈ క్రమంలో గురువారం ఆక్టోపస్ టీం ఆధ్వర్యంలో జరిగే మాక్ డ్రిల్ కు అందరూ హాజరుకావాలని సూచించారు. ఆక్టోపస్ ఆపరేషన్ టీం అధికారులు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఈపీడీసీఎల్ ఎస్.ఈ. శ్యాంబాబు, అగ్నిమాపక శాఖ ఏడీఎఫ్వో సింహాచలం, వైద్యారోగ్య శాఖ సర్వేలెన్స్ అధికారి ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ, పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లూలూ గ్రూప్‌నకు తిరిగి భూ కేటాయింపు..

(మొదటి పేజీ నుంచి)

భూ కేటాయింపులు చేయాల్సిందిగా ఏపీఐఐసీని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆదేశించారు. 2014లో ఏపీలో టీడీపీ ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో విశాఖపట్నంలో లూలూ గ్రూప్ పెట్టుబడులు పెట్టేందుకు.. నాటి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయింది. ఆ క్రమంలో గత టీడీపీ ప్రభుత్వం చేసుకున్న పలు ఒప్పందాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. అందులో లూలూ గ్రూప్ సైతం ఉంది. లూలూ గ్రూప్.. తమిళనాడు, తెలంగాణలో పెట్టుబడులు పెట్టింది. ఇక 2024లో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో ఈ ఏడాది ఆరంభంలో సీఎం చంద్రబాబుతో లూలూ గ్రూప్ సంస్థల అధినేత అమరావతిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు లూలూ కంపెనీ తన ఆసక్తిని కనబరిచింది. అందుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. దీంతో గతంలో కేటాయించిన భూమిని తిరిగి ఆ గ్రూప్ నకు కేటాయిస్తూ.. కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## ఎస్.సి.ఆర్.డబ్ల్యు.ఏ ఆధ్వర్యంలో

# అంబరాన్నంటిన ఉగాది సంబరాలు

### రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్లు - నిరుపేద జర్నలిస్టులకు 50గజాల ఇంటి స్థలం

### ఉగాది సంబురాల్లో డా. కంచర్ల ప్రకటన



విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త

స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వా వసు నామ ఉగాది సంవత్సర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు..గురువారం జరిగిన ఉగాది సంబురాల్లో డా. కంచర్ల అచ్యుతరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉగాది ఉత్సవాల్లో ఆయన ప్రశంగించారు. విశాఖలోని మీడియాలో పనిచేసి 60ఏళ్లు నిండిన రిటైర్డ్ జర్నలిస్టులకు రూ. 4వేలు పెన్షన్.. నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు తమ రియలెస్టేట్ సంస్థ వేసే వెంచర్లలో ప్రతీ ఉగాదికి 10 మందికి 50గాజాల చొప్పున ఇంటి స్థలం ఇస్తామని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత డా.కంచర్ల అచ్యుతరావు సంచలన ప్రకటన చేశారు.సమాజంలో ఏ విషయమైనా బయటకు తెలియాలంటే ఒక్క జర్నలిస్టు వలన మాత్రమే అధి సాధ్యపడుతుందన్నారు. జర్నలిస్టులు లేని సమాజం ఊహకు కూడా అందదన్నారు. ఎక్కడైతే ఒక వర్కింగ్ జర్నలిస్టు పూర్తిస్థాయిలో పనిచేస్తాడో అక్కడ సమస్త సమాచారం ప్రజలకు తెలుస్తుందన్నారు. జర్నలిస్టుగా సుదీర్ఘ కాలం పనిచేసి 60ఏళ్లు దాటిన రిటైర్డ్ జర్నలిస్టులకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని.. నేటి వరకూ ఏ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదాన్నారు. అటాంటి రిటైర్డ్ జర్నలిస్టులకు ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్, కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి నెలకు రూ.4వేలు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఏ జర్నలిస్టుకైనా అవసరం ఉన్న సమయంలోనే మనం సహాయ పడితే అది వారికి ఉపయోగపడుతుందన్నారు. జర్నలిస్టులంటే నాకు అత్యంత గౌరవం, ఇష్టమని.. జర్నలిస్టుకి చేసే సహాయం సమాజానికి చేసినట్టుగానే తాను భావిస్తానన్నారు. అదేవిధంగా జర్నలిస్టులంతరికీ ఆరోగ్యపరంగా కావాల్సిన హెల్త్అండ్ ఇన్స్యూరెన్స్ కూడా తాను చేయించానికి ముందుకి వచ్చినట్టు చెప్పారు. జర్నలిస్టులకి కష్టం అంటే సహాయం చేయడానికి సాటి జర్నలిస్టు ముందుకి రావాలని పిలుపునిచ్చారు. ఎస్.సీ.ఆర్ డబ్ల్యూ.ఏ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ అసోసియేషన్ ఏర్పాటు చేసిన దగ్గర నుంచి జర్నలిస్టుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారు. త్వరలోనే అసోసియేషన్ కు సొంత ప్రెస్ క్లబ్ భవనం పూర్తవుతుందన్నారు. రానున్నరోజుల్లో కూడా రాజీలేకుండా జర్నలిస్టులకు సంక్షేమం అందిస్తామన్నారు. అదే విధంగా అడిగిన వెంటనే కాదనకుండా.. లేదనకుండా ఉగాది సంబురాలకు ఇతోదికంగా సహాయం అందించిన డా.కంచర్ల సేవా నిరతిని కొనియారు. అనంతరం ఎస్ఈఆర్ డబ్ల్యూఏ అధ్యక్షుడు, కార్యవర్గం డా.కంచర్ల అచ్యుతరావును భారీ పూలమాలలు, పూల వర్షం, జర్నలిస్టుల కరతాళ ధనుల మధ్య ఘనంగా సన్మానించి సత్కరించారు.. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులను డా.కంచర్ల ఘనంగా సత్కారించారు. చివరిగా జర్నలిస్టులకు ఉగాది కిట్లను డా.కంచర్ల వితరణ చేశారు. ఉగాది సంబురాల్లో కూచిపూడి నృత్యకారిని అపర్ణ చేసిన నృత్యాలు, డా.కంచర్ల అచ్యుతరావు పై స్పెషల్ మ్యూజికల్ సాంగ్, ఎస్.సీ.ఆర్ డబ్ల్యూ.ఏ ఆవిర్భావం నుంచి చేస్తున్న కార్యక్రమాలపైనా ప్రత్యేకంగా తయారు చేసి ఏవీ విశేషంగా కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు బిఎస్ చంద్రశేఖర్, కర్రీ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎంవిఎస్ అప్పారావు, ఉపాధ్యక్షులు ఎస్ ఎన్ నాయుడు,కోశాధికారి అశోక్ రెడ్డి కార్యవర్గ సభ్యులతో పాటు గాజువాక పెందుర్తి మధురవాడ భీమిలి ఆరిలోవ సాగర్ నగర్ యూనిట్ల ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు

## 6 నుంచి ఉచిత శాస్త్రీయ సంగీత శిక్షణా తరగతులు

జగదాంబ మార్చి 27 ప్రభాతవార్త

డాబాగార్డెన్స్ ప్రాంతంలో గల ఐ వి ఎల్ శాస్త్రి సంగీత సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో సంవత్సర కాలం పాటు శాస్త్రీయ సంగీతం , అన్నమాచార్య సంకీర్తనలు , పురందరదాసు సంకీర్తనలు , వేణు గానంపై , ఉచితంగా ఏప్రిల్ 6 నుంచి సంగీత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి పి జగన్ మోహన్ రావు తెలిపారు . 5 సంవత్సరాల నుండి పై 50 సంవత్సరాల వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల కళాశాలల విద్యార్థిని విద్యార్థులు స్త్రీ పురుషులు ఎవరైనా కులమతాలకు అతీతంగా పాల్గొనవచ్చును . నగరానికి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు ఆకొండి వెంకటరావు శాస్త్రీయ సంగీతంపై చక్కని శిక్షణ ఇస్తారు . సంవత్సర కాలం పాటు ఉచితంగా నిర్వహిస్తున్న సంగీత శిక్షణా తరగతులలో పాల్గొనదలచినవారు సెల్ నంబర్లు 6302661211 నందు సంప్రదించవలెనని పిఆర్ ఓ రాజశేఖర్ తెలిపారు. ప్రవేశానికి సంబంధించిన దరఖాస్తులను ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామనవమి నాడు ఉదయం 6 గంటల నుండి 8 గంటల లోపు రాంనగర్ మెయిన్ రోడ్డు శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో పొందగలరని తెలిపారు.

## తెలుగు నాటకాలు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి..

### రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్..

### అంగరంగ వైభవంగా ప్రారంభమైన లీడర్ విశాఖ జాతీయ నాటకోత్సవాలు.... ప్రేక్షకులతో కిక్కిరిసిన కళాభారతి...



విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త

తెలుగు నాటకాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని రాష్ట్ర సంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ నాటక దినోత్సవాలను పురస్కరించుకొని రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ' లీడర్ విశాఖ జాతీయ నాటకోత్సవాలు-2025' పిఠాపురం కాలనీలోని కళాభారతిలో గురువారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా కళాభారతి ప్రాంగణంలోకి విచ్చేయగా మహిళలు కోలాట నృత్యాలతో ఆహ్వానం పలికారు. అతిరథ మహారధులతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ జ్యోతి ప్రజ్వలన చేసి నాటుకోత్సవాలను ప్రారంభించారు. కిక్కిరిసిన ప్రేక్షకుల మధ్య వేదిక పై నుండి ముఖ్య అతిథి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు నాటకాలను అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి ఇటువంటి ప్రదర్శనలు దోహదపడతాయని తెలిపారు. వృత్తి జర్నలిజమైన, రమణమూర్తి ప్రవృత్తి కళలు, సాహిత్యం పోషణ అన్నారు. వాస్తవానికి నాటకాల ప్రదర్శన ప్రభుత్వం చేయాలని, కాని రమణమూర్తి చేపట్టడం అభినందనీయమన్నారు. ఏప్రిల్ 16న కందుకూరి వీరేశలింగం జన్మదినాన్ని తెలుగు నాటక దినోత్సవంగా జరపనున్నామన్నారు. త్వరలో జాతీయస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ తరపున ఈ తరహా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

**నాటకాలకు నాటి వైభవం రావాలి-మాజీ మంత్రి దాడి వీరభద్రరావు**

నాటకాలకు పూర్వ వైభవం రావాలని సభాధ్యక్షులు విశిష్ట అతిథి మాజీ మంత్రి వీరభద్రరావు అన్నారు. సుమారు 60 ఏళ్ల క్రితం ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని జరపాలని ఆనాటి పెద్దలు నిర్ణయించారని, అలా ప్రారంభించారని గుర్తు చేశారు. ఎక్కడ రాజీ పడకుండా లీడర్ సంపాదకులు వివి రమణమూర్తి జర్నలిజంలో కృషి చేసినట్టు, కళా రంగంలో కూడా కృషి చేస్తున్నారని కొనియాడారు. నేడు వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న మీడియా ప్రతినిధులను ప్రభుత్వ అధికారులు వేధింపులు కేసులు పెట్టడం బాధ కలిగిస్తుంది అన్నారు.

**తెలుగు నాటకాలకు జాతీయస్థాయిలో గుర్తింపు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి దుర్గాప్రసాద్**

తెలుగు నాటకాలకు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి దుర్గాప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ రంగస్థలం దినోత్సవం రోజున జాతీయ నాటకాలను ప్రదర్శింప చేస్తున్న రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నాటకం అంటే ఎలా ఉండాలి అని తెలియజేసింది గురజాడ కన్యాశుల్కం అన్నారు.

**తెలుగు నాటకాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలపాలి-రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి**

తెలుగు నాటకాలు జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి రైటర్స్ అకాడమీ కృషి చేస్తుందని రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి తెలిపారు. మంత్రి కందుల దుర్గేష్ రానున్న ఉగాది పురస్కారాలు సంబంధించి బిజీగా ఉన్నప్పటికీ నాటకాల వేడుకలకు రావడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో తెలుగు సాహిత్యం, నాటకాలు అగ్రస్థాయిలో ఉండడానికి కారణం ఎమ్మెల్యే మండలి దుర్గాప్రసాద్ అన్నారు. సెంచరీ యూనివర్సిటీ చాన్సలర్ జిఎస్ఎన్ రాజు సమయపాలన ఆయన నుండి నేర్చుకోవాలన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ఇప్పటి వరకు ఐదు నాటకాలు రాశారని, ఆ నాటకాలు నేటి తరానికి సరిపోతాయని, పలుకే బంగారమాయే, అనగనగా నాటికలు ఇందుకు నిదర్శనం అన్నారు. గుజరాతీ నాటకాన్ని తిలకించడానికి గుజరాతీల రావడం ఆనందంగా ఉందన్నారు. మిత్రులు, రచయితలు, దర్శకులు సహకారాలతో నాటకాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**నాటకాలను ఆదరించడం ఆనందంగా ఉంది**
**సెంచురియన్ యూనివర్సిటీ చాన్సలర్ జిఎస్ఎన్ రాజు**

ఆధునిక యుగంలో కూడా నాటకాలను ఆదరించడం ఆనందంగా ఉందని సెంచురియన్ యూనివర్సిటీ చాన్సలర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. లీడర్ సంపాదకులు వీవీ రమణమూర్తి ఒకవైపు పత్రిక నడుపుతూ, మరో వైపు రైటర్స్ అకాడమీ ద్వారా నాటకాలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. మంత్రి దుర్గేష్ తో పాటు విశిష్ట అతిథులు మండలి దుర్గాప్రసాద్, దాడి వీరభద్రరావు, జిఎస్ఎన్ రాజులను రైటర్స్ అకాడమీ చైర్మన్ రమణమూర్తి, టీం కలిసి ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. నాటకం అనంతరం రచయిత దర్శకులు అర్పిల్ దాగత్, నటీమణులను మంత్రి దుర్గేష్, అతిథుల చేతుల మీదుగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

## రంగురాళ్ల క్వారీలు, టేకు ప్లాంటేషన్ పరిరక్షణకు ప్రత్యేక చర్యల

### చింతపల్లి అటవీ రేంజ్ అధికారి బి .అప్పారావు.

చింతపల్లి మార్చి 27 ప్రభాతవార్త.



రంగురాళ్ల క్వారీలు, టేకు ప్లాంటేషన్ పరిరక్షణకు ప్రత్యేక చర్యలకు ఏర్పాటు చేశామని స్థానిక అటవీశాఖ రేంజ్ అధికారి బి. అప్పారావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రేంజ్ పరిధిలో గుర్రాలగొంది ,దొడ్డి కొండ గ్రామాల్లో రంగురాళ్ల క్వారీలు ఉన్నాయన్నారు. ఈ క్వారీల్లో వర్షాలు పడిన సమయంలో వ్యాపారుల ప్రోత్సాహంతో కూలీలు తవ్వకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం వర్షాలు పడటంతో అటవీ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. రంగురాళ్లు తవ్వకాలను కట్టడి చేసేందుకు 24 గంటలు గస్తే నిర్వహిస్తున్నామన్నారు. గుర్రాల గొంది రంగు రాళ్ల క్వారీ వద్ద నలుగురు బేస్ క్యాంప్ సిబ్బందిని విధుల నిర్వహణలో పెట్టామన్నారు. రంగురాళ్ల క్వారీల్లో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరించిన తవ్వకాలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిసిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే చదలపాడు ,ముల్లుమేట్ట ,పెద్దూరు ,రౌరింతడ,ఏపీఆర్జేసీ, కిన్నెరల వద్ద టేకు ప్లాంటేషన్ ఉన్నాయన్నారు. ఈ వనాలు 1965-68,1973 నాటివని ఆయన తెలిపారు. ఈ విలువైన టేకు వనాలు స్మగ్లర్ల చేతిలో పడకుండా అటవీ శాఖ ఉద్యోగులు పర్యవేక్షిస్తున్నారన్నారు. ఈ టేకు వనాల పరిరక్షణకు బేస్ క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు.

## పోలవరం నిర్వాసితులతో ముఖ్యమంత్రి ముఖాముఖి...!

### కార్యక్రమంలో పాల్గొన్న కూనవరం నిర్వాసితుడు ఎడవల్లి

### ముఖ్యమంత్రి దృష్టికి నిర్వాసితుల సమస్యలు

కూనవరం, మార్చి 27, ప్రభాతవార్త :





పోలవరం నిర్వాసితులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖాముఖి కార్యక్రమంలో కూనవరం మండలానికి చెందిన అరకు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు పాల్గొనడం జరిగింది. ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్టు పర్యటనలో భాగంగా ఈ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చే విషయంలో కొందరిని ఇన్ ఎలిజిబుల్ గా ప్రకటిస్తున్నారని తెలిపారు. అలాగే మండలంలో 48 గ్రామాలు ముంపుకు గురి అవుతున్నాయని కొందరికి ఎసైన్ భూములు ఉన్నాయని, వాటికి నష్టపరిహారం అందించలేదని, వాటికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. గత ప్రభుత్వంలో నిర్వాసితులను పట్టించుకున్న దాఖలాలు లేవని అంటూ మీ భరోసాతో 2022 వరదల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ నుండి ఎంతో సహాయం పొందామని గుర్తు చేశారు. మీరే మాకు భరోసా అని అన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి స్పందించి నిర్వాసితులకు ఎటువంటి అనుమానాలు అక్కర్లేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో కొందరి పేర్లు లేవని చెప్పారని, అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఏ నిర్వాసితుడికి అన్యాయం జరగదని బదులిచ్చారు. అలాగే గత ప్రభుత్వం నిర్వాసితులను పట్టించుకున్న దాఖలాలు అసలు లేవన్నారు. నిర్వాసితులకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని బదులిచ్చారు. నిర్వాసితులతో ముఖ్యమంత్రి నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పలు విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం, ప్రభుత్వం నిర్వాసితులకు భరోసా కల్పించడం పట్ల పలువురు ప్రశంసిస్తున్నారు.

## ఘనంగా రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు

(నక్కపల్లి, ప్రభాతవార్త)

చిరంజీవి తనయుడు రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలను మెగాస్టార్ జిల్లా బాధ్యులు లంక శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర చిరు ఫ్యాన్స్ సభ్యులు మీగడ సత్యనారాయణ మూర్తుల ఆధ్వర్యంలో చిరు అభిమానులు పల్లెల్లో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మండల చిరు ఫ్యాన్స్ సభ్యులు తూము కామేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని వేంపాడు శివారు కొత్తూరు గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పలువురు చిరు అభిమానులు ఉన్నారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా




భీమునిపట్నం మార్చి 27 ప్రభాతవార్త

కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రంజాన్ పర్వదినం సందర్భముగా భీమిలి జామియా మసీదు నందు ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 25 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాగా నెల సరపడా నిత్యావసరాలు బియ్యం, పంచదార, సేమియా, కందిపప్పు, గోధుమ పిండి, ఆయిల్ ప్యాకెట్, జీడిపప్పు, కిస్మిస్, నెయ్యి, సబ్బులు వంటి నిత్యవసరాలను ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల.శ్రీరామ్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జామియా మసీద్ ప్రెసిడెంట్ అన్వర్, సెక్రటరీ భాషా, తాజుద్దీన్, వారిష్, సుభాని, ఇమామ్ నసీమ్ అక్తర్, ఇతర ముస్లిం మత పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమక్షంలో జన్మదిన వేడుకలు

### జరుపుకున్న జనసేన వీర మహిళ



భీమునిపట్నం మార్చి 27 ప్రభాత వార్త

భీమిలి ఒకటవ వార్డు జనసేన మహిళా అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి గురువారం తన జన్మదిన వేడుకలను భీమిలి జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికుల సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను పారిశుద్ధ్య కార్మికుల మధ్య జనంలో వేడుకలు జరుపుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అక్కడకు జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులు పెద్ద ఎత్తున వచ్చి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




# లోకేష్ మానవత్వంకు హ్యాట్సాఫ్

## ప్రశంసించిన స్పీకర్ అయ్యన్న

**విశాఖపట్నం, మార్చి 27, ప్రభాత వార్త :**
మనిషి ఎంత ఉన్నత స్థాయి లో ఉన్న మానవత్వం, స్పందించే హృదయం లేకుంటే ఆ వ్యక్తి కి విలువ ఉండదు. రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు, కేబినెట్ లో కీలక మంత్రి స్థానంలో ఉంటూ క్షణం తీరిక లేనప్పటికీ ప్రజా సమస్యలపై దృష్టి సారించడం గొప్ప విషయం గా చెప్పాలి. నారా లోకేష్ చూపిన చొరవ, అందించిన సహాయానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తుంది. గుంటూరు జిల్లాలో బ్రెయిన్ డెడ్ అయిన ఒక అమ్మాయి గుండెను తిరుపతిలో మరో రోగికి అమర్చేందుకు మంత్రి నారాలోకేష్ స్వయంగా ఖర్చు చేసి ప్రత్యేక విమానం, గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసారు. ఈ విషయం తెలుసుకున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. ఇలా ఒక సందేశంతోనే వేగంగా స్పందించి, ఒకరి అవయవదానం మరొకరికి ప్రాణదానం కలిగేలా చేసిన లోకేష్ కి అభినందనలు తెలియజేస్తున్నట్టు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# భూషణం ను స్వదేశానికి రప్పించే బాధ్యత నాది

## బాధిత కుటుంబంకు హామీ ఇచ్చిన స్పీకర్ అయ్యన్న



**మాకవరపాలెం (అనకాపల్లి ), మార్చి 27, ప్రభాత వార్త :**
మండలంలోని జి.నగరం గ్రామానికి చెందిన ఒమ్మి భూషణం మలేషియాలో ఉపాధి కోసం వెళ్లి చిక్కుకుపోవడం జరిగింది. ఈ అంశంపై భూషణం భార్య మంగ మరియు కుటుంబ సభ్యులు గురువారం నాడు నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని కలిశారు. భూషణాన్ని స్వదేశానికి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేశారు.విషయం తెలుసుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ పేషీకి తక్షణమే ఫోన్ చేసి వివరాలు తెలియజేశారు. ఇప్పటికే ఈ విషయం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ లోకేష్ తో చర్చించినట్టు, సంబంధిత అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి భూషణాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. స్పీకర్ అయ్యన్న భూషణం కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ, భూషణంను త్వరలోనే స్వదేశానికి తీసుకురావడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూషణం కుమారుడు సాయి, అన్నయ్య ముసలి, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు, చిరంజీవి రాజు, యర్రంశెట్టి వెంకటరమణ, జి.కోడూరు నీటి సంఘం అధ్యక్షులు కళ్యాణ్ రాజు, టిడిపి నాయకులు నిమ్మల వెంకటరమణ, గ్రామ టిడిపి నాయకులు వైబోయిన నానాజీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# హమ్మయ్య....ఇక పడిగాపులకు చెక్

## ఏపీలో రిజిస్ట్రేషన్ శాఖలో కీలక మార్పులు..

**విశాఖపట్నం, మార్చి 27, ప్రభాత వార్త :**
రాష్ట్ర ప్రజలకు నిజంగా ఇది తీపి కబురు. క్రయ విక్రయాల నిమిత్తం ఉదయాన్నే రిజిస్టర్ కార్యాలయానికి వచ్చి సాయంత్రం వరకూ ఈసురో అంటూ పడిగాపులు కాసేవారు. సర్వర్ పనిచేయడం లేదంటూ రెండు మూడు రోజులు సదరు కార్యాలయాల చుట్టూ తిరిగిన సందర్భాలు ఉన్నాయి. ఇపుడు ఆ కష్టాలకు చెక్ పెడుతూ ఏపీ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో కొత్త మార్పులకు శ్రీకారం చుట్టింది.ఇక నుంచి రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిరీక్షించే అవసరం లేకుండా ముందుస్తుగా స్లాట్ బుకింగ్ విధానం అమలు చేయనుంది. మొన్నటి వరకు భూముల రిజిస్ట్రేషన్ కోసం వెళ్తే గంటల తరబడి వెయిటింగ్ చేయాల్సి వచ్చేది. ఇపుడు స్లాట్ బుక్ చేసుకుని ఆ సమయానికి అక్కడకు వెళ్లి పని చేసుకోవచ్చు. ఇప్పుడు వెయిటింగ్ చేయకుండా రిజిస్ట్రేషన్ సమయానికి వెళ్తే సరిపోతుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ సదుపాయం అమల్లోకి రానుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పై ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.




# సి ఎస్ ఆర్ నిధులుతో ఐఓసీఎల్ కంపెనీ మున్సిపాలిటీ కి నూతన కాంప్యాక్టర్, పోలీస్ స్టేషన్లకు మూడు బొలెరో వాహనాలు..

## ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

**ఎలమంచిలి ,మార్చ్ 27, ప్రభాతవార్త:**
నియోజవర్గ ంలోని రాంబిల్లి మండలంలోని ఐఓసీఎల్ కంపెనీ వద్ద గురువారం ఒక కాంప్యాక్టర్ వాహనం, మూడు బలోరా జీపులను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎలమంచిలి మున్సిపాలిటీకి సుమారు 29 లక్షల రూపాయలు విలువచేసే కాంప్యాక్టర్ వాహనం, పోలీస్ స్టేషన్లకు మూడు జీపులు సుమారు 39 లక్షల రూపాయలు విలువ చేసేవి సి ఎస్ ఆర్ నిధుల కింద ఇవ్వడం మంచి పరిణామమని అన్నారు. మున్సిపాలిటీలోని చెత్త తరలించడానికి ఉపయోగపడేవి, పోలీసులకు బలోరా జీపులు వాహనాలను ఇవ్వడం నియోజవర్గానికి ఐఓసీఎల్ తోడ్పడుగా ఉండడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్ ,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, ఐఓసీఎల్ కంపెనీ ప్రతినిధులు సిబ్బంది, పోలీస్ అధికారులు, జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు




## ఫుల్‌బ్రైట్ స్కాలర్‌షిప్‌లతో

# అమెరికాలో అధ్యయనం

**విశాఖపట్నం, మార్చి 27, ప్రభాత వార్త :**
భారతీయ విద్యార్థులకు, పరిశోధకులకు, వృత్తినిపుణులకు అమెరికాలోని విద్యా సంస్థలలో అధ్యయనం చేయడానికి అవసరమైన నిధులను అందించి ప్రోత్సహించడంలో యునైటెడ్ స్టేట్స్ ఇండియా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ (యుఎస్ఐఇఎఫ్) గత 75 సంవత్సరాలుగా కృషి చేస్తోందని యుఎస్ఐఇఎఫ్ ప్రాంతీయ అధికారి (చెన్నై) మాయా సుందర రాజన్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వెబ్‌నార్‌లో అమె వివరాలను వెల్లడించారు. ప్రతి ఏటా ఫిబ్రవరి నెలలో ఇందుకు సంబంధించిన ప్రకటన జారీ చేస్తామని ధరఖాస్తు చేసుకునే గడువు మే నెల నుంచి జుల్కె మధ్య తేదీలలో ఉంటుందని ఆమె పేర్కొన్నారు. యుఎస్ఐఇఎఫ్ ద్వారా ఫుల్‌బ్రైట్ నెహ్రూ మాస్టర్స్ ఫెలోషిప్, ఫుల్‌బ్రైట్ నెహ్రూ డాక్టోరల్ రీసెర్చి ఫెలోషిప్, ఫుల్‌బ్రైట్ నెహ్రూ పోస్ట్ డాక్టోరల్ రీసెర్చి ఫెలోషిప్ లను అందిస్తున్నామని ఆమె వెల్లడించారు. దీనికి సంబంధించి ఆంగ్ల భాషా ప్రావీణ్యంతో పాటు తాము అధ్యయనం చేయాలనుకునే

తరువాయి 6లో..




# నేడు వేంపాడు నూకాలమ్మ జాతర - ఘనంగా ఏర్పాట్లు.!

## తరలివస్తున్న భక్తులు - విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న వేంపాడు



**(నక్కపల్లి, .ప్రభాతవార్త)**
125 ఏళ్ళ చరిత్ర కలిగిన మండలంలోని వేంపాడు నూకాలమ్మ జాతర శుక్రవారం నిర్వహించేందుకు ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు ఘనంగా ఏర్పాట్లు చేశారు. వేంపాడు నూకాలమ్మకు ఘనచరిత్ర ఉంది. ఈ జాతర మోటార్ వాహనదారులు ఇలవేల్పుగా భావించే ఈ జాతరను కొత్త అమావాస్య రోజుల్లో ఉగాదికి ముందు రోజు నిర్వహిస్తారు. ఈ జాతరకు వేంపాడు గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నవారంతా దేశంలో నలుమూలలా స్థిరపడిన వారు ఈ పండుగ నాటికి ఇక్కడకు చేరుకుంటారు. ఈ గ్రామానికి ఇదే పెద్దపండుగ శుక్రవారం తెల్లవారుఝాము నుంచే వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించు కుంటారు. ఆలయ కమిటీ, ధర్మకర్త, మోటారు వాహనదారుల సంఘం పోలీసు వారి జారీ చేసిన నిబంధనలను పాటిస్తూ, భక్తులకు దర్శించుకునే అమ్మవారిని భాగ్యం కల్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది అమ్మవారిని ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా జాతీయ రహదారి వద్ద కన్నుల వైభవంగా నిర్మించిన ముఖద్వారం భక్తులను ఆకట్టుకుంటుంది. ఇదేకాకుండా అమ్మవారి ఆలయం వద్ద అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. దేశ నలుమూలల నుంచి ఇప్పటికే వందలాదిమంది ఈ జాతరలో పాల్గొనేందుకు భక్తులు, గ్రామస్థులు కుటుంబాలుతో సైతం పండుగకు చేరుకున్నారు. ప్రతీ ఒక్క భక్తుడు క్యూలైన్ పాటించి దర్శనాలకు సహకరించాలని ధర్మకర్త, ఆలయ కమిటీ గ్రామపెద్దలు సూచించారు. జాతర సందర్భంగా భారీ విద్యుత్ అలంకరణలు భక్తులను

తరువాయి 6లో..

# విద్యార్థులు నిరంతరం తమ లక్ష సాధన కోసం కృషి చేయాలి

## పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్

**అనకాపల్లి, మార్చి 27, ప్రభాత వార్త :**
విద్యార్థులు నిరంతరం తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని పైడా విద్యా సంస్థలు అధినేత పైడా కృష్ణ ప్రసాద్ అన్నారు. పైడా కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ఏయూ రెక్టర్ ఎన్ కిషోర్ బాబు తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు అన్ని అంశాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, గురువులను నిరంతరం ఆరాధించాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపు మెరుగ్గా వెలు న్నారని అదే విధంగా విద్యార్థులు సైతం అవలంబించాలన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సరోజ్ అధ్యక్షత వహించారు. తదుపరి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. డ్రగ్స్ కు వ్యతిరేకంగా చేసిన నృత్యం అలరించింది. తదుపరి ఉత్తమ విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్ లు అందజేశారు.



## టెర్రరిస్టుల దాడులపై అవగాహన కలిగి

# అప్రమత్తంగా ఉండాలి

## ఆక్టోపస్ సేవలపై సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్



**విశాఖపట్టణం, మార్చి 27, ప్రభాత వార్త :**
అనుకోని రీతిలో జరిగే టెర్రరిస్టుల దాడులపై అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉంటూ ఎదుర్కోవాలని జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల వద్ద తగిన సన్నద్ధత ఏర్పాట్లు చేసుకోవాలని, భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు లేదా టెర్రరిస్టుల నుంచి జరిగే ప్రమాదాల విషయంలో అందరినీ అలర్ట్ చేసే విధంగా అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యతకత ఉందన్నారు. ఆక్టోపస్ సేవలపై సమీక్షలో భాగంగా గురువారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఆక్టోపస్ రాష్ట్ర ఆపరేషన్ అధికారి, డీఎస్పీ జగ్గునాయుడు, ఇన్ ఛార్జి అధికారి, డీఎస్పీ మధుసూధనరావులు

తరువాయి 6లో..

# లూలూ గ్రూప్‌నకు తిరిగి భూ కేటాయింపు..

## ప్రభుత్వం కీలక నిర్ణయం

**విశాఖపట్నం, మార్చి 27, ప్రభాత వార్త :**
చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం హార్బర్ పార్క్ సమీపంలో లూలూ గ్రూప్‌నకు గతంలో కేటాయించిన 13.83 ఏకరాలను తిరిగి ఆ గ్రూప్‌నకు కేటాయించింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. విశాఖపట్నంలో లూలూ గ్రూప్ నిర్మించనున్న షాపింగ్ మాల్, హైపర్ మార్కెట్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టం చేసింది. అలాగే ఏపీఐఐసీ ద్వారా లూలూ గ్రూప్‌నకు విశాఖలో భూకేటాయింపులు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అదే విధంగా విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో ఉన్న 13.43 ఎకరాలను ఏపీఐఐసీకి బదలాయించాలని వీఎంఆర్డీఏను ప్రభుత్వం ఆదేశించింది. విశాఖపట్నం నగరంలో లూలూ గ్రూప్ సంస్థ అంతర్జాతీయ స్థాయి మాల్ నిర్మాణం, పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదించినట్టు పరిశ్రమల శాఖ ఇప్పటికే వెల్లడించింది. 2017లో విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు లూలూ గ్రూప్ ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే 2023లో లూలూ గ్రూప్‌నకు గత ప్రభుత్వం చేసిన భూకేటాయింపులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన విషయం విదితమే. ప్రస్తుతం మళ్లీ షాపింగ్ మాల్‌తోపాటు హైపర్ మార్కెట్‌ల నిర్మాణం చేసేందుకు లూలూ గ్రూప్ ముందుకు వచ్చింది. ఈ ప్రతిపాదనలను పరిశీలించి




తరువాయి 6లో..

## ఘనంగా శ్రీ నూకంబిక అమ్మవారి పండుగ మహోత్సవం



గాజువాక,మార్చి 27,ప్రభాతవార్త : జీవీఎంసీ 45వ వార్డు ఎ కె సి కాలనీ లో వెంచేసిన గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నూకంబిక అమ్మవారి తొలిరోజు మహోత్సవం అత్యంత ఘనంగా గురువారం ప్రారంభం అయ్యింది. మూడు రోజులు పాటు జరగనున్న ఈ మహోత్సవం వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ మహోత్సవం సందర్భంగా తెల్లవారి జాము నుంచే అమ్మవారికి పంచామృతాభిషేకాలు,కుంకుమ పూజలు,ప్రత్యేక పూజలు ఆలయ అర్చకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఉగాది ముందు రోజు కొత్త అమావాస్య రోజున అమ్మవారి మహోత్సవం మూడు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని,భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు. శనివారం అనుపు ఉత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అమ్మ కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు,భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ విశాఖ జిల్లా 25వ మహాసభను జయప్రదం చేయండి




విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త

మే 10,11 తేదీలలో విశాఖలో నిర్వహించే సిపిఐ విశాఖ జిల్లా మహాసభను జయప్రదం చెయ్యాలని పార్టీ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు విజ్ఞప్తి చేశారు. గురువారం తగరపువలస సిపిఐ కార్యాలయం జి ఆర్ భవనంలో జరిగిన ఏరియా మహాసభలో పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగం స్ఫూర్తికి వ్యతిరేకంగా పాలన సాగిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం విదానాలకు ఖండిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో విశాఖ నగరంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏప్రిల్ 11 వ తేదీ సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తామని పార్టీ జాతీయ కార్యదర్శి కె నారాయణ పాల్గొంటారని తెలిపారు. మూడోవ సారి మోదీ అధికారం చేపట్టిన తరువాత మతపరమైన అంశాలు ఉపయోగించి పాలన సాగిస్తూ ముస్లింలు, క్రైస్తవులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాలనలో మతం ఉపయోగించడం నేరమని రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ వాక్ఫ్ బోర్డుకు నూతన చట్టం తీసుకొని వచ్చి కలతలు సృష్టించి భయభ్రాంతులకు గురిచేయ్యటం సిపిఐ తీవ్రంగా వ్యతిరేకస్తున్నదని తెలిపారు. నాగపూర్ లో ముస్లిం లపై దాడులు చేసిన వారిని వదిలిపెట్టి దాడులకు గురైన ముస్లింల పైన తిరిగి కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. ప్రపంచంలోనే అధిక జనాభా కలిగిన మన భారతదేశంలో నిరుద్యోగం, ఆకలి చావులు కూడా అధికంగా ఉన్నాయాన్నారు. రైతులకు నష్టం చేసి కార్పొరేట్లకు ఉపయోగపడే మూడు నల్ల చట్టాలు రద్దు చెయ్యాలని నాలుగు సంవత్సరాలనుండి ఆందోళన చేస్తున్న రైతులకు చర్చలు పేరుతో వారిని పిలిచి అక్రమంగా అరెస్టులు చేసి వారి నిరసన శిభిరాలను ధ్వంసం చెయ్యడం అన్యాయం అన్నారు. ఇటువంటి అనేక ప్రజా, రైతు, కార్మికుల వ్యతిరేకంగా పాలన చేస్తూన్న కేంద్రం ప్రభుత్వం వ్యతిరేక విధానాలపై ప్రచారం చేస్తామని తెలిపారు. మన రాష్టంలో కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు ఇళ్ళు లేని నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇళ్ళు నిర్మాణానికి 5 లక్షలు ఉచితంగా మంజురు చెయ్యాలని, టిడ్కో ఇళుౄకు అన్ని వసతులు కల్పించి ఎంపిక చేసిన లబ్దిదారులకు అందజేయ్యాలని డిమాండ్ చేశారు. అనంతరం బీమిలి ఏరియా కార్యదర్శిగా కానూరి రాంబాబు, సహాయ కార్యదర్శిగా మోర అప్పలరాజులను, సమితి సభ్యులుగా ఎరుసు అప్పలనరసయ్య, నూలు ఆదినారాయణ, అల్లం గోవింద్, పల్లా లక్ష్మణరావు, మాదబత్తుల రామారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ కౌన్సిలర్ సిపిఐ నాయకురాలు మావూరి సన్యాసమ్మ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిపిఐ నాయకులు కొండపు ఈశ్వరరావు, చిల్ల రాంపైడి, అప్పలసూరి తదితరులతో పాటు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## యాదవులకే మేయర్ పదవి ఇవ్వాలి!

విశాఖపట్నం. మార్చి 27 ప్రభాతవార్త




విశాఖలోని మేయర్ ను మార్చొద్దని, తప్పని పరిస్థితుల్లో మార్చాల్సి వస్తే యాదవులకే మళ్లీ ఆ మేయర్ పదవినివ్వాలని డిమాండ్ చేస్తూ యాదవ ఐక్య వేదిక గురువారం నిరసన చేపట్టింది. వేదిక ఆధ్వర్యంలో గురువారం జీవీఎంసీ గాంధీ విగ్రహం ఎదుట యాదవ సంఘాల నేతలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక జాతీయ కన్వీనర్ ఆల్సి అప్పల నారాయణ మాట్లాడుతూ నగరంలో అత్యధిక జనాభా ఉన్న యాదవులకు జీవీఎంసీలో అన్యాయం చేస్తే సహించేది లేదని, మేయర్ ను మార్చడానికి కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. జీవీఎంసీలో 22మంది యాదవ సామాజికవర్గ కార్పొరేటర్లున్నారని, మేయర్ ను మార్చాల్సి వస్తే కూటమిలోని యాదవ కార్పొరేటర్లకే ఆ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే యాదవులను బీసీ-డీ నుంచి బీసీ-బీకి మార్చాలని కోరారు. యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పదవుల్లో విశాఖ పార్లమెంట్ పరిధిలోని ఏ ఒక్క యాదవ నేతనూ పరిగణనలోకి తీసుకోలేదని విమర్శించారు. జిల్లా యాదవ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు యడ్ల వేణుగోపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం యాదవ సంఘానికి ఎండాడలో ఇచ్చిన 50 సెంట్ల భూమిలో యాదవ భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. యాదవ సంఘం నేత పిన్నింటి ఆదిమూర్తి మాట్లాడుతూ మేయర్ ను మారిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సుమారు రెండు గంటల పాటు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సంఘం నేతలు కోడిబోయిన బాబ్జీ, నక్క సాంబశివ రావు, నక్క కిరణ్, ముగడ రమేష్, చట్టి నర్సింగరావు, బొట్ట నాగ తదితరులు పాల్గొన్నారు.

## మద్దిగ్రామంలో ఘనంగా సత్తెమ్మతల్లి ఉత్సవం..




పద్మనాభం, మార్చి 27, ప్రభాతవార్త : మండలంలో మద్దిగ్రామంలో కొలువుదీరిన సత్తెమ్మతల్లి అమ్మవారి ఉత్సవంను గురువారం ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో కంటుబోతు వారి కుటంబాల వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో పాటు గ్రామ ప్రజలు కూడా అమ్మవారి దర్శినానికి ఉదయం నుండి బారుల తీరారు. పసుపు కుంకుమలు, చీరలతో అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అయితే పూర్వం నుండి వస్తున్న ఆనవాయితీ ప్రకారం కంటుబోతువారు తమ ఆడపిల్లలకు ప్రత్యేకంగా చీరలు అందజేశారు. అనంతరం సుమారు నాలుగువేల మందికి అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు, నాయకులు బి.సత్యనారాయణ, బి.శ్రీను, కె.సత్యనారాయణ అముజూరి అప్పారావు, అప్పలరాజు, ప్రకాష్ పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంట వ్యాధి నిరోధక టీకాలు



గాజువాక,మార్చి 27,ప్రభాతవార్త : జీవీఎంసీ 87 వ వార్డు పరిధిలో గల అగనంపూడి పశు వుల ఆసుపత్రి పశు వైద్యాధికారి డాక్టర్ లావణ్య ఆధ్వర్యంలో గురువారం పశువులకు గాలి కుంట వ్యాధి నిరోధిక టీకాలు వేయడం జరిగింది . ఈ టీకాలు ఈనెల ఒకటో తారీకు నుండి ఈ నెల 31 వరకు స్పెషల్ డ్రైవ్ గా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. కాలనీలోని పలు గ్రామాల్లో ఉన్న పశువులు, ఆవులు, గేదెలకు టీకాలు వేయడం జరిగినదని తెలిపారు. పశువులు ఆరోగ్యంపట్ల యజమానులు అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో వైద్యంఅందించి పశువులనురోగాలబారిన పడకుండా రక్షించుకోవాలని డాక్టర్ లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ పాముల అప్పలరాజు, సిబ్బంది పాడి రైతులు పాల్గొనడం జరిగింది.

## పారిశుద్ధ్య కార్మికులకు క్రీడా పోటీలు



గాజువాక,మార్చి 27,ప్రభాతవార్త : జీవీఎంసీ 64,65 వార్డుల పారిశుద్ధ్యం కార్మికులకు మ్యూజిక్ చైర్స్, లెమన్ అండ్ స్ఫూన్, పాటలు,తదితర క్రీడా పోటీలను వికాస నగర్ స్టేడియం ఎదుట గురువారం నిర్వహించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు, కామ్రేడ్, స్వర్గీయ గొల్లపల్లి సుబ్బారావు వర్ధంతి సభ సందర్భంగా జి వి ఎం సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు షీలా నగర్ లోని సుబ్బారావు నివాసం వద్ద ఏప్రిల్ 1వ తేది న అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఎం రాంబాబు, గొలగాని అప్పారావు, బంగారు నాయుడు, అప్పలరాజు, నక్క నాగరాజు, మీనాక్షి కుమారి, ఆనంద్ ప్రసాద్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29,30 తేదీలలో పొట్నూరు నూకాలమ్మ అమ్మవారు ఉత్సవాలు






పద్మనాభం, మార్చి 27, ప్రభాతవార్త : మండలంలో పొట్నూరు గ్రామ ప్రారంభంలో రెడ్డిపల్లి వద్ద నూకాంబిక చెరువు సమీపంలో కొలువు దీరిన నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలు ఈనెల 29,30 వ తేదీలలో నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు చెప్పారు. ఈ మేరకు అమ్మవారి ఆలయానికి సున్నాలు,రంగులు వేసి సిద్ధం చేసారు. 29 వతేదీన సాయంత్రం గ్రామంలో మూడు రథాలు బయలుదేరి ఆలయానికి చేరుకొని ప్రదక్షిణలు చేస్తాయని అన్నారు. అలాగే 30 వతేదీన ఆలయ ప్రాంగణంలో తీర్థము జరుగుతుందని అన్నారు.

## మునగపాక పల్లపు కాలువలో అగ్ని ప్రమాదం

### సంఘటనా స్థలాన్ని సందర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

యలమంచిలి, మార్చి 27, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, మునగపాక గ్రామం వడ్రాపల్లి వెళ్లే దారిలో ఉన్న పల్లపు కాలువ వద్ద తెల్లవారుజామున అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పాకలు పూర్తిగా దగ్ధమవడంతో ఆస్తి, జంతువుల నష్టం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, రైతులను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను విచారించారు. రైతుల కథనం ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు తెల్లవారుజామున గడ్డి కుప్పలకు, పాకలకు నిప్పంటించారని తెలుస్తోంది. సంఘటనా స్థలం నుండే మునగపాక ఎస్ఐ ప్రసాద్ రావు దృష్టికి ఈ ఘటనను తీసుకెళ్లిన కర్రి సాయికృష్ణ, విచారణలో గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారని తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, మునగపాక ఎమ్మార్వోని ఫోన్ ద్వారా సంప్రదించి, జరిగిన ఘటనను వివరించి, సంఘటనా స్థలాన్ని సందర్శించి, రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు



విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు 35 రోజులకుగాను రూ.23,33,349 అక్షరాల 23లక్షల 33 వేల 349రూపాయలు మాత్రం వచ్చిందని, వెండి-456గ్రాములు 600 మిల్లీ గ్రాములు, యుఎస్ఏ డాలర్స్-161, ఇంగ్లాండ్ పౌండ్స్-20, యుఎఈ ధీరమ్స్ -10, 111 రూపాయలు చెక్ రూపములో వచ్చినట్లు ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి కె.శిరీష్ అండ్ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అయినా టి.ఆర్.చోళన్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపునకు శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులుగా ఎం.శ్రీధర్ వచ్చారు. దేవాలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి, డిఎస్.ప్రసాద్ భక్తులు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పారదర్శక విధానాలకు పాతర

### కారుచౌకగా "లులూ"కు అత్యంత ఖరీదైన భూమి

### బొత్స సత్యనారాయణ ధ్వజం

విశాఖపట్నం మార్చి 27 ప్రభాతవార్త



బీచ్‌కు సమీపంలో దాదాపు రూ.2000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా లలూ మాల్‌కు దారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తోందని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇచ్చే సందర్భంలో పాటించాల్సిన నిబంధనలకు పాతర వేస్తూ, ఏకంగా 99 ఏళ్ళకు లీజుకు ఇచ్చేందుకు సిద్ధపడటం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా ఏకంగా రూ.170 కోట్ల విలువైన రాయితీలను కూడా సదరు సంస్థకు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం తెగబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం విశాఖపట్నంలోని అత్యంత విలువైన సుమారు పదమూడు ఎకరాల భూమిని లులూ మాల్ కు ఇవ్వాలని నిర్ణయించింది. ఆ సంస్థకు ఏడాదికి ఎకరానికి రూ.50 లక్షలకు లీజుకు ఇవ్వాలని నిర్ణయించింది అని చెప్పారు. ఈ భూమిలో లులూ సంస్థ సినిమా హాళ్లు, రెస్టారెంట్లు, కన్వెన్షన్ సెంటర్, ఇతర వాణిజ్య సముదాయాలను నిర్మిస్తుంది అని. వాణిజ్య సముదాయాల నిర్మాణాలకు బీచ్ పక్కన ఉన్న భూమి ఎకరా వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తిని ఒక ప్రైవేటు సంస్థకు ఎలా దారాదత్తం చేస్తారో చెప్పాలి పని ఆయన ప్రశ్నించారు. దీనివల్ల ప్రభుత్వానికి ఎంత వస్తుందీ అని చూస్తూ నామమాత్రంగానే ఆదాయం లభిస్తుంది. ఇదేనా చంద్రబాబు చెబుతున్న సంపదసృష్టి అని ప్రశ్నించారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తిని దీర్ఘకాలానికి ఎటువంటి పాదర్శక విధానాలను అవలంభించకుండా కట్టబెట్టడం సమంజసమా? ప్రభుత్వానికి తన వద్ద ఉన్న భూమి నుంచి ఆదాయాన్ని పొందాలంటే, దానికి నిర్ధిష్టమైన విధానాన్ని అలంభించాలి అని అన్నారు. గతంలో తమకు లులూతో ఉన్న సంబంధాలతో నామమాత్రపు రేట్లకే లీజుకు ఇవ్వడం వెనుక మతలబు ఏమిటీ? సినిమాహాళ్ళు, రెస్టారెంట్లు కట్టాలి అనుకుంటే ఎక్కడైనా నిర్మించవచ్చు. అహ్లాదం, ఆనందం కోసం ప్రజలు కాస్త దూరమైనా వెడతారు అని తెలిపారు. ఏదైనా ఒక కొత్త ప్రాజెక్ట్ తీసుకువస్తున్నారంటే దానిపైనా ఆలోచించవచ్చు అని. వాణిజ్య సముదాయాల కోసం వేల కోట్ల రూపాయల విలువైన భూములను ఎలా కేటాయిస్తారు? స్టాంప్ ద్యూటీ, మిగిలిన ఇతర పన్నులు దాదాపు రూ.170 కోట్ల వరకు మినహాయింపులు కల్పిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో రాయితీలు ఇచ్చే బదులు ఆ సొమ్ముతో ప్రభుత్వమే వాణిజ్య సముదాయాలను నిర్మించుకోవచ్చు. ప్రభుత్వ నిర్ణయాన్ని వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది తెలియజేశారు. ఈ భూమి ద్వారా ఆదాయం పొందాలని భావిస్తే, పబ్లిక్ డొమైన్‌లో పెట్టి, వివిధ సంస్థలను ఆహ్వానించాలి అని సూచించారు. లేకపోతే దీనిలో లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయని అనుమానించాల్సి వస్తుంది అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరిగిన స్థానిక ఉప ఎన్నికల్లో మరోసారి కూటమి ప్రభుత్వం అరాచకానికి పాల్పడింది అని. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం అప్రజాస్వామిక విధానాలకు పాల్పడాల్సిన అవసరం ఉందా? సాధారణంగా ప్రజాస్వామిక విధానాలకు అనుగుణంగా, చట్టప్రకారం ఎన్నికలు జరుగుతుంటాయి. ప్రజాతీర్పునకు అనుగుణంగా పదవులు దక్కుతుంటాయి. కానీ కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలు, దుర్మార్గాలు, బెదిరింపులతో స్థానిక ఉప ఎన్నికల్లో పదవులను చేజిక్కించుకునేందుకు ప్రయత్నించడం దారుణం. రాష్ట్రంలో శాంతిభద్రతలను కూడా ఫణంగా పెట్టి, ఉప ఎన్నికల్లో పదవులను పొందేందుకు ప్రయత్నించడం హేయం. పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగించుకుని ఇటువంటి దౌర్జన్యాలకు ప్రభుత్వమే ప్రయత్నించడం ఎటువంటి సంకేతాలను ఇస్తున్నట్లు? వ్యవస్థలను కుప్పకూల్చి మరో బీహార్‌గా ఈ రాష్ట్రాన్ని మార్చేందుకు కుట్ర చేస్తున్నారు. దీనిని వైయస్ఆర్‌సీపీ పూర్తిగా ఖండిస్తోంది. ఎన్నికలకు వెడుతున్న వారిని అడ్డుకోవడం, వారిపై దౌర్జన్యం చేయడం, వాయిదాలు వేయడం, పోలీసులను ప్రేక్షకపాత్రకే పరిమితం చేయడం ఎటువంటి ప్రజాస్వామిక విధానం యాదవ సామాజికవర్గంకు చెందిన ఒక బీసీ మహిళకు వైయస్ఆర్‌సీపీ విశాఖ నగర మేయర్‌గా అవకాశం కల్పించింది. నాలుగేళ్ళ పాటు ఆమె మేయర్‌గా కొనసాగారు. ఈ చివరి ఏడాదిని కుట్రలు కుతంత్రాలతో తెలుగుదేశం పార్టీ ఆమెను పదవి నుంచి దింపేందుకు ప్రయత్నించడం దారుణం. దీనిని బీసీ సామాజికవర్గాలు సహించవు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పాండ్రంగిలో భూముల రీసర్వేకు రైతులు సహకరించాలి



పద్మనాభం, మార్చి 27, ప్రభాతవార్త: మండలంలో పాండ్రంగి గ్రామంలో త్వరలో చేపట్టనున్న భూముల రీసర్వేకు గ్రామ రైతులు సహకరించి విజయవంతం చేయాలని తహాశీల్దారు కె.ఆనందరావు కోరారు. ఈ రీసర్వేపై గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో సుమారు మూడు వేల రెండు వందల నలబై ఎకరాల భూమి సర్వేను రెవిన్యూ అధికారులు చేపడతారని అన్నారు. సుమారు వంద సంవత్సరాల తరువాత జరగనున్న భూముల సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లి మహేష్, ఆర్.ఐ.శ్యామల, నాయకులు కొసర అప్పలనాయుడు, రైతులు పాల్గొన్నారు.

## దివిస్ ఆధ్వర్యంలో మత్స్యకార యువకులకు వ్యాయామ పరికరాలు అందజేత



భీమునిపట్నం మార్చి 27 ప్రభాతవార్త

భీమిలి మండలం చిప్పాడ దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ వారు గురువారం భీమిలి మత్స్యకార యువతకు సుమారుగా మూడు లక్షల విలువగల వ్యాయామ పరికరాలను దివిస్ జీఎం ఎంఎస్ఎన్ రావు భీమిలి మత్స్యకార నాయకులు గంటా నూకరాజు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దివిస్ జీఎం ఎంఎస్ఎన్ రావు మాట్లాడుతూ మత్స్యకార యువకులు దినసరి పనులతో పాటు ఒక గంట వ్యాయామం చేయడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. మత్స్యకారులకు దివిస్ పరంగా తమ వంతు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామని భవిష్యత్తులో కూడా చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకుడు గంటా.నూకరాజు మాట్లాడుతూ దివీస్ వారిని అడిగిన వెంటనే మంచి నాణ్యతతో కూడిన వ్యాయామ పరికరాలను అందజేసిన దివిస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భవిష్యత్తులో కూడా దివిస్ సహాయ సహకారాలు మా మత్స్యకారులపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు కె.నాగరాజు, కె.దుర్గారావు, కాశిరావు,అనిల్, శివ, శోభ రావు మరియు దివిస్ సిఎస్ఆర్ మేనేజర్ డి. సురేష్ కుమార్, ప్రతినిధి పి. శేఖర్ బాబు, మత్స్యకార యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



పద్మనాభం, మార్చి 27, ప్రభాతవార్త : మండలంలో పలు గ్రామాలలో రైతులు రబీసీజనులో సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలు ప్రస్తుతం పంటదశకు చేరుకున్నాయి. దీంతో ఈ పంటల కోతలు మొదలయ్యాయి. అయితే సకాలంలో ఈ పంటలకు సంబందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు అధికారులను, పాలకులను కోరుతున్నారు. గత సంవత్సరం డిసెంబరులో కురిసిన వర్షాల వల్ల చెరువులలో నీరు చేరడంతో రైతులు అనూహ్యంగా వరి పంటను వేసారు. సుమారు ఆరు వందల నుండి ఏడు వందల ఎకరాలలో వరిపంటను సాగుచేసారు. ఈ కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోతే దళారీ వ్యాపారుల బారిన పడి నష్టపోవాల్సి వస్తుందని రైతులు వాపోయారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు, పాలకులు స్పందించి వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరలో ఏర్పాటు చేయాలని రైతులు చేతులెత్తి వేడుకుంటున్నారు.



## హోమ్ మంత్రిని కలిసిన 'రాజన్ రాజు'



(నక్కపల్లి, ప్రభాతవార్త )


రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మర్యాదపూర్వకంగా బ్లూ వాటర్ నిర్వాహకులు దాట్ల రాజన్ రాజు (చంటి రాజు) క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఎస్. రాయవరం మండలం గుర్రాజుపేట గ్రామానికి సంబంధించిన పలు విషయాలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆమె గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు.

## టైలరింగ్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**అనకాపల్లి, మార్చి 27, ప్రభాత వార్త :**

అనకాపల్లి జిల్లా మాకవరపాలెం లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (నెక్ ) శిక్షణ కేంద్రంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (నెక్ ) మరియు రాష్ట్ర నైపుణ్యాభివృధి సంస్థ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులములకు చెందిన మహిళలకు టైలరింగ్ కోర్సులో స్వల్ప కాలిక నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అనకాపల్లి జిల్లా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (నెక్ ) సహాయ సంచాలకులు ఎస్ వి ఎస్ ఎస్ రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి, 18 నుంచి 44 ఏళ్ల లోపు వయసు ఉన్న మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. అభ్యర్థులు అనకాపల్లి జిల్లాకు చెందినవారై ఉండాలని, శిక్షణ నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో ఏప్రిల్ 2025 మొదటి వారములో ప్రారంభించడం జరుగుతుందని శిక్షణా అనంతరం కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్ తో పాటు సంబంధిత రంగంలో ఉపాధి కల్పించడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు

## ఎంఎస్ఎస్ గ్రామ అధ్యక్షులు గరికిన రాజేష్



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మత్స్యకార సంక్షేమ సంఘం గ్రామ శాఖ కమిటీ లో భాగము మండలం లోని చిన్న తీన్మార్ల గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది ఆంజనేయ స్వామి గుడి వద్ద రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి మహేష్ చేతుల మీదగాగ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. చిన్న తీనార్ల గ్రామ అధ్యక్షులుగా గరికిన రాజేష్. ఉపాధ్యక్షులు కందాల భూలోకరావు. ప్రధాన కార్యదర్శి కంబాల కొర్లయ్య. ప్రచార కార్యదర్శి గరికిన రాజు. కోశాధికారి సిరిపిల్లి రాజు. కార్యదర్శి సిరిపిల్లి బలరాం. కార్యవర్గ సభ్యులు సిరిపిల్లి జగ్గా. విద్య కమిటీ సభ్యులు కందాల తాతాజీ. భజన కమిటీ సభ్యులు పిక్కి మహేష్. వైద్య కమిటీ సభ్యులు కందాల ఆనంద్. గ్రంథాలయం కమిటీ సభ్యులు కందాల అప్పలరాజు. క్రీడలు కమిటీ సభ్యులు. సిరిపిల్లి రాజు. స్వయం ఉపాధి సభ్యులు గరికిన శ్రీను. 13 మందితో కమిటీ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో మత్స్యకార నాయకులు వాసుపల్లి శివ. కారే ధర రాజు. పాల్గొన్నారు.

## సబ్బవరం మండల పరిషత్ వైస్ ఎంపీపీ2గా మామిడి లక్ష్మి ఏకగ్రీవంగా ఎంపిక



**సబ్బవరం మార్చి 27 ప్రభాతవార్త:**



సబ్బవరం మండలం లోప్రశాంతమైన వాతావరణంలో సబ్బవరం మండల పరిషత్ వైస్ ఎంపీపీ2 ఎన్నికలు జరిగాయి. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు జరిగిన ఈ ఎన్నికలను ఎన్నికల అధికారి కే రామమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. అయితే గతంలో వైస్ ఎంపీపీ టూ గా అంతకాపల్లి ఎంపీటీసీ సభ్యుడు చొక్కాకులు గోవింద గత ఏడాది ఫిబ్రవరి 22న రాజీనామా చేయగా ,ఈ ఎన్నికలు అనివార్యమైంది. మండలంలో మొత్తం 19 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా గురువారం జరిగిన ఈ ఎన్నికల్లో 11 మంది సభ్యులు మాత్రమే పాల్గొని చేతులెత్తి ఏకగ్రీవంగా నారపాడు ఎంపీటీసీ సభ్యురాలు మామిడి లక్ష్మిని ఎంపీపీ2 అభ్యర్థిగా ఎన్నుకున్నారు. ముందుగా సబ్బవరం 2ఎంపిటిసి సభ్యుడు బైలపూడి దేవుడి బాబు మామిడి లక్ష్మి పేరు ప్రతిపాదించగా గొటివాడ ఎంపీటీసీ సభ్యురాలు బోండా శేష కుమారి ఆమోదం పలకడంతో ఈ ఎన్నిక ప్రశాంతంగా కరమైన వాతావరణంలో ముగిసింది. ఈ ఎన్నికల అనంతరం ఇక్కడకు విచ్చేసిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఈ ఎన్నికల్లో విజయ సాధించిన మామిడి లక్ష్మి తో పాటు 11 మంది ఎంపీటీసీ సభ్యులను అభినందించారు. కలిసికట్టుగా సబ్బవరం మండలాన్ని అభివృద్ధి పరచుకోవడానికి సహకరించాలని ఆయన కోరారు. ఆ తర్వాత దుస్సాలువాతో సభ్యులను సత్కరించారు. ఈ ఎన్నికలలో ఎంపీడీవో పి పద్మజ ,ఏవో శివ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోహన రావుకు సబ్ ఇన్‌స్పెక్టర్ పదోన్నతి

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సత్కారం



**అనకాపల్లి, మార్చి 27, ప్రభాత వార్త :**

అనకాపల్లి జిల్లాలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ విశేష సేవలందించిన డి.ఆర్.మోహన రావు కు సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి లభించింది. రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి ప్రమోషన్ మంజూరు చేయగా, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తన కార్యాలయంలో ప్రత్యేకంగా సత్కరించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మరియు అనకాపల్లి జిల్లా పరిధిలో వివిధ హెూదాల్లో అనుభవం సంపాదించి, నిబద్ధతతో విధులు నిర్వహించిన మోహన రావు ను జిల్లా ఎస్పీ అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్సై వెంకన్న తదితర పోలీసు అధికారులు, సహెూద్యోగులు పాల్గొని మోహన రావు కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు



(నక్కపల్లి, మార్చి 27, ప్రభాతవార్త)

సమాజంలో ఏ ఒక్కరు బాల్య వివాహాలను ప్రోత్స హించవద్దని, ప్రోత్సహిస్తే నేరమని, ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని ఆ నివారణ కమిటీ నిర్వా హకులు లోవరాజు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రాజయ్యపేట చందనాడ జానకయ్య పేట ఉద్దండ పురం గ్రామంలో చైల్డ్ మ్యారేజ్ ఫౌండేషన్ పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ ఏ వయసుల్లో వివాహాలు చేయాలి అనేది పూర్తిస్థాయిలో తెలియ జేశారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఏ ఒక్కరు బాల్య వివాహాలు జరిపించిన తక్షణమే ఎవరి దృష్టికి వచ్చిన 1098, 112 నెంబర్లకు తెలియజేయాలని వివరించారు, మహిళా పోలీసులు, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్త, మహిళా సమైక్య సభ్యురాలు తదితరులు ఉన్నారు.

## పైడివాడ అగ్రహారం ఉపసర్పంచ్‌గా మడక సరోజిని ఏకగ్రీవంగా ఎన్నిక.



**సబ్బవరం మార్చి 27 ప్రభాతవార్త:**

మండలం లో పైడివాడ పంచాయతీలో ఉప సర్పంచ్ కి గురువారం ఎన్నిక నిర్వహించగా ,ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా నర్సీపట్నం డివిజనల్ ఎ. ఓ, ఏ.వి నాగలక్ష్మి వ్యవహరించారు , ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డాది అప్పలరాజు, సెక్రటరీ షేక్ ఫాతిమాభి,రాపర్తి ముత్యాల నాయుడు, అక్కిరెడ్డిఅప్పారావు(నేస్తాలు) రాపర్తి సంతోష్, మధుపాద పోలినాయుడు, గనిరెడ్డి రామకృష్ణ, అయినం శ్రీనివాసరావు,చిట్టిబోయిన భవాని, గొంతిన జగదీష్, మడక సూరిబాబులు పాల్గొనగా,రాపర్తి అరుణ ముత్యాల నాయుడు మడక సరోజిని ప్రతిపాదించగా రాపర్తి నాగరాజు బలపరిచారు, మిగతా సభ్యులు ఆమోదించగా మడక సరోజిని ఏకగ్రీవంగా ఎందుకు అవ్వటం జరిగింది

## ఆ.. రహదారిలో ప్రయాణం అంటేనే నరకం..

### ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు...



( నక్కపల్లి, ప్రభాతవార్త)

పేరుకు ఉపమాక .. జంక్షన్ కానీ ఆ జంక్షన్లో దిగి ఆ రహదారిలో ప్రయాణం చేయాలన్న.. వాహనం మీద ప్రయాణం చేయాలన్న నరకమే.! జాతీయ రహదారిని అనుకుని ఉన్న ఉపమాక గ్రామానికి ,ఆ గ్రామం మీదుగా హెటిరో పరిశ్రమకి రాజయ్యపేట ,చందనాడ, ఎన్. నరసాపురం, బోయపాడు, బుచ్చిరాజుపేట గ్రామాలకు వెళ్లే రహదారి అటువంటి ఈ రహదారి జాతీయ రహదారి దిగిన వెంటనే కొద్ది దూరం వరకు ఉన్న పెద్దపెద్ద గోతులు వలన ప్రయాణికులు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఇటీవల జరిగిన ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు సందర్భంలో భక్తులు ఆ రహదారి లో వెళ్లే ప్రయాణికులు నా నా అవస్థలు పడ్డారు. ఆ గోతుల్లో అనేకమంది బైకులు అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకున్న పరిస్థితి.! తక్షణమే అధికారులు స్పందించి ఆ పెద్దపెద్ద గోతులను కప్పి భయాందోళనకు గురవుతున్న వాహనదారులు, గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. అధికారులు స్పందిస్తారో.. లేక సి ఎస్ ఆర్ ద్వారా ఆ కొద్ది దూరం హెటిరో యాజమాన్యం స్పందించి రహదారి వేస్తాదో వేచి చూడాల్సిందే.!

## భూ నిర్వాసితులతో ఎమ్మెల్యే నుందరపు సమావేశం

### టీడీఆర్లు వద్దు నగదు రూపంలోనే పరిహారం కావాలన్న నిర్వాసితులు



**అనకాపల్లి, మార్చి 27, ప్రభాత వార్త :**

అనకాపల్లి– అచ్యుతాపురం రహదారి విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోయే నిర్వాసితులతో మునగపాక జనసేన పార్టీ: కార్యాలయంలో ఎమ్మెల్యే నుందరపు విజయకుమార్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాసితులు వారి సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. ముఖ్యంగా టీడీఆర్ బాండ్లు అయితే మాకొద్దు, నగదు రూపంలోనే కావాలని, అలా అయితేనే తాము భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ ఈ రహదారి విస్తరణకు సంబంధించి నగదు చెల్లించేందుకు ప్రభుత్వం వద్ద నిధులులేవన్నారు. దీంతో వీఎంఆర్డీఏ ద్వారా భూ సేకరణ జరుగుతుందని, అందువలన నిర్వాసితులకు నగదు రూపంలో పరిహారం చెల్లించే అవకాశంలేదని తేల్చి చెప్పారు. వీఎంఆర్డీఏ ద్వారా సేకరించే భూములకు ఎక్కడైనా టీడీఆర్ ఇస్తారని తెలిపారు. దీని వలన నిర్వాసితులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. టీడీఆర్ లకు మంచి డిమాండ్ ఉందని, వీటిని రాష్ట్రంలో ఎక్కడైన అమ్ముకొనే వీలుందని, అలాగే దీనివలన నిర్వాసితులకు అమౌంట్ కూడా పెరుగుతుందన్నారు. అలాగే టీడీఆర్ ఎలా విక్రయించుకోవాలో అవగాహన కల్పించేందుకు ఒక అసోషియేషన్ ఏర్పాటు చేసుకొంటే వాటిని అమ్ముకోవచ్చన్నారు. టీడీఆర్ వలన ఎటువంటి ఇబ్బందులు ఉండవని, మీకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇప్పుడున్న పరిస్థితులను అర్థం చేసుకొని రహదారి. విస్తరణకు అందరూ సహకరించాలని, మీ సమస్యలు ఏమున్నా వాటి పరిష్కారానికి తనవంతు కృషి ఎల్లప్పుడు ఉంటుందని ఎమ్మెల్యే విజయకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిచిన ఉద్దండపురం విద్యార్థి.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)




రాష్ట్రస్థాయిలో అనంతపురం జిల్లాలో నిర్వహించిన సూపర్ కప్ 2025 ఫుట్ బాల్ పోటీల్లో గోదావరి ఎఫ్ సి చాంపియన్ గా మండలంలోని ఉద్దండపురం గ్రామానికి చెందిన తుమ్మల సాయి వెంకట నూకరాజు విజేతగా నిలిచారు. ఆ జట్టు సభ్యుల్లో ఒకడిగా సాయి వెంకట్ నూకరాజు విజయం సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, మార్చి 27, ప్రభాతవార్త :**

అనకాపల్లి జిల్లాకు చెందిన హెూంగార్డు పప్పుల లక్ష్మి, విశాఖపట్నం, కైలాసగిరి ఆర్మ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆమె భర్త పప్పుల శంకర రావు కు అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు స్వచ్ఛందంగా అందించిన ఒక రోజు డ్యూటీ అలవెన్స్ సహా ఇతర ఆర్థిక సహాయాన్ని కలిపి మొత్తం రూ.4,17,565/- నగదు చెక్కును అందజేశారు. ఈ చెక్కును అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తన కార్యాలయంలో పప్పుల శంకర రావు కు అధికారికంగా అందించారు. హెూంగార్డులు విధి నిర్వహణలో మృతి చెందిన లేదా పదవీ విరమణ పొందిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు హెూంగార్డులంతా తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను విరాళంగా అందించే మంచి ఆచారం పాటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఏవో ఏ.రామ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ టి.రమేష్ పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల శక్తిని ప్రపంచానికి చాటేలా- ఆన్‌లైన్లో డ్వాక్రా ఉత్పత్తులు ఉండాలి: పీడీ





(నక్కపల్లి, ప్రభాతవార్త)

అమెజాన్, ఫ్లిప్కార్ట్ తరహాలో ప్రత్యేక ఆన్లైన్ వేదిక ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల ఉత్పత్తుల్ని వినియోగదారులకు చేరువ చేయడంలో కీలకపాత్ర పోషించాలని ఆ శాఖ పీడి శశి దేవి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన డ్వాక్రా మహిళలు కుటీర పరిశ్రమల ద్వారా చేనేత చీరలు, వస్త్రాలు, హస్తకళ, పచ్చళ్లు, స్వీట్లు, తినుబండారాలు, సౌందర్యం, అలంకరణ, గృహాలంకరణల వంటి ఉత్పత్తులు తయారు తయారు చేసేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాన్ని యలమంచిలి క్లస్టర్ పరిధిలో ఉన్న ఎస్. రాయవరం, నక్కపల్లి, కోటవురట్ల మండల లో ఉన్న వెలుగు సిబ్బందికి ఒక్కరోజు కార్యక్రమాన్ని గురువారం ఏపీఎం కే. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నక్కపల్లిలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిడి మాట్లాడుతూ పరిశ్రమల నుంచి తయారైన వస్తువుల కంటే నాణ్యంగా ఉన్నప్పటికీ ఈ మహిళలు మార్కెట్లో పోటీపడలేని పరిస్థితులు ఉన్నాయి అన్నారు. దీని వల్ల వీరి వస్తువులకు డిమాండ్ లేక ఆదాయం కోల్పోతున్నారు. మహిళల కుటుంబాల ఆర్థికస్థితిపై ప్రతికూల ప్రభావం ఏర్పడుతుందని తెలిపారు.డ్వాక్రా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తుల్ని వినియోగదారులకు చేరువ చేసేందుకు ఆన్లైన్ మార్కెటింగ్ సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ పేరిట ఆన్లైన్ ప్లాట్ ఫాంను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని. అనకాపల్లి జిల్లాలోని డీఆర్ డీఏల ఆధ్వర్యంలో సభ్యులకు అవగాహన కల్పించి ఇప్పటికే ఉత్పత్తులను ఆన్లైన్ నమోదు చేయించామన్నారు. ఆన్లైన్లో వచ్చే ఆర్డర్ల ప్రకారం వెంటనే ప్యాక్ చేసి కొనుగోలుదారులకు అందించాలని సూచించారు.లక్ష్యానికి మించి అనకాపల్లి జిల్లాలోని డీఆర్డీఏల ఆధ్వర్యంలో ఈ నెల 8న రూ.15.46 లక్షల విలువైన 10441 వస్తువులు విక్రయించేలా లక్ష్యంగా నిర్ణయించామన్నారు. అధికారులు అంతకు మించి వస్తువులకు 24 జిల్లాల నుండి ఆర్డర్లు పొందగలిగారని చెప్పారు. తొలుత సభ్యుల ఉత్పత్తులను తోటి మహిళలు కొనుగోలు చేసేలా అలవాటు చేస్తున్నామన్నారు. ఉత్పత్తులు తయారు చేయాలనే తపన వారిలో మొదలవుతుందని ఆశిస్తున్నామన్నారు. ఆహార ఉత్పత్తులను సైతం అందుబాటులోకి తేవాలని ఆలోచన ప్రతి ఒక్కరిలో కలగాలని అందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు . అనుమతులు తీసుకునే దిశగా చర్యలు ముమ్మరం చేసామన్నారు. గ్లోబల్ మార్కెట్ పొదుపు సంఘాల మహిళల ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్ సదుపాయం వచ్చిందని డీఆర్డీఏ పీడీ డా. కె. శశి దేవి స్పష్టం చేశారు. ఆత్మనిర్భర్లో భాగంగా ఎఫ్ఎన్డీసీ ఆన్లైన్ వేదికను కేంద్ర ప్రభుత్వం ప్రమోట్ చేస్తోందన్నారు. వస్తువుల విలువ పెరగడంతో ఉత్పత్తిదారులకు మేలు జరుగుతుందని, ఫ్లిప్కార్ట్, అమెజాన్ వంటి వేదికలకు దీటుగా వీటి ఏర్పాటు శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సెంచూరియన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనిల్ కుమార్ ప్రసాద్ డిపిఎం సత్యవేణి తో పాటు పలువురు ఉన్నారు.

## మాడుగుల ఉప సర్పంచ్ ఏకగ్రీవం



**వి.మాడుగుల, మార్చి 27, ప్రభాత వార్త :**

మాడుగుల ఉపసర్పంచ్ ఏకగ్రీవమైంది. మాడుగుల గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా కొనసాగిన శ్రీనాథు శ్రీనివాస్ గత ఏడాది ఉప సర్పంచ్ పదవికి రాజీనామా చేయడంతో ఉప సర్పంచ్ ఎన్నికలు నోటిఫికేషన్ ఇచ్చారు. ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులు మేరకు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించగా. మాడుగుల 16వ వార్డు నెంబర్ గా వైయస్ఆర్సీపీ తరఫున గెలిచిన జవ్వాది వరహాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాడుగులలో 15 మంది వార్డు సభ్యులు అంతా కలసి జవ్వాది వరహాలు పేరును ఏకగ్రీవంగా ప్రతిపాదించడంతో ఎన్నికల అధికారి జి.రమణి ఉప సర్పంచ్ గా జవ్వది వరహాలకు నియామక పత్రాన్ని సర్పంచ్ కళావతి, పంచాయతీ సెక్రెటరీ మూర్తి బాబు సమక్షంలో అందించారు. తనను ప్రతిపాదించిన వార్డు సభ్యులందరికీ ఉప సర్పంచ్ గా ఎన్నికైన జవ్వది వరహాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆప్కో చేనేత వస్త్రాలపై ప్రత్యేక ఆఫర్లు

**అనకాపల్లి, మార్చి 27, ప్రభాత వార్త :**

ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సరి కొత్త వస్త్రాలపై 30% డిస్కౌంట్ మరియు ఎంపిక చేసిన చేనేత వస్త్రాలపై 45% డిస్కౌంట్ ను ఇస్తున్నట్లు ఆప్కో విజయనగరం మండల వాణిజ్య అధికారి బి.హరి ప్రసాద రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు అనకాపల్లి జిల్లాలోని అన్ని ఆప్కో విక్రయ శాలలలో అనగా అనకాపల్లి, ఎలమంచిలి మరియు నర్సీపట్నం పట్టణాల లో గల ఆప్కో విక్రయ శాలలలో పై ఆఫర్ లు ఇస్తున్నట్లు అయన తెలిపారు. కావున జిల్లా ప్రజ లందరూ ఆప్కో విక్రయ శాలలు సందర్శించి తమకు కావలసిన రాజమండ్రి, బందరు, వెంకటగిరి, మాధవరం, చీరాల, ఉప్పాడ చీరలు, షర్టింగ్, దోవతులు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్, రెడీమేడ్ షార్ట్స్ మరియు డ్రెస్ మెటీరియల్స్ మొదలగు చేనేత వస్త్రాలు కొనుగోలుచేసి చేనేత వస్త్ర పరిశ్రమను ప్రోత్సహించి చేనేత కార్మికులను ఆదరించాలని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

## సిడిపిఓ నీలిమ



**డుంబ్రిగుడ, రూరల్,మార్చి27ప్రభాత వార్త:**
మండలంలోని ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐసిడిఎస్ సిడిపిఓ నీలిమ అన్నారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తూటంగి పంచాయతీ బుడ్డింగ్ గ్రామంలో ఆయా పోస్టు, పోతంగి పంచాయతీ డుంబ్రిగూడ గ్రామంలో ఆయా పోస్టు, కుర్రాయి పంచాయతీ జాకర వలస గ్రామంలో ఆయా పోస్టు, సాగర పంచాయతీ సాగర గ్రామంలో ఆయా పోస్టు ఖాళీగా ఉన్నట్లు ఆమె అన్నారు. అదే గ్రామానికి చెందిన వారు ఉండి 21 సంవత్సరాలు నుంచి 35 సంవత్సరాలు లోపు వయసు కలిగి ఉండాలని ఆమె తెలిపారు. పూర్తి వివరాల కోసం డుంబ్రిగుడ ఐసిడిఎస్ కార్యాలయం సంప్రదించాలని కోరారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణీ...



**ఎటపాక: మార్చి 27 ( ప్రభాత వార్త):**
రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పిలుపు మేరకు ఎటపాక గ్రామం లో సమావేశం ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బూత్ ఇన్చార్జిల ,ముఖ్య నాయకులకు సభ్యత్వ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. రంపచోడవరం నియోజకవర్గం లో ఎటపాక మండలం 5405 సభ్యత్వ ల తో రెండో స్థానంలో నిలిచిందని సభాముఖంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, జిల్లా నాయకులు కిలారీ వెంకటేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు , జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల.శ్రీకాంత్ పాటి సంపత్ కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షుడు నలజాల మధు, ఐటీడీపీ మండల చాంపియన్ బాచినేని శ్రీకాంత్, బాచినేని మల్లేశ్వరరావు , దుద్దుకూరి సతీష్ ,పురేటి వెంకటేశ్వరరావు, బలుసు సుబ్బారావు, నలజాల. శ్రీనివాస్, బానోత్ సక్రు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కనితి మధుబాబు, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి, దానే రాజు, చేకూరి . రమేష్ భానోత్ అశోక్, బానోత్ సేటియా, చేకూరి సత్యనారాయణ, చేకూరి.రామకృష్ణ, రెడ్డి బోయిన సాయిబాబు, సరిహద్దు వెంకన్న ఉండేటి వెంకన్న , చిదర గడ్డ ఏడుకొండలు, గుమ్మడి నరసింహారావు, బీసీ సెల్ అధ్యక్షులు ముత్యం సురేష్ గౌడ్, పేరాల వెంకన్న, దనిశెట్టి సత్యనారాయణ,నడిపి%శీ%టి.వెంకన్న, ద్దుదుకూరు .నవీను లంకేపెల్లి.సత్యనారాయణ,లకమల్ల .వెంకటేశ్వర్లు, వలపర్ల.మహేష్, రాజేష్, సురేష్, గుమ్మడి.సాయికిరణ్, సురేష్, దుద్దుకురి రాము, పాలడుగు నవీన్, ముప్వ సందీప్, దాడి రామకృష్ణ, , రాసాల మధు, సద్దెనపు సత్యనారాయణ, సిలివేరి. నరేష్, తదితరులు పాల్గొన్నారు

# 29న జెండా ఆవిష్కరణ

**డుంబ్రిగుడ, రూరల్, మార్చి27ప్రభాత వార్త:**
మండల కేంద్రం డుంబ్రిగుడలో ఈనెల 29న తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు తెలిపారు. యూనియన్ బ్యాంకు సమీపంలో జెండాను ఆవిష్కరిస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాలు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. ఆ పార్టీ నాయకులు స్వామి, గీత, దన్నెరావు, రవి, జక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డును వేయాలని వినతి

**డుంబ్రిగుడ, రూరల్, మార్చి 27ప్రభాత వార్త :**
అరకు-పాడేరు ప్రధాన రహదారికి ఆనుకుని ఒంటిపాక కూడలిలోని పట్టం రోడ్డుకు బీటీ వేయాలని జాతీయ రహదారి అధికారులకు జనసేన నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. కొర్రా పంచాయతీ ఉప సర్పంచి మల్లికార్జునరావు, జనసేన మండల అధ్యక్షుడు దన్నేశ్వరరావు మాట్లాడారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పట్టం రోడ్డు 50 మీటర్ల మేరకు తొలగించబడిందన్నారు. నిత్యం రద్దీగా ఉండే రహదారి తొలగించబడడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోడుకు మట్టిని వేసి ఎత్తుగా చేయడంతో ప్రయాణికులు ప్రమదాలకు గురవుతున్నారని వారన్నారు. 50మీటర్ల మేర రోడ్డు నిర్మిస్తే ప్రమాదాలకు అడ్డుకట్టకు ఉపయోగకరంగా ఉంటుందని వారు విన్నవించారు. ఆ పార్టీ నాయకులు బలిజ, కోటేశ్వరరావు పదాల్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామ పరిసరాల్లో మందుబాబులు రావొద్దు

## ఉబ్బెడి పుట్ గ్రామస్తుల హెచ్చరిక



**పాడేరు,మార్చి 27, ప్రభాతవార్త:**
అల్లూరి జిల్లా పాడేరు మండలం చింతలవీధి గ్రామపంచాయతీ పరిధిలోని ఉబ్బెడిపుట్ గ్రామ ప్రజలు మా గ్రామ పొలాలు మరియు పరిసర ప్రాంతంలో ఎవరు కూడా మద్యపానం చేయరాదని మా గ్రామ పరిసర ప్రాంతాల్లో మద్యపానం చేస్తే గ్రామస్తులు తీసుకునే చర్యలకు శిక్ష అర్హులు అవుతారని గ్రామస్తులు ముక్తకంఠంగా పత్రిక ద్వారా హెచ్చరిక జారీ చేశారు. స్థానిక హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు సహకారం తో అందించిన ఫ్లెక్సీలను గ్రామానికి ప్రవేశం దగ్గర, పంట పొలాలు, పరిసర ప్రాంతాల దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ పరిసర ప్రాంతాల్లో , పంట పొలాల్లో మద్యం తాగి అదే ప్రాంతంలో సీసాలు పగలగొట్టడం వలన, వ్యవసాయం చేసుకునే రైతులకు, మూగజీవులైన పశువులు కాళ్లకు పగిలిన సీసాలు గుచ్చుకొని తీవ్ర గాయాలు ఏర్పడుతున్నాయని, కొన్ని పశువులు చనిపోవడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతకు ముందు ఇటువైపు వచ్చేవారికి ఎన్నిసార్లు చెప్పినా మాట వినడం లేదని , గొడవలు పెట్టుకుంటున్నారని, ఇకపైన ఎవరైనా మా పరిసర ప్రాంతాల్లో వచ్చి మద్యపానం సేవిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని దానికి అధికారులు కూడా సహకరించాలని వారు కోరారు.మా గ్రామం మాదిరిగానే మా పంచాయతీలోని మిగిలిన గ్రామ ప్రజలందరూ కూడా వారి గ్రామ ప్రాంతాల్లో మద్యపానం తాగే వారిపై చర్యలు తీసుకునే లాగా ముందుకు రావాలని గ్రామస్తులు ఈ సందర్భంగా కోరారు . సచివాలయ పోలీస్ నూకరత్నం మాట్లాడుతూ ఇకపై నుంచి ఈ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మద్యపానం చేస్తే వెంటనే ఫోన్ ద్వారా సమాచారం అందించాలని అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకునే లాగా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఈ కార్యక్రమానికి ఫ్లెక్సిలు ఇచ్చిన హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు కి గ్రామస్తులు అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ ఇంజనీర్ శ్రీలేఖ, ఆశ కార్యకర్త బుళ్ళమ్మ , గ్రామ పెద్దలు మజ్జి నాగరాజు, పిసా కమిటీ ఉపాధ్యక్షులు బద్నైని నాగరాజు, వాలంటీర్ సింహాద్రి, నాని,రాము,గణేష్, కామరాజు గ్రామ యూత్,పెద్దలు పాల్గొన్నారు.

# ధ్రువీకరణ పత్రాలు నిజనిర్ధారణ

## మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. హేమలత దేవి

**పాడేరు, మార్చి 27, ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్‌కుమార్ ఆదేశాల మేరకు ఎంపికైన అభ్యర్థులు సమర్పించిన ధృవ పత్రాలును నిజనిర్ధారణ నిమిత్తము సంబందిత విధ్యా సంస్థలకు పంపించడం జరిగిందని పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. హేమలత దేవి ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ పరిధి లో గల జిల్లాలోని పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల మరియు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ల యందు కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ పద్దతిన ఉద్యోగ ఖాళీలును భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థులు నుండి దరఖాస్తులును కోరిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఎంపికైన అభ్యర్థులు సమర్పించిన ధృవ పత్రాలు పరిశీలనకు పంపించడం జరిగిందని, వాటిలో తప్పుడు ధృవ పత్రాలుగా ఋజువైన వారిని బ్లాక్ లిస్ట్ లో పెట్టడంతో పాటు వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.

# కనీస వేతనాలు అమలు చెయ్యాలి

## కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చెయ్యాలి

### మర్చి 31తో ముగుస్తున్న తల్లి బిడ్డ ఎక్సప్రెస్,102 టెండర్ ను ముగుస్తుంది, వెంటనే పునరుద్దరణ చేసి కనీసంచెల్లించాలి




**పాడేరు,మార్చి 27, ప్రభాతవార్త:**
పాడేరు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందరరావు తల్లి బిడ్డ ఎక్సప్రెస్ అల్లూరి జిల్లా అధ్యక్షులు వాసు మాట్లాడుతూ మర్చి 31తో ముగుస్తున్న తల్లి బిడ్డ ఎక్సప్రెస్,102 టెండర్ ను ముగుస్తుంది, వెంటనే పునరుద్దరణ చేసి కనీసం వేతనాలు చెల్లించాలి.కేవలం 7,870 రూపాయలతో జీతలకు చేస్తూన్న కెప్టెన్లు గా గత తొమ్మిది సంవత్సరాలు ఇదే జీతానికి పని చేస్తున్న కెప్టెన్స్ అరకొర జీతాలతో భార్య పిల్లల్ని పోసించలేని దినాస్థితిలో ఉన్నారన్నారు.టెండర్లుకు పిలిచినపుడు డ్రైవర్లు జీతాలను దృష్టిలో ఉంచునకొని కనీసవేతనం 18,600రూపాయలు వచ్చేటట్లు చూడాలని నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో పని చేస్తున్నా తల్లి బిడ్డ ఎక్సప్రెష్ లో పని చేస్తున్న వారందరిని ప్రభుత్వలు కెప్టెన్లు ను అలోచించి టెండర్లు వెయ్యాలని, అప్కాష్ ను కొనసాగింపు చెయ్యాలి, ప్రతి నెల ఒకటవ తారీకు జీతాలు చెల్లించాలని ఇప్పటికే చాలా చార్లు ప్రభుత్వనికి వినతిపత్రం సమర్పించిన ఫలితం లేదన్నారు.అప్పులు చేసి కుటుంబాలు నడిపిస్తున్న అన్నారు.కావున పెరుగు తున్న ధరలకు అనుగుణంగా కనీసం వేతనం 18,600రూపాయిలు చెల్లించాలని అన్నారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిఅమలు చెయ్యాలి,ప్రతి ఆరు నెలలకు కరువు బత్యం చెల్లించాలి,,సిక్ లివ్ లు ఇవ్వాలి,ఒకే పథకం లో పని చేస్తున్నవారికి ఒకే రకమైన వేతనంచెల్లించాలి,కారుణ్యనియామకాలు చేపట్టాలి,రిటైర్ మెంట్ వయస్సు 62 సంవత్సరాలు పెంచాలి,లేనియెడల రాష్ట్ర వాప్తా ఆందోళనలో భాగంగా అల్లూరి జిల్లాలో పని చేస్తున్న కార్మికుల అందరు పాల్గొని ఆందోళన చెప్పడతామణి అన్నారు.ఈ కార్యక్రమనికి తల్లి బిడ్డ ఎక్సప్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు దామోదరం,బాల చందర్ కొండబు, సింహచలం, గణపతి, మహేష్, సింహచలం మరియు కార్మికులు పాల్గొన్నారు.

# నాపై ఉంచిన నమ్మకాన్ని, వమ్ము చేయను..!

## ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు కృతజ్ఞతలు- వైసిపి మండల నూతన అధ్యక్షుడు 'బిడిజన'



**కొయ్యూరు మార్చి 27 ప్రభాతవార్త**
తనపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయనని, మండలంలో పార్టీ బలోపేతానికి మరింత తన వంతు కృషి చేస్తానని వైసిపి మండల నూతన అధ్యక్షుడుగా నియమింపబడిన మండలంలోని డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ - తనకు ఈ అవకాశం ఇచ్చిన పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వర రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో నాయకులు కార్యకర్తలు మధ్య ఎటువంటి విభేదాలు లేకుండా చూస్తానని, గ్రూపు రాజకీయాలకు తావివ్వబోనని అన్నారు. ప్రజా సమస్యల పట్ల నిత్యం స్పందిస్తూ, ప్రజల తరపున పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూ, తద్వారా పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు.

# ఉద్యోగులకు నగదు జమతో సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

**పాడేరు,మార్చి 27, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ ఏపీసిపిఎస్ఇఎ రాష్ట్రఅసోసియేషన్ అభ్యర్థన మేరకు ఒక సంవత్సరం కాలం పాటు పెండింగ్లో ఉన్న కాంట్రిబ్యూషన్ నగదు ఉద్యోగుల ప్రాన్ అకౌంట్ లో ఫిబ్రవరి 2025 వరకు కాంట్రిబ్యూషన్ నగదును జమ చేసినందుకు కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రత్యేక ధన్యవాదాలను తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఏపీసిపిఎస్ఇఎ అల్లూరి జిల్లా అధ్యక్షులు మసాడఈశ్వరరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగోయి. లోహిత, జిర్ర. కూర్మారావు.జే. తెల్లబాబు తదితరులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ముగిసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల తనిఖీ



**వి.ఆర్.పురం,మార్చి 27, ప్రభాతవార్త**
ఈ నెల 22.వ తేది నుండి మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ( సామాజిక తనిఖి ) ముగిసింది. గురువారం మండల కేంద్రం రేఖపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద సామాజిక తనిఖి ప్రజావేదిక నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబంధించి, నిర్వహించిన సామాజిక తనిఖి వివరాలను డివిఒ సి.హెచ్.నిర్మలాదేవి పర్యవేక్షణలో అధికారులు ప్రజావేదిక పై వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు గాను రూ.10 కోట్ల,13.లక్షల 69.వేల 101 రూపాయలు ఖర్చు చేయగా, వేజ్ రూపంలో రూ 8.కోట్ల 84.లక్షల, 4.వేల 368 రూపాలకు చెల్లించగా, మెటీరియల్ రూపంలో రూ.1.కోటి 29.లక్షల 64.వేల 733 లు ఖర్చు అయినట్లు పేర్కొన్నారు. పై మొత్తం తనిఖీలో రికవరీస్ రూ.8 వేల 460, ఫైండ్ రూపంలో రూ.8 వేలు, రెటిఫికేషన్ రూపంలో రూ.16 వేలు వచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూనెమ్.సరోజిని, ఎంపిపి కారం.లక్ష్మీ, జెడ్.పిటిసి వాళ్ళ.రంగారెడ్డి, ప్రొసీడింగ్ ఆఫీసర్ ఎల్.రాంబాబు, ఎంపిడిఒ ఆంజనేయ ప్రసాద్, పిఒపిఆర్డి శ్రీకాంత్ రెడ్డి, క్లస్టర్ ఎపిడి జి.శ్రీకాంత్, ఎస్.ఆర్.పి సి.హెచ్.రాజు, ఎపిఒ లు ఎస్.రాఘవయ్య, బి.చిరంజీవిరావు, పుర ప్రముఖులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగాపుట్టు ఎంపీ యుపి స్కూల్ విద్యార్థినీ నవోదయకు ఎంపిక



**పాడేరు,మార్చి 27, ప్రభాతవార్త:**
పాడేరు మండలం లింగాపుట్టు ఎం పీ యు పి స్కూల్ కు చెందిన మొద ఏంజెలిక నవోదయ పాఠశాలలో 6వ తరగతి విద్యాబ్యాసంకు ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంజంగి హేమలత,సిబ్బంది అభినందించారు.

# సబ్‌ప్లాన్ నిధులతో వ్యవసాయ పనిముట్లు పంపిణీ




**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాత వార్త**
రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయితీ డి. మల్లవరం గ్రామంలో గురువారం జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోదనా సంస్థ రాజమహేంద్రవరం డైరెక్టర్ డా. శేషమాధవ్, ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డా. సుమన్ కళ్యాణి వారి ట్రైబల్ సబ్ ప్లాన్ నిధుల్లో భాగంగా 30 మంది గిరిజన రైతులకు పారలు, గునపాలను అందించగా వాటిని టాటా ట్రస్ట్ అప్పలరాజు పంపిణీ చేశారు. గిరిజన రైతులకు ఉపయోగపడి అత్యవసరమైన గునపాలు, పారలు అందించినందుకు రాజమండ్రి జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోదనా సంస్థ వారికి 30 మంది గిరిజన రైతులు కృతజ్ఞతలు తెలిపారు

# పండగను తలపించేలా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు



**కొయ్యూరు మార్చి 27 ప్రభాతవార్త**
టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈనెల 29 శనివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పండగను తలపించేలా గ్రామ గ్రామాన నిర్వహించనున్నట్టు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి పంచాయతీలో పార్టీ స్థూపాలు నిర్మించి, ఘనంగా పండగ వాతావరణంలో పార్టీజెండా ఎగురవేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. మండలంలోని పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.

# బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనిచేయక ఇబ్బందులు

**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాత వార్త**
చికిలింత పంచాయితీ దుర్గానగర్ గ్రామంలో ఉన్న బి. ఎస్. ఎన్. ఎల్ టవర్ సిగ్నల్ పనిచేయక అత్యవసర పరిస్థితులులో ఇబ్బందులు పడుతున్నామని గిరిజన పెద్ద కాకర చంద్రుడు తెలిపారు. 108 సేవలు అవసరమైతే సమస్య వస్తుందని అన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని చంద్రుడు కోరుతున్నారు.

# జి.మాడుగుల ఎంపీపీగా లంబోరి అప్పలరాజు ఎన్నిక



**పాడేరు,మార్చి 27, ప్రభాతవార్త:**
జి.మాడుగుల పూర్వ ఎం పీ పీ సాగేని జాన్సీ ఉద్యోగ నిమిత్తం ఎం పీ పీ పదవికి రాజీనామా చేయడంతో జి.మాడుగుల నూతన ఎం పీ పీ పదవికి ఎన్నికల అధికారులు గురువారం జి.మాడుగుల మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎం పీ పీ ఎన్నికలు నిర్వహించారు.నూతన ఎం పీ పీ ఎన్నికలు నిమిత్తం మండలంలో ఉన్న 13 మంది ఎంపీటీసీలు హాజరు కావలసి ఉండగా తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీలు 7 హాజరుకాగా వైసిపి చెందిన నలుగురు మాత్రమే ఎం పి పి ఎన్నికలకు హాజరయ్యారు.వైసిపి కి చెందిన మరో ఇద్దరు ఎంపీటీసీలు ఈ ఎన్నికలకు గైర్హాజరు అయ్యారు.జి.మాడుగుల నూతన ఎం పీ పీ అభ్యర్థిగా బోయితిలి ఎంపీటీసీ లంబోరి అప్పలరాజు టిడిపి అధిష్టానం ఎంపిక చేసి బి - ఫాం ను అల్లూరి జిల్లా అధ్యక్షులు,మాజీ మంత్రి కిడారీ శ్రావణ్ కుమార్ కు అందజేయగా ఆ బి - ఫాం ను ఎన్నికల అధికారికి అందజేశారు.అనంతరం ఎన్నికల అధికారి కి ఎం పీ పీ అభ్యర్థిగా బోయితిలి ఎంపీటీసీ లంబోరి అప్పలరాజు పోటీ చేస్తున్నారని ఎం పీ పీ అభ్యర్థికి ఎంతమంది మద్దతుగా ఓటు వేస్తారని మీ అంగీకారం తెలియజేస్తూ చేతులు పైకి ఎత్తాలని. కోరగా టిడిపి ఎంపీటీసీలంతా బోయితిలి ఎంపీటీసీ లంబోరి అప్పలరాజు మద్దతుగా చేతులు ఎత్తటంతో జి.మాడుగుల ఎంపీపీగా బోయితిలి ఎంపీటీసీ లంబోరి అప్పలరాజు ఎన్నికల అధికారులు జి.మాడుగుల ఎం పీ పీ గా అప్పలరాజు ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేశారు. జి.మాడుగుల ఎంపీపీ పదవి సమిష్టి కృషితో టీడీపీ కైవసం: రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్: అల్లూరి జిల్లా జి.మాడుగుల మండల ఎంపీపీ ఎన్నికలో టీడీపీ కూటమి ప్రభుత్వం కైవసం చేసుకుందాని మాజీ మంత్రి,టిడిపి జిల్లా అధ్యక్షులు,జి సి సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.ఎంపిపి గా ఎన్నికైన అప్పలరాజు కు పలువురు పూలదండలు వేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి,జి సి సి డైరెక్టర్ బొర్రా నాగరాజు,టిడిపి ఇంచార్జి ఈశ్వరి,మండల అధ్యక్షులు కొండబాబు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిల్లు రమేష్ నాయుడు,రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కూడ కృష్ణారావు,మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టీబాబు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామ,మాజీ ఎం పీ పీ రమణమూర్తి,మాజీ సర్పంచ్ కూడ వెంకటరావు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్ టీడీపీ నాయకులు కిడారి భీమ్ బాబు టీడీపీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోషణ బి పాడాయిపై శిక్షణ...



**హుకుంపేట, మార్చి 27, ప్రభాతవార్త:**
మండలంలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో పోషణ బి పడాయి శిక్షణ కార్యక్రమం పోషణ మరియు విద్య గత మూడు రోజులుగా మినీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని గురువారం ఐసిడిఎస్ శాఖ సిడిపిఓ సిహెచ్ బాలమణి దేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రాథమిక సంరక్షణ పోషక మరియు బాల్య విద్య అందించడంలో అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని ఆమె అన్నారు. ఆరు సంవత్సరలోపు పిల్లలకు 80% మెదడు పెరుగుదల జరుగును కాబట్టి అంగన్వాడీ పిల్లలను సంపూర్ణ మరియు నాణ్యమైన విద్యను బాల్య దశలోనే అందించాలన్న సంకల్పంతో ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఆమె తెలపారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలు అన్ని నేర్చుకునే విధంగా ప్రాణాలిక రూపొందిస్తూ 3 నుంచి 6 సంవత్సరాలలో ఐదు రకాల అభివృద్ధి జరగడానికి కృషి చేయాలని అంగన్వాడి సెంటర్ ను లర్నింగ్ సెంటర్ గా తయారు చేయాలని ఆమె ఆదేశించారు.మధ్యాహ్నం ఒంటిగంట తరువాత ఇంటి దగ్గరకు వెళ్లి గృహ సందర్శన చేసి ఒకటి నుంచి మూడు సంవత్సర పిల్లలలో ప్రేరణ కలిగించి తద్వారా పిల్లల అభివృద్ధి పొందేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమయంలో పిల్లలకు పెరుగుదలలో ఏమైనా వైకల్యాలు ఉంటే గుర్తించవచ్చు బరువు తక్కువ ఉంటే ఎన్ఆర్సికి రిఫేర్ చేసి 15 రోజులు అక్కడ ఉండి తిరిగి వచ్చిన వారిని అనుసరణ చేస్తూ ఉండాలన్నారు. ఈ విషయమై అంగన్వాడి మెయిల్ మరియు మినీ కార్యకర్తలకు మూడు రోజులు చొప్పున మార్చి తేదీ 20, 21,22, మరియు 25,27 వరకు శిక్షణ తరగతులు రెండు విడుదలు చొప్పున మెయిన్ కార్యకర్తలు 94 మందిని మినీ కార్యకర్తలు 117 మందిని హుకుంపేట ఎంపీడీవో కార్యాలయంలో మరియు ఐసిడిఎస్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణ లో సూపర్వైజర్లు డి అప్పల నరసమ్మ కే హైమావతి ఎస్.కె హసీనా బేగం, పి.జానకి పాల్గొని శిక్షణ ఇచ్చారు.

# గెమ్మేలి ఉప సర్పంచ్‌గా అరసంగి కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక

**పాడేరు,మార్చి 27,ప్రభాతవార్త:**
గురువారం జరిగిన ఉప ఎన్నికల్లో జి.మాడుగుల ఎం పీ పీ గా లంబోరి అప్పలరాజు ఎన్నిక కాగా గెమ్మేలి ఉప సర్పంచ్ గా అరసంగి కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే చింతూరు మండల ప్రజా పరిషత్ కో అప్టెడ్ సభ్యుడుగా మెహమ్మద్ జిక్రీయ ను వైసిపి ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు ప్రకటించారు.

# మత్తు పదార్థాలు జోలికి యువత వెళ్ళవద్దు.. ఎస్ఐ చిన్నబాబు



**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాత వార్త**
మత్తు పదార్థాలు జోలికి వెళ్లి యువత ఉజ్వలమైన భవిష్యత్తు ను పాడుచేసుకోవద్దని జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు సూచించారు. గురువారం లోదొడ్డి గ్రామంలో పోలీస్ జనమైత్రిని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్. ఐ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం నేరమని అన్నారు. గంజాయి కేసు లో 10 ఏళ్ళు జైలుశిక్ష పడుతుందని, ఈపరిస్థితుల్లో కుటుంబ చిన్నాభిన్నం అవుతుందని అవగాహనను కల్పించారు. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని, ఒక్క క్షణం ఆలోచించి సమస్యను ఎదుర్కొవాలని ఆదిశగా యువతీ, యువకులు అలోచించాలన్నారు. ఆన్ లైన్ అప్పులు తీసుకొని మోసపోవద్దని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హోంగార్డు అర్జున్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని పెద్ద బోదిగల్లం శివారు చిన్న బోధిగల్లం గ్రామంలో రహదారి పనులకు సర్పంచ్ మునిషా బేగం ఆధ్వర్యంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా పనులు గురువారం ప్రారంభించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో నక్కపల్లి మండలం లో రహదారి పనులకు పెద్ద పీట వేశారని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ,పలువురు ముస్లిం పెద్దలు ఉన్నారు.

# ఎంపిపి ఎన్నిక ఏకగ్రీవం.! ఎంపీపీగా" కేసుబోయిన"





(నక్కపల్లి ,ప్రభాత వార్త) ఎస్. రాయవరం

మండలప్రజాపరిషత్ అధ్యక్ష ఎన్నిక ఏక గ్రీవంగా జరిగినట్లు ఎంపిపి ఎన్నికల అధికారి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ మనోరమ తెలిపారు. గురువారం ఉదయం యస్ .రాయవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఎన్నిక ప్రక్రియ నామమాత్రంగా నిర్వహించారు . ఎంపీపీగా ఉన్న లోవ లక్ష్మి ఇటీవల తన పదవికి రాజ్యం చేయడంతో ఎన్నిక నిర్వహించారు. పోటీకి కూటమి సభ్యుల సంఖ్యాబలం లేకపోవడంతో, వైయస్సార్ పార్టీ కొరుప్రోలు ఎంపిటిసి కేసుబోయిన వెంకటలక్ష్మిని ఎంపిపి అభ్యర్థిగా ఎంపిక చేశారు. యస్. రాయవరం-2 ఎంపిటిసి బొలిశెట్టి గోవిందరావు ,వెంకటలక్ష్మి పేరును ప్రతిపాదించగా, వమ్మవరం ఎంపిటిసి బాలం సూరిబాబు బలపరచడంతో ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి మనోరమ ప్రకటించారు. కొన్ని రోజుల క్రితం ఎంపిపి కోన లోవలక్ష్మి తన పదవికి రాజీనామా చేయడంతో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గురువారం ఎంపిపి ఎన్నిక నిర్వహించారు. మండలంలో మొత్తం ఇరవై ఎంపిటిసి స్థానాలకు గాను, పదహారు వైయస్సార్ పార్టీ గెలుచుకోగా, మూడు టిడిపి, ఒకటి, జనసేన పార్టీలకు ఉన్న విషయం తెలిసినదే.! ఈ ఎన్నిక ప్రక్రియలో వైయస్సార్ ఎంపిటిసిలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యన్నారాయణ లు ఉన్నారు .

# కెఎస్ఎస్‌లో సభ్యత్వం తప్పనిసరి : విశాఖ జిల్లా అధ్యక్షులు గండిబాబ్జి



,సబ్బవరం మార్చ్ 27 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీలో కుటుంబ సాధికార సారధులు (కె ఎస్ ఎస్) లో సభ్యత్వం తప్పనిసరి అని విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ గండి బాబ్జి స్పష్టం చేశారు, మండలంలోని ఇరువాడ గ్రామంలో గల జి.ఎస్ కన్వర్షన్ లో గురువారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెందుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ,గ్రామాల్లో కుటుంబ సాధికార శారదలు (కె ఎస్ ఎస్)లో సభ్యత్వం తపన సరిగా చేసుకోవాలని ఈ సభ్యత్వం గ్రామాలలో ప్రతి 60 మందిలో ఉత్సాహంగా పనిచేసే ఇద్దరు పేర్లను తీసుకొని పార్టీ కార్యకర్తలకు పేర్లను ఇస్తే ఆ పేర్లు యొక్క లిస్టును అధిష్టానానికి పంపించి పేర్లను నమోదు చేయడం జరుగుతుందని, రాబోవు రోజుల్లో ఎవరైనా దేంట్లో నాయనా పోటీ చేయాలి అంటే ఈ కుటుంబ సాధికార శారదలో నమోదు చేసుకున్న వారికే టికెట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు ,అనంతరం తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం చేసుకున్న వారికి గుర్తింపు కార్డులను అందజేశారు ఈ కార్యక్రమంలో బర్నికానబాబురావు, రెడ్డి నారాయణమూర్తి ,గండి వంశీ, గండి ముత్యాల నాయుడు, కొత్తూరు గడ్డప్ప ,మండల స్థాయి సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొవ్వూరు నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న తాసిల్దార్ సిహెచ్ నాగమ్మ.




రోలుగుంట ప్రభాత వార్త మార్చి 27.

అనకాపల్లి జిల్లా మండలం కొవ్వూరు గ్రామంలో జరిగే నూకాంబిక మహోత్సవంలో తాసిల్దార్ సిహెచ్ నాగమ్మ పాల్గొని దర్శనం చేసుకుని పురోహితులచే ప్రత్యేక పూజలు అభిషేకాలు అందుకున్నారు. పూజానంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారు ఆశీస్సులు పొందారు. ఈ నూకాంబిక అమ్మవారి తీర్థ మహోత్సవంలో తాసిల్దార్ తో పాటు డిటి శంకర్, మండల ఐ టి డి ఇన్చార్జి బంటు రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు,యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాకలపాడు ఉపసర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక

గొలుగొండ మార్చ్ 27, ప్రభాతవార్త



మండలంలో పాకలపాడు గ్రామపంచాయతీ లో నిర్వహించిన ఉప సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. వైసీపీలో ముందస్తు ఒప్పందం ప్రకారం ఉప సర్పంచ్ మార్పు కోసం ఇచ్చిన తీర్మానంపై ఈ ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సర్పంచ్ రాజాని పద్మ తో పాటు ఎనిమిది మంది సభ్యులు వార్డు మెంబర్లు హాజరయ్యారు. వీరిలో 11వ వార్డుకు చెందిన దుంగబోయిన ఈశ్వరమ్మ ను సభ్యులంతా ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్ కోసం ఒకటే నామినేషన్ రావడంతో ఎన్నికల అధికారి ఈశ్వరమ్మ ఉప సర్పంచ్ గా ఎన్నికైనట్టు ప్రకటించారు. ఎన్నికలు మండల ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు ఈ ఎన్నికకు గొలుగొండ ఎస్సై పి రామారావు గట్టు బందోబస్తు ఏర్పాటు చేశారు స్వయంగా ఎన్నిక పూర్తయ్యే వరకు బయట సభ్యులను ఎవర్ని కూడా పంచాయతీ కార్యాలయం చుట్టూ ఉండకూడదు అంటూ హెచ్చరిక జారీచేసారు. ఎన్నిక సజావుగా జరిగేందుకు సిబ్బందిని మోహరించారు. నాయకులు మేడిశెట్టి సంటి, రాజాన అప్పలనాయుడు స్థానికులు ఎన్నిక పూర్తయ్యే వరకు కార్యాలయం బయటనే ఉన్నారు.

# మాడుగుల ఎంపిపీగా వెంకటరాజారామ్ ఏకగ్రీవ ఎన్నిక



వి.మాడుగుల, మార్చి 27, ప్రభాత వార్త :

మాడుగుల ఎంపిపీగా వెంకటరాజారామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో స్టేట్ ఎలక్షన్ బోర్డ్ కెమెరాల పర్యవేక్షణలో ఎన్నికల నియమావళి అనుసరించి ఎన్నికల అధికారి ఎస్. ఎర్నం నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. గత ఏడాది మాడుగుల ఎంపిపీగా కొనసాగిన మాడుగుల రెండవ ఎంపిటిసి సభ్యుడు రామధర్మజ తన పదవికి రాజీనామా చేయడంతో తిరిగి ఎంపిపీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు మండలంలో 21 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా 18 మంది ఎంపీటీసీలు ఒక కో ఆప్షన్ మెంబెర్ తో కలిసి 19 మంది సభ్యులు ఎన్నికకు హాజరయ్యారు. మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థి అయిన పొంగలిపాక ఎంపీటీసీ మై చర్ల సన్యాసిరావు, కేజే పురం టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి చిన్నం లోవతల్లి హాజరు ఆకపోవడంతో ఎన్నికల అధికారి 19 మంది సభ్యులతో ఎన్నికల నిర్వహించారు. జేడీపేట ఎంపీటీసీ తాళపురెడ్డి వెంకటరాజరామ్ ను ఎంపిపీగా మాడుగుల రెండవ ఎంపీటీసీ రామధర్మజ ప్రతిపాదించగా మాడుగుల ఒకటి ఎంపీటీసీ పొలిమేర విజయలక్ష్మి బలపరిచారు కేజే పురం టిడిపి ఎంపీటీసీ బిశెట్టి శ్రీనివాస్ తో సహా 19 మంది సభ్యులు ఆమోదించడంతో ఏకగ్రీవంగా తాళపురెడ్డి వెంకటరాజారామ్ ఎంపిపీగా ఎన్నికల అధికారి ఎస్ ఎర్నం నాయుడు ఆమోదించి ప్రకటించారు. ఎన్నికల అధికారి, ఎండిఓ కె అప్పారావు మరియు ఎంపీటీసీల సమక్షంలో ఎంపిపీగా రాజారామ్ ప్రమాణస్వీకారం చేశారు. తనకు సహకరించిన ఎంపీటీసీ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాకవరపాలెం ఎంపీపీగా రుత్తల సర్వేశ్వరరావు(సర్వం)



మాకవరపాలెం మార్చి 27 ప్రభాతవార్త :



మాకవరపాలెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా రుత్తల సర్వేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో 16 మంది ఎంపీటీసీలు పాల్గొనవలసి ఉండగా వైసిపి చెందిన పదిమంది ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. తెలుగుదేశం ఎంపీటీసీలు నలుగురు సభకు హాజరు కాలేదు. ఎన్నికల అధికారిక వ్యవహరించిన మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్రావు ఉదయం 10 గంటలకే మండల పరిషత్ సమావేశ మందిరంలో సభ్యుల సమక్షంలో ఎన్నికల నిబంధనలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు ఎంపీటీసీ సభ్యులు సభకు గైరహాజరవడంతో, హాజరైన సభ్యులలో ఏకగ్రీవంగా ఎంపీపీగా సర్వేశ్వరరావు పేరును ప్రతిపాదించారు. దీంతో ఎంపీపీ పోటీ రేసులో ఎవరూ లేకపోవడంతో సర్వేశ్వరరావును ఎంపీపీగా ప్రకటించారు. మాకవరపాలెం మండలానికి 16 మంది ఎమ్ టి సి సభ్యులు ఉండగా పైడిపాల సిగ్మెంట్ నుంచి గెలుపొందిన రుత్తల రమణమ్మ మరణించినప్పటికీ ఆ సెగ్మెంట్కు ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో 15 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరు కావలసి ఉండగా వజ్రగడ ఎంపీటీసీ సభ్యురాలు కండెల్లి అచ్చియ్యమ్మ సభకు గైరహాజరావడం పట్ల సర్వత్ర చర్చ జరిగింది. ఎంపీపీ ఎన్నికకు సభ్యులు సంఖ్య సరిపోవడంతో ఎన్నికల అధికారి ఎన్నిక నిర్వహించారు. కాగా తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు ఎంపిటిసి సభ్యులు సమావేశానికి గైర్హాజరయ్యారు. మాకవరపాలెం ఎంపిటిసి సర్వేశ్వరరావు ఎంపీపీగా ఎన్నికైన సర్వం ను నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సాలువుతో సత్కరించి అభినందించారు. గతంలో గణేష్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మాకవరపాలెం ఎంపీపీ స్థానాన్ని బూరుగుపాలేనికి చెందిన రుత్తల సత్యనారాయణకు సర్వేశ్వరరావుకు చెరో రెండున్నర సంవత్సరాలు ఎంపీపీ పదవి అనుభవించేలా మాజీ ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం సర్వేశ్వరరావును ఎంపీపీగా గెలుపొందినందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీగా గెలుపొందిన సర్వేశ్వరరావును మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు చిటికెల వెంకటరమణ వైసీపీ సీనియర్ నాయకులు రుత్తల ఎర్రపాత్రుడు మాజీ మండలపార్టీ అధ్యక్షులు ఎంపీపీ సోదరుడు రుత్తల వాసు మాజీ జడ్పిటిసి సభ్యులు పెట్ల భద్రాచలం వైసీపీ సీనియర్ నాయకులు కన్నూరి నాయుడు( బంకు నాయుడు) అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు ఎంపీపీ సర్వేశ్వరరావుకు కరతాల ధ్వనులతో తన అభినందనలు తెలియజేశారు.

# హైస్కూల్ ప్రహరీ నిర్మాణాన్ని అడ్డుకున్న ఇద్దరు మహిళలు



గొలుగొండ మార్చ్ 27 ప్రభాతవార్త

మండలంలో చీటీ గుమ్మల హైస్కూల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులను గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు అడ్డుకున్నారు. స్కూల్ ప్రహరీ నిర్మాణం జరిగి ప్లాస్టింగ్ పనులు జరుగుతుండగా కిల్లాడ అప్పలనాయుడు, కిల్లాడుతాతబ్బాయి మీరు ఇద్దరు కుటుంబం మహిళలు జరుగుతున్న పనులకు అడ్డంగా నిలిచి వాగు వివాదానికి దిగారు. ప్రభుత్వ కార్యక్రమంగా పిల్లల సౌకర్యార్థం నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనులను అడ్డుకోవడమే కాకుండా నిర్మాణం జరుపుతున్న వ్యక్తులపై కూడా దూషంలకు దిగారని మీరు తెలిపారు. దాదాపుగా నిర్మాణ పనులు పూర్తయ్యే సమయంలో ఈ రెండు కుటుంబాలకు చెందిన మహిళలు నటిస్తున్నారంటూ అధికారులకు ఫిర్యాదు చేశామని వీరు తెలిపారు.

# శ్రీవారి బ్రేక్ దర్శనాలపై టీటీడీ చైర్మన్‌తో చర్చించిన బుద్ధ

అనకాపల్లి, మార్చి 27, ప్రభాత వార్త :



శ్రీవారి బ్రేక్ దర్శనాలపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తో శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ చర్చించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శన%శీ% బ్రేక్ సమయంలో స్వామివారిని దర్శించుకుని అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ ను స్వామి వారి ఆలయంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ తో మాట్లాడుతూ బ్రేక్ సమయం ఉదయం 10 గంటలకు ఇవ్వడం వల్ల స్వామి వారి దర్శన%శీ% నకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సూర్యోదయ సమయంలో స్వామివారిని దర్శించుకోవాలని భక్తులు కోరుకుంటారని, 10 గంటల సమయంలో దర్శనం ఇవ్వడం వల్ల ఉపవాసం ఉండలేక బీపీ షుగర్ వంటి వ్యాధులు ఉన్నవారు అల్పాహారం స్వీకరించి స్వామిని దర్శించుకోవడం వల్ల భక్తులు తమ బాధను వ్యక్తపరుస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన బోర్డు మీటింగ్లో ఉదయం 5:30 సమయం పరిశీలిస్తామని చైర్మన్ ప్రకటనపై నాగ జగదీష్ హర్షం వ్యక్తం చేశారు. మీ నిర్ణయం సముచితంగా ఉందని దాన్ని అమలు చేసినట్లయితే భక్తులందరూ ఆనందాన్ని పొందే అవకాశం ఉందని చైర్మన్ కి నాగ జగదీష్ వివరించారు. దీనిపై అక్కడే ఉన్న విజిలెన్స్ అధికారులకు భక్తులు భావాలు విన్నారుగా దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని నాగ జగదీష్ కు హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్, శ్రీవారి సేవా సమితి అధ్యక్షులు కొణతాల వెంకటరావు మాట్లాడుతూ స్వామి వారిపై భక్తి విశ్వాసాలతో తిరుపతిలో తిరుమల లో ఎనిమిది రోజులు పాటు సేవా సదన్ వారు కేటాయించిన సర్వీసులకు రోజుకి 6 నుండి 8 గంటలు భక్తులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని, వారి సొంత ఖర్చులతో కుటుంబాన్ని పిల్లల్ని పక్కనపెట్టి స్వామివారి సేవకు అంకితమై డబ్బుకు ఆశపడకుండా తమ సొంత ఖర్చులతో ఎనిమిది రోజులపాటు స్వామికి సేవలు అందిస్తున్నారని అన్నారు గతంలో స్కౌట్ సేవ చేసే వారికి ఉచితంగా అల్పాహారం అందించే వారిని, అదే విధంగా శ్రీవారు సేవకులకు ఉదయం అల్పాహారం అందించాలని పది సంవత్సరాలుగా దేవస్థానానికి విజ్ఞప్తి పత్రాలు అందజేస్తున్న నేటికీ ఎటువంటి చర్యలు లేవని బి.ఆర్ నాయుడు చైర్మన్ గా ఉన్న సమయంలోనైనా మీ ద్వారా సేవకులకు ఉచిత అల్పాహారం అందించే చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు. అధికారులతో బోర్డులో చర్చిస్తామని చైర్మన్ తెలిపారని వెంకటరావు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం కాంద్రేగుల సత్యనారాయణ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు బాలకృష్ణ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పొలిమేర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సెకి ఒప్పందంను రద్దు చేయాలని నిరసన



నర్సీపట్నం,మార్చి 27,ప్రభాతవార్త:

నర్సీపట్నం ఏపీఈపీడీసీఎస్ (ఇండోర్) స్టేషన్ వద్ద సెకీ ఒప్పందం రద్దు చేయాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ వైసీపీ హయాంలో అదాని సంస్థతో 7వేల మెగావాట్ల సోలార్ ఎనర్జీ కొనుగోలుకు ఒప్పందం జరిగిందన్నారు. ఇందులో 1700 కోట్లు అవినీతి ఆరోపణలను వైసీపీ ఎదుర్కొందన్నారు. అయితే సీఎం చంద్రబాబు ఈ ఒప్పందాన్ని రద్దు చేయమని ప్రకటన చేయటాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. హిందూజాతో జరిగిన ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ ఎనిమిది నెలలో 15000కోట్లు ట్రూ ఆఫ్ చార్జీలు విధించిందన్నారు. పైగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని చెప్పారు. మరో పక్కన వివిధ సుంకాల పేరుతో వసూలు చేస్తున్నారన్నారు. కావున రానున్న కాలంలో ప్రజలపై తీవ్రమైన విద్యుత్ భారాలు మోయనున్నారని, కావున విద్యుత్ భారాలపై పోరాటాలకు సిద్ధంగా ఉ డాలన్నారు. ఈ కార్యక్రమంలో కె. రామకృష్ణ, సత్తిబాబు, అప్పారావు పాల్గొన్నారు.

# హిందూ ధర్మం గురించి జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం,మార్చి 27,ప్రభాతవార్త:



హిందు ధర్మం గురించి మాజీ సీఎం జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మం, ఆలయాల పరిరక్షణపై మాట్లాడే హక్కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు లేదని జగన్ అనడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. జగన్ హయాంలో రాష్ట్రంలోని దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. నాటి వైసీపీ పాలనలో రాష్ట్రంలోని ఆలయాలకు, హిందువులకు రక్షణ లేని పరిస్థితి తెచ్చారని చెప్పారు. ఇప్పటికైనా మాజీ సీఎం చౌకబారు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, గొలుగొండ మండల అధ్యక్షులు గండెందొరబాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం మెప్మా సిబ్బందికి వరల్డ్ రికార్డు యూనియన్ సర్టిఫికేట్లు



నర్సీపట్నం,మార్చి 27,ప్రభాతవార్త:

నర్సీపట్నం పురపాలక పరిధిలో మెప్మా సభ్యులు తయారు చేసే ఉత్పత్తులు ఓఎన్డిసి ఆన్లైన్ ప్లాట్ఫామ్ ద్వారా మార్చి 8వ తేదీన కొనుగోలు లక్ష దాటిన సందర్భంగా మూడు వరల్డ్ రికార్డు యూనియన్ సర్టిఫికేట్లు అందాయి. ఈ మేరకు గురువారం నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మెప్మా సిబ్బందికి ఆ రికార్డులను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రతీ ఇంటికి ఒక మహిళా వ్యాపారవేత్తగా తయారు చేయాలనే ప్రభుత్వం ఆశయాన్ని ప్రతి సభ్యురాలు వినియోగించుకోవాలని సూచించారు. మెప్మా సిబ్బంది ప్రతి వార్డులో సభ్యులకు అవగాహన కల్పించి, ఆన్లైన్ బిజినెస్ ద్వారా ఉత్పత్తులను మార్కెట్ చేసి, ఉపాధి అవకాశాలను పెంపొందించి అధిక ఆదాయం పొందేలా మహిళలు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఓలుగా బి. రమాదేవి, భాస్కర్, భాను, నూకరత్నం, శ్రీదేవి, సిఎల్ఆర్పీలు వరలక్ష్మి, సునీత, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను విధానాన్ని సమీక్షించాలి

నర్సీపట్నం,మార్చి 27,ప్రభాతవార్త:



ఎన్నికల ముందు కూటమి పార్టీలు హామీ ఇచ్చిన విధంగా ఆస్తి పన్ను విధానాన్ని సమీక్షించాలని నర్సీపట్నం ట్యాక్స్ పేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు త్రిమూర్తులురెడ్డి, శివనారాయణరాజు, జోగి నాయుడు స్థానిక మున్సిపల్ అధికారులను, కౌన్సిలర్లను గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగేళ్ల నుండి సంవత్సరానికి 15 శాతం చొప్పున ఇప్పటికే 100శాతం పన్నులు పెంచినందున ఏప్రిల్ నుండి ఆస్తి పన్ను పెంచరాదని వారు ప్రభుత్వాన్ని కోరారు. 100శాతం వడ్డీ రద్దు చేయాలని, మే నెలాఖరు వరకు పన్నులు చెల్లించే అవకాశం కల్పించాలని, 24 శాతం వడ్డీ విధానాన్ని సమీక్ష చేయాలని ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా 24 శాతం వడ్డీ వసూలు చేయడం సమంజసం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 46 నంబర్ జీవోలో మార్పులు చేయాలని వారు కోరారు. ఇప్పటికే వడ్డీ చెల్లించిన వారికి రాబోయే సంవత్సరంలో పన్ను చెల్లింపులో దానిని మినహాయించాలన్నారు.

# కలశ పునః ప్రతిష్ట కార్యక్రమానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి ఆహ్వానం



నర్సీపట్నం,మార్చి 27,ప్రభాతవార్త:

శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం, అన్నవరమునకు దత్తత దేవాలయమైన శ్రీ రమా సహిత వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయం, ఉత్తరవాహిని, బలిఘట్టం నందు ఏప్రిల్ 12వ తేదీ శనివారము ఉదయం గం. 11.25ని.లకు కలశ పునః ప్రతిష్ట కార్యక్రమము నిర్వహించనున్నారు.దేవాలయ శిఖరముపై గల కలశము క్రింద పడిపోయిన కారణంగా, సదరు కలశమును పునః ప్రతిష్ట చేయవలసిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో దేవస్థానం వైధిక కమిటీ నిర్ణయముచే నిష్ణాతులైన వేద పండితులు, ఋత్వికులతో కలశ పునః ప్రతిష్ట కార్యక్రమము నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆహ్వానించుటకు అన్నవరం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామ్ మోహన్ రావు, సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, అప్పారావు, బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయ ధర్మకర్త శెట్టి మోహన్, ఆలయ అర్చకులు భద్రాచల రామం కలిసి ఆహ్వానించారు.

# ఏటిఎం కార్డు మార్చి నగదు విత్ డ్రా చేసిన నిందితుడు అరెస్టు

నర్సీపట్నం,మార్చి 27,ప్రభాతవార్త:



ఈ ఏడాది ఫిబ్రవరి 10వ తేదీన నర్సీపట్నం కృష్ణాబజారు ఎస్బీఐ ఏటిఎం వద్ద ఒక యువతికి సంబంధించిన ఏటిఎం కార్డు మార్చి రూ.30వేలు విత్ డ్రా చేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు నర్సీపట్నం డీఎస్పీ పీ.శ్రీనివాసరావు గురువారం తెలిపారు. సదరు కేసుకు సంబంధించిన ఎస్పీ ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి కేసును ఛేదించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసి రాజమండ్రి వద్ద గల కొత్తపేటకు చెందిన ఇల్లపు వెంకటసాయికిరణ్ అనే నిందితుడిని అరెస్టు చేశామని చెప్పారు. ఇతనిపై మొత్తం 14 కేసులు ఉన్నాయన్నారు. ఒక నెల రోజుల పాటు ప్రత్యేక టీమ్ ఎంతో కష్టపడి ఈ నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ చైతన్య, టౌన్ ఎస్సై గోవిందరావు, టౌన్ ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# జాతీయ రహదారికి ఇరువైపుల ఆక్రమణలను తొలగించుటకు చర్యలు : సి ఐ

రామభద్రపురం, మార్చి 27, ప్రభాతవార్త



మెయిన్‌రోడ్డు బైపాస్ నుంచి బొబ్బిలి రోడ్డు జంక్షన్ వరకు ఇరుబైపుల ఉన్న ఆక్రమణలను తొలగించుటకు శ్రీకారం చుట్టారు. గురువారం ఆక్రమణలో ఉన్న అందరితో సిఐ నారాయణరావు, ఎస్ఐ వెలమల ప్రసాద్‌రావు తహసీల్దార్ ఏ.సులోచనరాణి జెఇ మాట్లాడుతూ రెండు వైపులా 20 అడుగుల లోపల ఉన్న షాపులు తొలగించడం జరుగుతుందని హెచ్చరిక చేశారు. ఇవి ప్రజలకు వాహనాలకు అంతరాయం కలుతుందని గట్టిగ చెప్పారు.ఎవరైనా నిబంధలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాతీయ రహదారికి ఇరువైపుల ఉన్న ఆక్రమణలను తొలగించుటకు చర్యలు సిఐ నారాయణరావు రామభద్రపురం మెయిన్‌రోడ్డు బైపాస్ నుంచి బొబ్బిలి రోడ్డు జంక్షన్ వరకు ఇరు వైపులా ఉన్న ఆక్రమణలను తొలగించుటకు శ్రీకారం చుట్టారు. గురువారం ఆక్రమణలో ఉన్న అందరితోసిఐ నారాయణరావు, ఎస్ఐ వెలమల ప్రసాద్‌రావు తహసీల్దార్ ఏ.సులోచనరాణి జెఇ మాట్లాడుతూ రెండు వైపులా 20 అడుగుల లోపల ఉన్న షాపులు తొలగించడం జరుగుతుందిఅని హెచ్చరిక చేశారు. ఇవి ప్రజలకు వాహనములకు అంత రాయము కల్గుతుందని గట్టిగ చెప్పారు. ఎవరు అయిన నిబంధాలను పాటించాని యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం, మార్చి 27 ప్రభాతవార్త :

మండలంలోని జిన్నాం విద్యుత్ ఉప కేంద్రంలో ఈనెల 28వ తేదీన శుక్రవారం మరమ్మతు పనులు చేపడుతున్న కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జిన్నాం, ముచ్చర్ల, ఎం.కొత్తవలస, రంగుపురం, రామన్నపేట, లోగీశ, లింగాలవలస, తుమ్మికాపల్లి, కెంగువ, మల్లునాయుడుపేట, కొండపేట, వేమలి గ్రామాల్లో విద్యుత్కు అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి కార్యనిర్వాహక ఇంజనీర్ ఏ. అనంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

# మానవీయత సేవలు అభినందనీయం : మాజీ విప్ గద్దె బాబురావు

చీపురుపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :



మానవీతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ మాజీ విప్ గద్దె బాబురావు అన్నారు. మానవీతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బి.వి గోవిందరాజులు ఆధ్వర్యంలో గురువారం నాడు చీపురుపల్లి లోని పాండురంగ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా ఆంజనేయపురం ఆర్టీసీ కాంప్లెక్స్ రైల్వే స్టేషన్ సమీపంలో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె అనురాగ్, రౌతు నారాయణరావు, మీసాల శ్రీధర్, గుడివాడ నారాయణరావు, సూరి రవి, ఉంగరాల లచ్చయ్య, వి బి కోటేశ్వరరావు, హెచ్ కాంతారావు, పనస రవి తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ కోసం పేదల ఎదురుచూపులు

శృంగవరపుకోట, మార్చి 27 ప్రభాతవార్త :




ఎస్.కోటలో అన్న క్యాంటీన్ ఎప్పుడు ఏర్పాటు చేస్తారని పేదలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అన్న క్యాంటీన్ ఏర్పాటు కోసం పాత బస్టాండ్‌లో రెండు నెలలు క్రితం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, జడ్పీ సీఈఓ కలిసి స్థలాన్ని పరిశీలించిన సంగతి అందరికీ తెలిసిందే.పాత బస్టాండ్ లో అయితే కూరగాయల దుకాణాలు, ఫిష్ మార్కెట్ తదితర దుకాణాలు ఉండడంతో అక్కడ పేదలకు అన్న క్యాంటీన్ అనుకూలంగా ఉంటుందని స్థలాన్ని పరిశీలించారు. అయితే క్యాంటీన్ ఏర్పాటుకు స్థలం ఉన్నప్పటికీ ఇంకా జాప్యం జరగడంతో పేదలు ఒకింత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్యాంటీన్ ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని పేదలు కోరుతున్నారు.

# తోటపల్లి దేవుణ్ణి రక్షించుకుందాం.. పలు గ్రామాల ప్రజల తీర్మానం

గరుగుబిల్లి, మార్చి 27 ప్రభాతవార్త :



దశాబ్దాలుగా పూజలందుకుంటున్న తోటపల్లి దేవాలయ వెంకటేశ్వరస్వామి దేవాదాయశాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుం టామని తోటపల్లి పరిసర గ్రామాల ప్రజలు తీర్మానం చేశారు. దేవాలయం పునర్నిర్మాణం చెందుతున్న దశలో ఆక్రమణలు తొలగించి న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. దేవాలయానికి రిటైర్డ్ స్టేషన్ మాష్టర్ మార్కొండ అప్పలస్వామి దానమిచ్చిన 44 సెంట్ల స్థలంలో హద్దులు లేవన్న కారణంతో దేవాలయ మాజీ ఉద్యోగి దేవాలయ ప్రాంగణంలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న కూడా దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి.వి.సూర్యనారాయణ తనకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై సమావేశం తప్పుబట్టింది. అదేవిధంగా 50 సంవత్సరాలుగా దేవాలయం అనుభవంలో ఉన్న స్థలంలో పేదవారికి షాపులు కట్టిస్తే ఆ షాపులలో రెండింటిని ఫిర్యాదుదారులకు ఇవ్వాలని ఒత్తిడి తీసుకొస్తూ కనీసం సాక్షులను కూడా సంప్రదించకుండా ఏకపక్షంగా విచారణ చేసిన గరుగుబిల్లి తహసీల్దార్ వర్గంపై పైఅధికారులకు తెలియజేయాలని కూడా సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్, ఆవాల కన్నయ్య, స్థానిక ఎంపిటిసి మరడాన సింహాచలం, సంతోషపురం సర్పంచ్ అంబటి రాంబాబు, నీటి సంఘం అధ్యక్షుడు, మాజీ తోటపల్లి టెంపుల్ ఛైర్మన్ సత్యంనాయుడు, చినబుడమ మాజీ సర్పంచ్ వెంకటనాయుడు, తెలుగుదేశం జియ్యమ్మవలస మండల పార్టీ అధ్యక్షులు తాతబాబు, వైసీపీ నాయకుడు గౌరునాయుడు, మాజీ సర్పంచ్‌లు పకీరు నాయుడు, క్రిష్ణమూర్తి,వాసు నాయుడు, మాజీ రెవెన్యూ అధికారి సూర్యనారాయణ, దాతలు కిమిడి శ్రీరామమూర్తి, మెరుగుని ప్రకాష్, సరళా, వాలంటీర్లు ప్రశాంతి, యామిని బృందం, కరణం సింహాచలం,పకీరునాయుడు, సత్యం మాస్టారు, స్వామినాయుడు,గౌరీపురం, గిజబ, ఖడ్గవలస, నందివానివలస, పిట్టలమెట్ట, రావివలస తదితర గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.


# నిరుద్యోగ యువతకు లోన్లు పంపిణీ

రామభద్రపురం, మార్చి 27 ప్రభాతవార్త :

మండలంలోని బి.సి, ఇబిసిలకు సంబంధించిన లోన్లకు ఇంటర్వ్యూలు ఈ నెల 28వ తేదీన ఉదయం పది గంటలకు జరుగుతుందని ఎంపిడిఓ రత్నం తెలిపారు. రామభద్రపురం మండలానికి సంబంధించి అన్ని గ్రామ పంచాయితీల నుంచి రుణాలకు దరఖాస్తుచేసుకున్న దరఖాస్తు దారులు క్యాస్ట్, నెటివిటి, ఇన్‌కం, రేషన్‌కార్డు, ఆధార్, బ్యాంకు పాసుపుస్తకం, విద్యార్హత ధృవీకరణ పత్రాలు జెరాక్స్‌లను తేవాలని ఆమె పేర్కొన్నారు.

# ఇక్కడే కారు పార్క్ చేస్తాం... మమ్మల్ని ఎవడ్రా ఆపేది...!!.

సాలూరు, మార్చి 27 ప్రభాతవార్త :



పట్టణంలో ఎవరికైనా కారు ఉండి పార్కింగ్ ప్లేస్ లేక పోతే మీరు దర్జాగా వచ్చి మీ వాహనాన్ని ఉచితంగా పార్కింగ్ చేసుకోవచ్చు మిమ్మల్ని ఎవరూ ఆపే వారులేరు. ఇదేదో సంక్షేమ పథకం అనుకుంటే తప్పులో కాలే సినట్లే ఈ చిత్రం కొద్దిగా మనసుపెట్టి చూస్తే మీకు అర్థమైపోతుంది. అదేనండి మాన పురపాలక కార్యాలయం ఇక్కడ అధికారులు అలాగే సిబ్బంది ఎప్పుడు ఏదో పనిచేస్తున్నట్టు బిజీలోనే ఉంటారు. కాకపోతే పట్టణ అభివృద్ధి మాత్రం శూన్యం ఇది ఇలావుంటే ఈ మున్సిపల్ కార్యాలయం మట్టుకుపోయిన బ్యాంకుల్లో ఉద్యోగం వెలగ బెడుతున్న అధికారులు కార్లను అలాగే సిబ్బంది ద్విచక్ర వాహనాలను ఇంకా పేకాట బ్యాచ్ వీళ్లు మాత్రం రాత్రిపూట మాత్రమే కారు పార్కింగ్ చేసుకోవానికి మున్సిపల్ కార్యాలయం ఆవరణ పార్కింగ్ ప్లేస్ అడ్డాగా మారింది. ఇక్కడ కాలయాపన కబుర్లు తప్ప ఈ కార్లు ఎవరివి ఎందుకు ఇక్కడ పెడుతున్నారో ఏ అధికారి మచ్చుకైనా ఇంతవరకు కనపడలేదేవిటి ఇప్పటికే మీకు క్లారిటీ వచ్చేసి ఉంటాది.

# పోషణ బీ పడాయి బీ కార్యక్రమం

మక్కువ మార్చి 27 ప్రభాతవార్త:

మక్కువ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "పోషణ భీ పడాయి భీ" కార్యక్రమాన్ని సీడీపీ బి.అనంతలక్ష్మి ఆధ్వర్యంలో మక్కువ మండలంలో గల అంగన్వాడీ కార్యకర్తలు అందరికి నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంఈఓ 1 సత్యనారాయణ, ఎంఈఓ 2 శ్యామసుందర్,హాజరవ్వడం జరిగింది. 0 నుండి 6 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలు అందరికి పోషణ విద్య అందించడం ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ శిక్షణ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ పి. రాజశ్రీ, లీలావతి, అష్టలక్ష్మి, పార్వతి, ఇందిర రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించడం జరిగింది.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

పార్వతీపురం, మార్చి 27 ప్రభాతవార్త :

ద్విచక్ర వాహనాల దొంగని సాంకేతిక నైపుణ్యం (సిసి ఫుటేజ్) ఆధారంతో పట్టణ పోలీసులు జిల్లా సిసిఎస్ బృందాలు సంయుక్తంగా పట్టుకున్నందుకు ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అభినందించారు. శుక్రవారం పట్టుకున్న వాహనాల వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితుడు నిమ్మల శివాజీ గుమ్మలక్ష్మీపురం గ్రామం చెందినవాడని ఇతను గతకొంత కాలంగా రద్దీగల ప్రదేశాలలో పార్క్ చేసిన మోటార్ సైకిళ్లను లక్ష్యంగా చేసుకుని ద్విచక్ర వాహనాల దొంగతనం నేరాలకు పాల్పడుతున్న నిందితుడిని పట్టుకుని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి సుమారు 07 లక్షల విలువగల 17 ద్విచక్ర వాహనాలు స్వాదీనం చేసుకున్నామన్నారు. ద్విచక్ర వాహనాల దొంగతనం జరిగే ప్రదేశాలలో ఉన్న సిసిపుటేజ్‌లను పరిశీలించగా, ఒక వ్యక్తి నడిచి రైల్వేస్టేషన్ వైపు వచ్చి తిరిగి మోటార్ సైకిల్‌పై రైల్వేస్టేషన్ నుండి వెళ్ళడం గమనించి మార్గంలోని కనెక్టింగ్ సిసిటివి ఫుటేజ్‌లను అన్నింటిని పరిశీలించగా మోటార్ సైకిల్ మోడల్,రిజిస్ట్రేషన్ నంబర్ స్పష్టమైన దృశ్యాన్ని నిందుతుడి స్పష్టమైన ముఖచిత్రాన్ని గుర్తించి, అతనిని నిజమైన నేరస్తుడిగా నిర్ధారించి అతని ఆచూకి కోసం ప్రత్యేక బృందాలు గాలించగా, వారికి వచ్చిన సమాచారం మేరకు పార్వతీపురం పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద నిందితుడిని పట్టుకున్నారన్నారు. నిందుతుడు కొన్ని పాత బైక్ తాళాలును సేకరించి ఆ తాళాలును తన దగ్గర ఉంచుకుంటాడు. నిందితుడు అప్పుడప్పుడు పార్వతీపురానికి, విజయనగరం లాంటి ఇతర ప్రాంతాలకు బస్సులో వెళ్తుంటాడు. అక్కడ ఉన్న టీ స్టాళ్లు, ఆర్టీసీ కాంప్లెక్స్‌లు, రైల్వే స్టేషన్లు, దేవాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రి వంటి రద్దీగా ఉండే ప్రాంతాల్లో పార్క్ చేసిన మోటార్ సైకిళ్లను గమనిస్తూ తన వద్ద ఉన్న తాళాలుతో ప్రయత్నించి ఆ తాళాలు ఏదైనా మోటార్ సైకిల్‌తో సరిపోలితే, అతను ఆ మోటార్ సైకిల్‌ను స్టార్ట్ చేసి, అక్కడి నుండి దొంగతనంగా తీసుకునివెళ్లి, ఆ మోటార్ సైకిల్‌ను రూ.3,000 నుండి 5,000 ధరకు అమ్ముతాడు. ఆ డబ్బుతో అతను తనచెడువ్యసనాలకు ఖర్చు చేస్తుంటాడన్నారు. స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం పట్టణానికి చెందినవి 07, సీతానగరం పోలీస్ స్టేషన్ చెందినది 01. విశాఖపట్నంలోని హార్బర్ పి.ఎస్. నుంచి 01 నమోదయ్యాయి. మిగతా నాలుగు ఇంటి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు. నిందితుడిని పట్టుకున్న పార్వతీపురం టౌన్ సిఐ మురళీధర్, సిఐ అప్పారావు, పార్వతీపురం టౌన్ ఎస్.ఐ గోవిందరావు, వెంకటేష్, రాజేశ్వరరావు, శిది మల్లేశ్వరరావు, సిసిఎస్ బృందం ఎస్సై పి.తిరుపతి రావు, పిసిలు పి.ఉదయ భాస్కరబాబు, పి.భాస్కర్, ఎన్.బాలకృష్ణ ఈ పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న సత్యారావు సన్మానం

కొత్తవలస, మార్చి 27 ప్రభాతవార్త :



మండలంలోని వియ్యంపేటలో వైద్యాధికారులు డా.గోపాలకృష్ణ, డా.సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో సూపర్వైజర్స్, ఎమ్.ఎల్.హెచ్.పిలు, ఏ.ఎన్.ఏమ్‌లు కలిపి ఇటీవల జిల్లాలో ఉత్తమ హెల్త్ అసిస్టెంట్‌గా లోగిశ సత్యారావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ జీవనరాణి జిల్లా టీబీ అధికారి డా.రాణి ఆధ్వర్యంలో బెస్ట్ హెల్త్ అసిస్టెంట్‌గా అవార్డు అందుకున్నారు. గురువారం పీహెచ్‌సి లో ఘనంగా సన్మానించి అభినందించారు. సత్యారావు సేవలు కొనియాడుతూ అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

# ఆన్‌లైన్‌లో మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ

గజపతినగరం, మార్చి 27 ప్రభాతవార్త



వ్యాపారులు ఆన్‌లైన్‌లో లావాదేవీలలో జరిగే మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి రమణ అన్నారు. గురువారం ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ, స్థానిక వర్తక సంఘం సంయుక్తంగా సిఐ రమణ, ఎస్ఐ కె.లక్ష్మణరావులను సత్కరించారు. ఇటీవల గజపతినగరంలోని ఎనిమిది దుకాణాల్లో జరిగిన చోరి కేసుల చేధనలో విశేష ప్రతిభ కనబరిచిన సిఐ రమణ, ఎస్ఐ లక్ష్మణ రావులను సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పూసర్ల మోహన్ ఈ సందర్భంగా అన్నారు. అనంతరం సిఐ రమణ మాట్లాడుతూ, ఈ ఏడాది దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ లావాదేవీలు కారణంగా వ్యాపారులు, ఇతర వర్గాలు ఎనిమిది వేల కోట్ల రూపాయలు నష్టపోయారని అన్నారు. ఆన్‌లైన్ లావాదేవీలలో జరిగే మోసాలను కూలంకుశంగా వివరించారు. చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండవచ్చునన్నారు. అలాగే గంజాయి మత్తులో పడి చాలామంది విద్యార్థి దశలోనే తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్.ఐ లక్ష్మణరావు మాట్లాడుతూ, గజపతినగరం వ్యాపారస్తులు ప్రతి నాలుగైదు దుకాణాలకు ఒక వాచ్‌మేన్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. తమ సేవలను గుర్తించి సత్కరించిన ఆర్యవైశ్యులకు ఈ సందర్భంగా సిఐ రమణ, ఎస్ఐ లక్ష్మణరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి కుసుమంచి సుబ్బారావు, తవ్వ మోహన్రావు ,జిల్లా అధ్యక్షులు పూసర్ల మోహన్ ,స్థానిక అధ్యక్షులు ఉప్పల ఈశ్వరరావు,వర్తక సంఘం అధ్యక్షులు ఆరిశెట్టి శంకర్రావు, కొల్లా సాంబమూర్తి, ఆరిశెట్టి ఏడుకొండలు, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

# ఇంటర్వ్యూలు నిర్వహించిన తోటపల్లి బిఎం

గరుగుబిల్లి, మార్చి 27 ప్రభాతవార్త :



బి సి కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయనున్న సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈమేరకు గరుగుబిల్లి, తోటపల్లి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్‌బ్యాంక్, గరుగుబిల్లి స్టేట్‌బ్యాంక్, రావివలస యూనియన్‌బ్యాంక్ పరిధిలోని గ్రామాలకు సంబంధించి సబ్సిడీ రుణాలు మంజూరు నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలను బ్యాంక్ అధికారులు వి.వి.ఆర్.రెడ్డి, సంతోష్ కుమార్ తదితరులు ఇంటర్వ్యూలను నిర్వహించారు. మండలానికి సంబంధించి 434 మంది సబ్సిడీ రుణాలు మంజూరు నిమిత్తం దరఖాస్తులు చేసుకున్నారని మండలపరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి తెలిపారు.అయితే మండలానికి ప్రభుత్వం 108 యూనిట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఈవోపిఆర్‌డి ఎల్.గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# కూలీల బతుకులతో ఆడుకుంటున్న కూటమి ప్రభుత్వం

## ఆందోళనకు సిద్ధమంటున్న వైసీపీ నేతలు


చీపురుపల్లి, మార్చి 27, ప్రభాతవార్త :



వంద రోజుల పనులు చేసిన ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించకుండా కూటమి ప్రభుత్వం కూలీల బతుకులతో ఆటలాడుతున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతంలు అన్నారు. గురువారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ 100 రోజులైనా ఉపాధి హామీ పనులు వేతనదారులకు వేతనాలు చెల్లించని దుర్మార్గపు కూటమి ప్రభుత్వం తీరుపైన తాము నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పింఛన్ల కోసం అర్హులైన కూడా ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకున్న వారికి కనీసం పింఛన్లు అందజేయడం లేదన్నారు. నిరుపేదలైన వితంతువులు వృద్ధుల పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని ఈ సందర్భంగా వారు వివరించారు. చీపురుపల్లి మండలంలో సుమారు 250 మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. వారికి పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు తొమ్మిది నెలలు పూర్తయిన చీపురుపల్లి మండలంలో అర్హులైన సుమారు 234 మంది వితంతువులు,వృద్ధులు ఆన్‌లైన్ చేసి పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. గత ప్రభుత్వం వైయస్సార్ సిపి మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఆరునెలలకు ఒకసారి కొత్త పింఛన్లు ఇచ్చేటట్లు విధానం ఉండేదన్నారు.ఉపాధి వేతన దారులకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించుకుంటే ప్రజల తరఫున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. వైఎస్సార్ సిపి నాయకులు నిమ్మలవలస వైస్ ప్రెసిడెంట్ తమ్మిన కృష్ణ, మాజీ సొసైటీ అధ్యక్షులు రేవల్ల సత్తిబాబు, స్కూల్ కమిటీ ఛైర్మన్ గవిడి సురేష్, కంది దుర్గారావు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ప్రభాత్ కుమార్, గురాన జన, మహంతి మురళి, డబ్బాడ ఆనంద్, వెంకీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నేత రేగానకు ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పదవి

నెల్లిమర్ల, మార్చి 27, ప్రభాతవార్త



వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నెల్లిమర్ల మండలం సీతారామునిపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు రేగాన శ్రీనివాసరావును పార్టీ అధిష్టానం మరోసారి నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. శ్రీనివాసరావు వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అలాగే వైసిపి ప్రభుత్వంతో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. రేగానకు రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధిగా మరోసారి నియమించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరో సారి రాష్ట్ర స్థాయి పదవి ఇవ్వడం పట్ల ఆనందంగా ఉందని అన్నారు. పార్టీ అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. తనకు పదవి వచ్చేందుకు సిఫార్సు చేసిన జిల్లా పెద్దలకు, రాష్ట్ర పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతుల తెలుపుతున్నట్లు శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ఎస్.పి. శైలజ, శుభలేఖ సుధాకర్‌లకు జీవిత సాఫల్య పురస్కార ప్రదానం

విజయనగరం, మార్చి 27 ప్రభాతవార్త ప్రతినిధి :



ప్రముఖ సినీ నేపథ్య గాయని ఎస్.పి. శైలజ, సినీ నటులు శుభలేఖ సుధాకర్‌లకు శ్రీ గురునారాయణ కళా పీఠం జీవిత సాఫల్య పురస్కారం అందజేయనున్నామని కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ గాయకులు బి.ఎ.నారాయణ తెలిపారు. ఏప్రిల్ 1న విజయనగరంలోని ఆనంద గజపతి కళాక్షేత్రంలో కళాపీఠం నాల్గవ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా వారికి పురస్కారం అందజేయనున్నామని వెల్లడించారు. విజయనగరంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వార్షికోత్సవ వివరాలను ఆయన వివరించారు. కళా పీఠం వార్షికోత్సవాలలో భాగంగా ఇప్పటి వరకు లలిత సంగీత దర్శకులు బండారు చిట్టిబాబు, సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్, మధుర గాయని పి సుశీల, సంగీత దర్శకులు మణిశర్మలకు పురస్కారాలను అందచేశామని తెలిపారు. ఇదే క్రమంలో ఈ ఏడాది ఎస్.పి. శైలజ, శుభలేఖ సుధాకర్‌లతో పాటు తబల విద్వాన్ బగ్గాం ధనుంజయను కళా పీఠం ఆధ్వర్యంలో సత్కరించనున్నామని నారాయణ తెలిపారు. నాల్గవ వార్షికోత్సవ వేడుకలలో విశిష్ట అతిథిగా పద్మభూషణ్, గాన కోకిల పి సుశీల పాల్గొనడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగే సభా కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, మాజీ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి, సీనియర్ పాత్రికేయులు ఇమంది రామారావు పాల్గొంటారని తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి కళా పీఠం విద్యార్థుల గానంతో వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో కళా పీఠం కోశాధికారి బి పద్మావతి,మారుతి శ్రీనివాసరావు, వైవివి సత్యనారాయణ( అబ్బులు),గాయని సురభి శ్రావణి, కళా పీఠం సభ్యులు సీహెచ్ రామచంద్రశేఖర్, చీకటి చంద్రిక,ఎస్. సూరినాయుడు,బి. నాగేంద్ర ప్రసాద్ కూడా పాల్గొన్నారు.

# ఆలయ హుండీలు లెక్కింపు

మక్కువ, మార్చి 27 ప్రభాతవార్త :



శంబర గ్రామంలో ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవతగా వెలుగొందుతున్న శంబర పోలమాంబ అమ్మవారి దేవస్థానం జాతర ఉత్సవంలో భాగంగా 8వ మంగళవారం నుండి 9వ మంగళవారం వరకు ఆలయ హుండీలను దేవాదాయశాఖ జిల్లా ఉన్నతాధికారులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి, గ్రామ పెద్దలు, సేవకులు సమక్షంలో హుండీలును గురువారం లెక్కించారు. చదురుగుడి హుండీలు ద్వారా రెండు లక్షలు 94 వేల 984 ఆదాయం వచ్చింది. వనంగుడి హుండీల ద్వారా ఒక లక్షా 16వేల 204 ఆదాయం వచ్చింది. మొత్తం ఆదాయం రూ నాలుగు లక్షల 11 వేల 188 రూపాయలు వచ్చింది. ఈ హుండీలు లెక్కింపు కార్యక్రమంనకు పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయశాఖ అధికారి ఎస్.రాజారావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి వి.వి సూర్యనారాయణ గ్రామ సర్పంచ్ వెదుళ్ల సింహాచలవమ్మ, మాజీ ఛైర్మన్ దాలినాయుడు, వైస్‌ఛైర్మన్ అల్లు వెంకటరమణ, ఉత్సవ కమిటీ ఛైర్మన్ నైదాన తిరుపతిరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డు లబ్ధిదారుల్లో ఈకేవైసి గుబులు

గరివిడి, మార్చి 27 ప్రభాతవార్త :

రేషన్‌కార్డు లబ్ధిదారుల్లో ఈకేవైసి గుబులు పట్టుకుంది. ఈకేవైసి నమోదుకి గడువు సమీపిస్తుండటంతో లబ్ధిదారుల్లో ఆందోళన మొదలైంది. సచివాలయం, రేషన్‌షాప్‌ల వద్దకు రేషన్ లబ్ధిదారులు పరుగులు పెడుతున్నారు. ఈ నెల 31 ఈకేవైసి నమోదుకి తుది గడువు కావడంతో కార్డు దారులు తమకు రేషన్ నిలిచి పోతుందేమోనన్న భయంతో వారు వేదనకు లోనవుతున్నారు. కార్డుల్లో ఉన్న ఐదేళ్ళ చిన్నారులకు ఈకేవైసి నమోదు కావడంలేదు.అలాగే సాంకేతిక లోపం తలెత్తుతుండటం తో నమోదులో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గతంలో ఆధార్ అప్‌డేట్ జరగకపోవడం, సాఫ్ట్‌వేర్ సమస్యలు తలెత్తిన సందర్భాల్లో కార్డుదారులకు ఈకెవైసి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మండలంలో 58,705 మంది రేషన్ లబ్ధిదారులు ఉండగా 4,829 మంది ఈకేవైసి పెండింగ్‌లో ఉంది. రాష్ట్రంలో ఎక్కడైనా ఈకేవైసి నమోదు చేసుకునే వెసులుబాటు ఉందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. అలాగే ఈకేవైసి నమోదుకి ఈ నెల 31 తుది గడువు అయినప్పటికీ మరికొంత సమయం పొడిగించే అవకాశం ఉందని రెవెన్యూ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే లబ్ధిదారులు మాత్రం ఈ కే వైసీ నమోదు అంశంలో తీవ్ర వేదన తో డీలర్, సచివాలయంకి పయనిస్తున్నారు. ప్రభుత్వం గడువు పొడిగిస్తే రేషన్ లబ్ధిదారులకు కొంత ఉపశమనం కలిగే అవకాశం ఉంటుంది.

# మహిళ రక్షణపై విద్యార్థులకు అవగాహన

కురుపాం, మార్చి 27 ప్రభాతవార్త :



మహిళలు ఆపదలో ఉన్న సమయంలో వారికి వారు రక్షణ పొందటంపై నీలకంఠాపురం పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం నీలకంఠాపురం గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో నీలకంఠాపురం ఎస్.ఐ నీలకంఠరావు ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కల్పించారు. ఆపదల ఉన్న సమయంలో తనకు తాను రక్షణ పొందుతూ ఎదిరించటంపై ట్రైనీ మహిళ సబ్ ఇన్స్పెక్టర్ చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ పురస్కార గ్రహీత బంగారయ్య మాస్టారికి ఘన సత్కారం

నెల్లిమర్ల, మార్చి 27, ప్రభాతవార్త



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, ఉపాధ్యాయ రత్న పురస్కారాలు అందుకున్న మండలంలోని తంగుడుబిల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్యకు ఆ పాఠశాలలో గురువారం ఘన సత్కారం జరిగింది. హైదరాబాద్‌కు చెందిన సర్వేజనా సుఖినోభ వంతు సంస్థ ప్రతినిధులు ఈ అవార్డుకు ఎంపిక చేసి ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్ర మంలో ఆ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్, హైకోర్టు రిటైర్డ్ జడ్జి జి.చంద్రయ్య, మరో రిటైర్డ్ జడ్జి పిఎస్ నారాయణ చేతుల మీదుగా బంగారయ్య మాస్టార్ని ఘనంగా సత్కరించి పురస్కారాలను అందజేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం ఆ పాఠశాలలో విద్యార్దుల తల్లిదండ్రుల కమిటీ (పిఎంసి) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రొంగలి సత్యం, పిఎంసి కమిటి ఛైర్మన్ పల్లి శ్రీను తదితరులు బంగారయ్య మాస్టార్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారయ్య మాస్టారికి జాతీయ స్థాయి పురస్కారం లభించడం పట్ల పాఠశాలకు, జిల్లాకు కీర్తి ప్రతిష్టలు పెరిగాయని అన్నారు. విదుల్లో అంకిత భావం, బోధనలో నూతన ఒరవడి మాస్టార్ని ఉన్నత స్థితికి చేర్చాయని అన్నారు. మాస్టారి సేవా దృక్పథం మిగిలిన ఉపాధ్యాయులకు ఆదర్శనీయమని సత్యం, శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్చి 28,ఏప్రిల్ 2 తేదీల్లో బిసి రుణాలకు ఎంపిక కార్యక్రమం

నెల్లిమర్ల, మార్చి 27 ప్రభాతవార్త

బిసి రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 28వ తేదీన ఉదయం, మద్యాహ్నాం, అలాగే ఏప్రిల్ 2వ తేదీన ఉదయం, మద్యాహ్నాం బ్యాంకర్లతో ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.రామకృష్ణంరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వల్లూరు, పెదతరిమి, మల్యాడ, బొప్పడాం, పినతరిమి, అలుగోలు, తమ్మాపురం, ఎన్,ఆల్తిపాలెం, ఒమ్మి, మధుపాడ, జోగిరాజుపేట, గుషిణి గ్రామాలకు చెందిన దరఖాస్తు దారులకు 28న ఉదయం 10 గంటలకు, ఎటిఅగ్రహారం, సారిపల్లి, రామతీర్థం, నీలంరాజుపేట, తంగుడుబిల్లి, సతివాడ గ్రామాల వారికి మద్యాహ్నాం 2 గంటలకు బ్యాంకర్లతో సమావేశం జరుగుతుందని తెలిపారు. అలాగే కొండగుంపాం, గరికిపేట, పూతికపేట, మొయిద, పెదబూరాడపేట,పారసాం, బూరడపేట గ్రామాల దరఖాస్తు దారులకు 2వ తేదీన ఉదయం 10 గంటలకు, కొండవెలగాడ, చంద్రంపేట, ఎల్ఎన్‌పురం, దన్నానపేట, కోరాడపేట, గొర్లెపేట, కొత్తపేట, సీతారామునిపేట, టెక్కలి, డి.నెలివాడ గ్రామాల దరఖాస్తు దారులకు ఆ రోజు మద్యాహ్నాం 2 గంటలకు ఈ ఎంపిక కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు కులం, ఆదాయం సర్టిఫికేట్‌లు, రైస్‌కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస_కాలతో హాజరు కావాలని ఎంపీడీఓ రామకృష్ణంరాజు తెలిపారు.

## నేడు రోజువారీ మార్కెట్ ఆశీల వేలం పాటకు సర్వం సిద్ధం



కొత్తూరు, మార్చి 27, ప్రభాతవార్త

మండల కేంద్రం కొత్తూరు మరియు కర్లెమ్మ గ్రామ పంచాయతీలలో 2025-26 సంవత్సరానికి గాను రోజు వారీ మార్కెట్ ఆశీలు వసూలు చేసుకునే బహిరంగ వేలంపాటలకు సర్వం సిద్ధమని స్థానిక మండల పరిషత్ విస్తరణాధికారి వసంతకుమారి బుధవారం తెలిపారు. ఈ నేపథ్యంలో కొత్తూరు గ్రామ పంచాయతీ మార్కెట్ బహిరంగ వేలం పాటను ఈ నెల 28 శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. అలాగే కర్లెమ్మ గ్రామ పంచాయతీలోని మార్కెట్ బహిరంగ వేలం పాటను ఈ నెల 29 శనివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన



కొత్తూరు, మార్చి 27, ప్రభాతవార్త

విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తులను నాశనం చేసుకోవద్దని కొత్తూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లోకేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని మహసింగి శివారున గల శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ లోకేశ్వరి మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణతో మెలుగుతూ ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆమె పలు సూచనలు చేశారు. విద్యార్థి దశ జీవితంలో చాలా కీకమైన దశ అని ఆ దశలో ఏ చిన్న తప్పుడు ఆలోచన చేసినా దాని ప్రభావం జీవితాంతం వెంటాడుతుందని తెలిపారు. కావున విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అలాగే శ్రీవెంకటేశ్వర విద్యాసంస్థల అధినేత గేదెల కృష్ణారావు మాట్లాడుతూ ఈనాటి కాలంలో విద్యార్థులు, యువత, మత్తు పదార్థాలకు లోనౌతూ చెడు మార్గాల బాట పడుతున్నారన్నారు. క్రమశిక్షణతో మంచి నడవడికతో మంచి భవిష్యత్తును పొందుతూ ఉన్నత స్థానాలకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, పోలీస్ శాఖ సిబ్బంది, తెలుగు అధ్యాపకులు రామరాజుతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరితగతిన మండలస్థాయి కమిటీలు



నందిగాం, మార్చి 27 ప్రభాతవార్త

వైసీపీ అనుబంధ విభాగాలు మండలస్థాయి కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా కమిటీలు అనుబంధ విభాగాలు పూర్తయ్యాయని అన్నారు. నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండలస్థాయి కమిటీల ఏర్పాటుపై దృష్టి సారించాల న్నారు. గ్రామస్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. టీడీపీ కూటమి ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. తిలక్ మాట్లాడుతూ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దృష్టి తీసుకెళ్లడం, అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించి కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, అట్లా రాహుల్‌కుమార్, పోలాకి మోహనరావు, ఉప్పాడ తమ్మయ్య, ఎం.దుర్యోధనరావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు ఫిర్యాదుతో అంబకండిలో ఆర్డీఓ గ్రామసభ



రేగిడి, మార్చి 27 ప్రభాతవార్త

మండలంలోని అంబఖండి గ్రామంలో భూ రీసర్వే మాకు వద్దంటూ, రైతులకు ఉపయోగపడని భూ రీసర్వేలు మాకు ఎందుకని రైతులు చీపురుపల్లి ఆర్డీఓ సత్యవాణి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన కలక్టరేట్ స్పందనలో రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ స్పందించి చీపురుపల్లి ఆర్డీఓ సత్యవాణికు పూర్తిస్థాయిలో గ్రామసభలు నిర్వహించి రైతులకు భూసర్వేపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆర్డీఓ సత్యవాణికు పూర్తిస్థాయిలో గ్రామసభలు నిర్వహించి రైతులకు భూసర్వేపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆర్డీఓ గ్రామాన్ని సందర్శించి సచివాలయంలో రైతులకు గ్రామసభలు నిర్వహించారు. భూరీసర్వే మాకు వద్దంటూ రైతులు ఆర్డీఓకు విన్నవించారు. ఏ రైతు సాగులో ఉంటే ఆ రైతకు మ్యుటేషన్ ప్రక్రియ చేసి భూదస్త్రాలు ఇప్పించాలని రైతులు కోరారు. భూరీసర్వేపై ఎన్నో సమస్యలు వస్తున్నాయని అందుకు భూరీసర్వే కాకుండా పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్స్, వన్ బి భూదస్త్రాలు ఆధారంగా ఎప్పటిలాగే మ్యుటేషన్ చేసి ఎవరి భూములు వాళ్లకి సరిచ ఏసి పట్టాలు ఇవ్వాలని రైతులు కోరారు. గ్రామ క్రియచీటిల దస్త్రాల్లో నమోదు కాని భూసర్వే నంబర్లు ఒక రైతు యొక్క భూమి వేరొక రైతు వన్‌బిలో పేరు ఉంటే ఎన్‌ఓసిలు, పంచనామాలు, గ్రామ పెద్దల సమక్షంలో ఒప్పందం పత్రాలు ఇస్తామని చెప్పినప్పటికీ ఆర్డీఓ నిరాకరించడంతో రైతులు వాపోయారు. ఈ విషయంపై ఆర్డీఓ రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు మేరకు భూసర్వే ఉంటుందని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా భూరీ సర్వే చేసి వారికి ఖచ్చితమైన విస్తరణ కొత్త పాసుపుస్తకాలు అందజేసేందుకు బాధ్యత తీసుకుంటామన్నారు. ఏది ఏమైనా రైతు ఉన్న భూదస్త్రాలు, పాస్‌పుస్తకాలు ప్రాప్తికి నిరర్ధన విస్తరణ బట్టి కొత్తవి మంజూరు చేస్తామన్నారు. రైతులకు ఎటువంటి సమస్య లేకుండా పట్టాలు అందజేస్తామని చెప్పారు. భూసర్వే తప్పనిసరిగా చేస్తామని, ఈ సర్వేలో ప్రతి రైతు సహకరించాలని కోరారు. ఈ గ్రామసభలో తహశీల్దార్ ఎస్.చిన్నారావు, డిఎల్ఎస్ఓ కె.రమణమూర్తి, సర్పంచ్ లక్ష్మి గోవింద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సంపద పరిరక్షణకు గిఫ్ట్ సెలెక్ట్

ఎచ్చెర్ల, మార్చి 27 ప్రభాతవార్త

సంపదను కాపాడుకోండి ద్రవ్యోల్బణాన్ని నిర్వహించడానికి ఐసిఐసిఐ ప్రు గిఫ్ట్ సెలెక్ట్ ఎంతగానో తోడ్పడుతుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. నేటి అశిత్రత ఆర్థిక వాతావరణంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని నిర్వహించడానికి, మార్కెట్ హెచ్చుతగ్గులను అధిగమించడానికి, ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి వ్యక్తులకు సహాయపడే రీతిలో అదనపు ఆదాయ ప్రవాహాన్ని నిర్ధారించడానికి ఆర్థిక ప్రణాళిక ముఖ్యమైనదిగా మారిందన్నారు. ఈ అవసరాన్ని తీర్చడానికి, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ దీర్ఘకాలిక పొదుపు పరిష్కారాన్ని తెచ్చింది. ఐసిఐసిఐ ప్రు గిఫ్ట్ సెలెక్ట్ తీసుకు వచ్చిందన్నారు.

## మూడు దశాబ్దాల గ్రామస్తుల కలను సాకారం చేసిన ఎమ్మెల్యే


### -రెండు కోట్ల వ్యయంతో సిరుసువాడ బిటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



కొత్తూరు, మార్చి 27 ప్రభాతవార్త

గత పాలకుల నిర్లక్ష్యంతో కొత్తూరు మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న సిరుసువాడ గ్రామ రహదారి పూర్తిగా గుంతలమయమై గ్రామస్తులు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు తరచూ ప్రమాదాలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులు నెలకొన్న సంగతి పాఠకులకు తెలిసిన విషయమే. గత ఎన్నికల ప్రచారంలో భాగంగా గెలిచిన మొదటి ఏడాదిలోనే సిరుసువాడ గ్రామానికి రహదారిని నిర్మిస్తానని మాట ఇచ్చి అనుకున్న విధంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నుంచి 2 కోట్లు రూపాయల నిధులను మంజూరు చేయించి గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మూడు దశాబ్దాల సిరుసువాడ గ్రామ ప్రజల కలను సాకారం చేసిన ఘనత పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావుకే దక్కింది. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంజీఆర్ మాట్లాడుతూ ఈ రోజు చాలా ఆనందంగా ఉందని, మీ సహకారంతోనే నేను ఈ రోజు మీ ముందు ఎమ్మెల్యేగా ఉన్నానని, మీ ఆదరాభిమానాలు ఎల్లవేళలా నాపై ఇలానే ఉండాలని విన్నవించారు. అలాగే గ్రామంలో ఎటువంటి దీర్ఘకాలిక సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం తమ గ్రామానికి రహదారిని నిర్మిస్తున్నందుకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాద్, కొత్తూరు గ్రామ సర్పంచ్ ప్రతినిధి పడాల భూషణరావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాదనాయుడు, సిరుసువాడ సర్పంచ్ పోలినాయుడు, ఎంపీటీసీ వెంగల అజయ్, టీడీపీ సీనియర్ నాయకులు మాతల గాంధీ, ఆగతముది అరుణ్‌కుమార్, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి టొంపల తిరుపతిరావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యాప్‌లపై మహిళ సంఘాలు అవగాహన పెంచుకోవాలి



కోటబొమ్మాళి, మార్చి 27 ప్రభాతవార్త

యాప్‌ల వినియోగంపై మహిళ సంఘాలు అవగాహన పెంచుకోవాలని జిల్లా వెలుగు ప్రాజెక్ట్ బ్యాంకు లింకేజీ డీపీఎం ఎ.నాగలక్ష్మి అన్నారు. సీఈఓ ఆదేశాల మేరకు ఆమె గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళ స్వయం శక్తి సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 2025-26 వార్షిక క్రెడిట్, జీవనోపాధుల ప్రణాళికలు తయారు చేయడానికి ప్రతి ఆరు సంఘాలలో ఒక విద్యావంతురాలు, 'సేవాభావం ఉన్న వారిని ఎన్యుమరేటర్ గుర్తించి వారికి యాప్ వినియోగంపై శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. వెలుగు ఏపీ ఎమ్.శ్రీరాములు, ఏపీఎం శ్రీనివాసరావు, మండల మహిళ సమాఖ్య అధ్యక్షులు మెండ సుశీల, మెట్ట రమణమ్మ, పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం నియోజకవర్గం రూపురేఖలు మారుస్తా: ఎమ్మెల్యే అశోక్‌బాబు



కంచిలి, మార్చి 27 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రోడ్లు లేని గ్రామాలుగా అభివృద్ధి చేసి నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే అశోక్‌బాబు అన్నారు. గురువారం కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామంలో ఒక కోటి 67 లక్షల రూపాయలతో శ్రీరాంపురం గ్రామం నుంచి చుట్టుప్రక్కల ఉండే గ్రామాలకు మూడు కనెక్టివిటీ రోడ్లను శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వంలో పల్లె గ్రామాలు అభివృద్ధి చేయకుండా దోచుకున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ముఖ్యమంత్రి పవనకళ్యాణ్ ఆంధ్ర రాష్ట్రంలో రహదారులకు నిధులు మంజూరు చేశారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదారుల్లో భారీ గుంతలు ఏర్పడి ప్రజలు ఐదు సంవత్సరాల నరకయాతన పడ్డారని కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటగా రమదారులకే ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ఇప్పుడు ఏ గ్రామాల్లో చూసిన రహదారులు కళకళలాడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపురం సర్పంచ్ మాదిన రామారావు, బంగారు కురయ్య, తహశీల్దార్ ఎన్.రమేష్‌కుమార్, ఎంపీడీఓ వి.తిరుమలరావు, ఎస్సై పారినాయుడు, పైల పురుషోత్తంరెడ్డి, పిలక చిన్నబాబు, పైల పురుషోత్తంరెడ్డి, పిలక చిన్నబాబు, మాదిన ప్రదీప్, మద్దిల భాస్కరరావు, దుబ్బ రామయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మర్రిపాటి పూర్ణ, కొర్రాయి కురయ్య, గ్రామస్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చింతాడ వేలంపాట ఖరారు



ఆముదాలవలస, మార్చి 27 ప్రభాతవార్త

మున్సిపాలిటీ ఏడవ వార్డు చింతాడ సంత ఎట్టకేలకు వేలంపాట అధికారులు ఖరారు చేశారు. గురువారం పురపాలక సంఘంలో చింతాడ సంత బహిరంగ వేలం పాట మున్సిపల్ అధికారులు నిర్వహించారు. ముందుగా ఈ వేలంపాటలో సర్కారువారి పాట రూ.7లక్షల 24వేలుగా నిర్ణయించారు. ఈ వేలంపాటలో బోర హరినాథ్, బోర భారతి ఇరువురు పోటీ పడగా చివరకు 7లక్షల 62వేల రూపాయలకు బోర భారతి పాట దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ తమ్మినేని గోవిందరావు మాట్లాడుతూ 2022-23 గాను 6లక్షల 49వేల 260 రూపాయలు, 2023-24 సంవత్సరంగాను 8లక్షల 3వేల రూపాయలు మున్సిపల్ సిబ్బంది చింతాడ సంతలో వసూలు చేశారని తెలిపారు. 2024-25 గాను గతంలో పాడుకున్న బోర హరినాథ్ రూ.7లక్షల 19వేల రూపాయలకు పాట పాడుకున్నారని తెలిపారు. 2025-26 గాను బోర భారతి 7లక్షల 62వేల రూపాయలకు బహిరంగ వేలంపాటలో దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాది సుమారు 38వేల రూపాయలు అదనంగా గత ఏడాది కంటే ఎక్కువగా వచ్చాయని తెలిపారు. దీనికి అదనంగా మూడు శాతం స్లీపర్ చార్జీలు వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సత్యనారాయణ బిసాని, జామి శ్రీనివాసదరావు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా తమ్మినేని శ్రీరామ్మూర్తి



ఆముదాలవలస, మార్చి 27, ప్రభాతవార్త

ఆముదాలవలస మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తొగరాం గ్రామానికి చెందిన తమ్మినేని శ్రీరామ్మూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు వైకాపా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి బుధవారం ఉత్తర్వులు వెల్లడించారు. ఆముదాలవస మండల అధ్యక్షులుగా నియమితులైన శ్రీరామ్మూర్తి గతంలో కూడా రెండు విడతలుగా పార్టీ అధ్యక్షులుగా పని చేశారు. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శ్రీరామ్మూర్తి తెలిపారు. గ్రామాల్లో కార్యకర్తలకు అండగా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తానన్నారు. మండల అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ కురసాల కన్నబాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు తమ్మినేని సీతారాం, నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, రాష్ట్రపార్టీ కార్యదర్శి కిల్లి వెంకట గోపాల సత్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా 'అన్నెపు'



ఆముదాలవలస, మార్చి 27 ప్రభాతవార్త

ఆముదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అన్నెపు సత్యనారాయణ ఎన్నికయ్యారు. గురువారం బార్ అసోసియేషన్ ఎన్నికలు అత్యంత ఉత్కంఠంగా జరిగాయి. బార్ అసోసియేషన్ మొత్తం 67 మంది సభ్యులు ఉన్నారు. అందులో ఓటింగ్‌కు 58 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ జరిగింది. అనంతరం ఓటింగ్ లెక్కింపు చేపట్టారు. ఈ ఓటింగ్‌లో పైడి వరాహ నరసింహులు 26 ఓట్లు వచ్చాయి. అన్నెపు సత్యనారాయణకు 32 ఓట్లు వచ్చాయి. తమ సమీప అభ్యర్థిపై అన్నెపు సత్యనారాయణ ఆరు ఓట్లు మెజార్టీతో గెలుపొందారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాధు ధనుంజయరావు తెలిపారు. అలాగే బార్ ఉపాధ్యక్షులుగా బి.లక్ష్మణరావు, కార్యదర్శిగా బి.గోవిందరావు, జాయింట్ సెక్రటరీగా కె.గణపతి రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ధనుంజయరావు తెలిపారు. అలాగే బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సత్యనారాయణకు సాధు ధనుంజయరావు, కణితి విజయలక్ష్మి భాయి, హనుమంతు ప్రసాదరావు, తమ్మినేని విద్యాసాగర్, కింతలి త్రినాధరావు, తమ్మినేని అన్నమనాయుడు, బూరెల్ల సీతారాం, కె.వి.రమణమూర్తి, పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలో బెంతొ ఒరియా యువకుల ప్రతిభ



కవిటి, మార్చి 27 ప్రభాతవార్త

పార్వతీపురంలో జరిగిన 31వ మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల్లో కవిటి, కంచిలి మండలాల యువకులు దుదిష్టి మజ్జి (తిప్పనపుట్టుగ) 55 కేజీల విభాగంలో మూడవ స్థానం మరియు సునీల్ దొళాయి (సూదిపుట్టుగ) 65 కేజీల విభాగంలో 4వ స్థానంలో గెలుపొందారు. ఈ విషయం తెలుసుకున్న ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, విప్ బెందాళం అశోక్‌బాబు తమ పార్టీ కార్యాలయంకు పిలిచి వారికి అభినందనలు తెలియజేస్తూ ఈ బాడీ బిల్డింగ్ రంగంలో ఇంకా పైస్థాయికి ఎదిగి తమ గ్రామానికి మన నియోజకవర్గానికి మంచి పేరు తీసుకు రావాలని కొనియాడారు.

## జిల్లా స్థాయి పోటీల్లో ఇరువురికి బంగారు పతకాలు



కవిటి, మార్చి 27 ప్రభాతవార్త

ఎంపీ యూపి స్కూల్ గొర్లెపాడులో చదువుతున్న పైల హర్షవర్ధన్‌రెడ్డి (8వ తరగతి), పైల హరీష్ (4వ తరగతి)లు పెన్‌కాక్ సిలాట్ ఛాంపియన్‌షిప్-2025 శ్రీకాకుళం జిల్లాస్థాయిలో బంగారు పతకాన్ని సాధిం చినందుకు ఆ విద్యార్థులను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌బాబు రామయ్యపుట్టుగ క్యాంపస్‌లో విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన ఎస్‌కె మార్షల్ ఆర్ట్స్ సోంపేట వారిని అభినందించారు. కవిటి ఎంఈఓ ధనుంజయ మజ్జి పాల్గొన్నారు.


## రామ్‌చరణ్ జన్మదినం సందర్భంగా రక్తదానం




ఇచ్ఛాపురం, మార్చి 27 ప్రభాతవార్త

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రా ఒడిశా సరిహద్దు గంజాం జిల్లా రామ్‌చరణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిం చారు. ఉద్దానం బ్లడ్‌బ్యాంక్ సౌజన్యంతో నిర్వహించిన శిబిరంలో 48 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరీశంకర్, పూర్ణారెడ్డి, ఢిల్లేస్, మణికంఠ, సాగర్, వాడంబర్, పాల్గొన్నారు.

## 6వ వార్డులో పనులు పరిశీలన



ఇచ్ఛాపురం, మార్చి 27, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 6వ వార్డులో పనులను కౌన్సిలర్ ప్రతినిధి పరపటి కోటేశ్వరరావురెడ్డి పరిశీలించారు. పొందరవీధిలో వేసవికాలంలో నీరు సరిగా అందకపోవడంతో బోరు మరమ్మతులు చేపట్టారు. అలాగే 4 మరియు 6 వార్డులకు సంబంధించి కాలువ పనులు పరిశీలించి నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్ నారాయణరెడ్డిని కోరారు.

## రోగ నిరోధక శక్తి కోసం పోషకాహారం తీసుకోవాలి

టెక్కలి, మార్చి 27, ప్రభాతవార్త

ఋతువులు మారుతున్న వేళ రోగ నిరోధక శక్తిని బలోపేతం చేయడానికి ఉత్తమ ఆకృతిలో ఉండటానికి ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరమని న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి అన్నారు. రోజువారి భోజనంలో బాదం, కాలానుగుణ పండ్లు, కూరగాయలు వంటి సహజ ఆహారాలను చేర్చుకోవడం వల్ల మీ శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయ పడే ముఖ్యమైన పోషకాలు లభిస్తాయన్నారు. సీజనల్ ఫ్లూ, అనారోగ్యాల నుంచి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడే నాలుగు శక్తివంతమైన రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలు గురించి చూస్తూ బాదం ముఖ్యమైనది అన్నారు.

# శ్రీకాకుళం వార్త



## చిన్న శ్రీను కుటుంబానికి పరామర్శ



ఇచ్ఛాపురం, మార్చి 27 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ భీమిలి సమన్వయకర్త, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి చిన్నశ్రీను కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి పిలక సంతురెడ్డి దంపతులు, 1వ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ పరామర్శించి ఓదార్చారు.

## ప్రశాంతంగా బీసీ కార్పోరేషన్ ఇంటర్వ్యూలు

వీరఘట్టం, మార్చి 27 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బి.వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం లబ్ధిదారులకు నిర్వహించిన బీసీ కార్పోరేషన్ ఇంటర్వ్యూలు ప్రశాంతంగా జరిగాయి. వీరఘట్టం మండలానికి 100 యూనిఒట్లును మంజూరు చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బీసీలకు 94 యూనిట్లు, ఈబీసీలకు రెండు, బ్రాహ్మణులకు ఒకటి, ఓసీలకు మూడు వంతున అధికారులు కేటాయించారు. అయితే ఇందుకు ఆగాను మండలంలోని 34 పంచాయతీల నుంచి 640 ధరఖాస్తులు వచ్చాయి. మంజూరైన యూనిట్లలో ఎంపికైన లబ్ధిదారులకు 50శాతం సబ్సిడీ ఇస్తూ రుణాలను మంజూరు చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ వృధానంద ప్రధాన్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ఎస్.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మురు శామ్యూల్



వీరఘట్టం, మార్చి 27 ప్రభాతవార్త

పాలకొండ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా మురు శామ్యూల్ ఎన్నికయ్యారు. గురువారం సీనియర్ న్యాయవాది ఉత్తరావల్లి మురళీమోహన్ అధ్యక్షతన ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎన్నికల్లో బార్ ప్రెసిడెంట్‌గా మురు శామ్యూల్ ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా అల్లు రఘురాం, సెక్రటరీగా కె.పద్మలత, జాయింట్ సెక్రటరీగా దుప్పాడ ఆనందరావు, ట్రెజరర్‌గా మరిచెర్ల జగన్మోహన్‌రావులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో సీనియర్ న్యాయవాదులు సీమల కృష్ణారావు, బలగ నరసింహారావు, బొడ్డు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జలుమూరులో బీసీ కార్పోరేషన్ రుణాలకు వెరిఫికేషన్



జలుమూరు, మార్చి 27 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ పరిధిలో బీసీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం ఇంటర్వ్యూ జరుగుతాయని ఎంపీడీఓ కె.అప్పలనాయుడు తెలిపారు. 28వ తేదీ శుక్రవారం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో బ్యాంకర్స్, లబ్ధిదారుల సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమతో పాటు ఒరిజినల్ సర్టిఫికేట్లుతో రావాలని పేర్కొన్నారు. ఇందులో ప్రతి బ్యాంకు అధికారి పాల్గొంటారని, కమిటీ సభ్యులు ఉంటారని తెలిపారు.

## ఈవీఎం గోదాముల తనిఖీ,, భద్రతా ఏర్పాట్లుపై సంతృప్తి



శ్రీకాకుళం, మార్చి 27 ప్రభాతవార్త

త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఈవీఎం గోదాములను గురువారం తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గోదాముల తనిఖీకి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల భద్రత పరంగా ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నాం. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈవీఎం గోదాముల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈవీఎంలను ట్రిపుల్ లాక్ సిస్టమ్ ద్వారా భద్రపరిచారు. గోదాముల వద్ద 24 గంటల సీసీ టీవీ పర్యవేక్షణ అమలులో ఉంది. రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో రికార్డులు పరిశీలించారు. ఈవీఎంల భద్రతను పటిష్టంగా ఉంచడానికి అధికారులు తీసుకున్న చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన, వైఎస్సార్‌సీపీ, సీపీఎం, కాంగ్రెస్ తదితర పార్టీలకు చెందిన ప్రతినిధులు పీఎంజే బాబు, సురేష్‌బాబు సింగ్, రౌతు శంకరరావు, ఎం.గోవింద్, బి.అర్జున్‌కుమార్, సిహెచ్ భాస్కరరావు, కె.వి.ఎల్.ఎస్.ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



సంతకవిటి, మార్చి 27 ప్రభాతవార్త

మండలంలో గురువారం నిర్వహించిన రథం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండవకురి, మామిడిపల్లి, సురవరం, పుల్లి గ్రామాల్లో ఎస్ఐ ఆర్.గోపాలరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంజాయికు యువత దూరంగా ఉండాలని సంకల్ప వాహనం కార్డు చిత్రాల ద్వారా అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు లోబడితే కుటుంబాలు వీధిన పడతాయని అవగాహన కల్పించారు. డ్రగ్స్ నిరోధానికి యువత సహకరించాలని డ్రగ్స్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని యువత నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా శైలేంద్ర



సోంపేట, మార్చి 27 ప్రభాతవార్త

సోంపేట బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం కోర్టు ఆవరణలో జరిగాయి. ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సీనియర్ న్యాయవాది జిఎస్ శైలేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, కార్యదర్శిగా వజ్జ గోపి, సంయుక్త కార్యదర్శిగా దున్న జోగారావు, కోశాధికారిగా బొడ్డ ధర్మారావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మద్దు సర్వేశ్వరరావు, కుణితి వెంకటరావు, మజ్జి ధర్మారావు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు కోసమే అపరాల కొనుగోలు కేంద్రం

### -రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణనాయుడు



బూర్జ, మార్చి 27 ప్రభాతవార్త

రైతుల సంక్షేమం కోసమే రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అపరాల (మినుములు, పెసలు) కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆన్నెపు రామకృష్ణనాయుడు అన్నారు. గురువారం పెద్దపేట రైతు సేవా కేంద్రంలో అపరాలకు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరకే మినుము, పెసలు రైతుల నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మద్ధతు ధరకే అపరాల పంటలైన మినుము క్వింటాల్‌కు రూ.7,400లకు, పెసలు రూ.8,682లకు కొనుగోలు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరలకే పెసలు, మినుములు కొనుగోలు చేస్తారని పేర్కొన్నారు. దళారులను నమ్మి తక్కువ ధరలకు విక్రయించి రైతులు నష్టపోరాదని సూచించారు. ఈ సంవత్సరం అపరాలు పంటకు ఈక్రాప్ చేయకపోవడం వల్ల రైతు నష్టపోయారని అన్నారు. విజయవాడ మార్క్‌ఫెడ్ సర్వసభ్య సమావేశంలో రైతులకు సంబంధించి అనేక అంశాలను ప్రస్తావించామని అన్నారు. దీనికి కమిషనర్లు, సభ్యులు ఆమోదించారని అన్నాడు. జిల్లాలో మార్కెట్ ఫెడ్ ద్వారా గోదాంలు త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులోకి తెస్తానని అన్నారు. చిన్న సన్నకారు రైతులకు ప్రాధాన్యత నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఫెడ్ డిఎం కెవిపి రమణి, వ్యవసాయశాఖ ఏడి రాజగోపాల్, ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు, నీటి సంఘ అధ్యక్షులు కడగల కృష్ణ, డైరెక్టర్ అప్పలనాయుడు, రైతు సేవా కేంద్ర సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం కూటమి నాయకులు హాజరయ్యారు.

28- 3pg 9 chel.qxd:28- 3pg 9 chel.qxd 1/1/02 6:09 AM Page 1





# విద్యార్థుల ఖర్చు కోసం..

**ఆ అమ్మాయి ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఖర్చులకోసం నెలకు రూ.6 వేలు ఇస్తారు ఇంట్లో. కానీ 20వ తేదీ వచ్చేసరికి వాలెట్ ఖాళీ అయిపోతుంది. డబ్బులంటూ ఇంట్లో మళ్లీ అడుగుతుంది. ఈ పరిస్థితి అమ్మానాన్నల్ని అసహ నానికి గురిచేస్తుంటుంది. విద్యార్థులేమో ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎంజాయ్‌మెంట్ అంటే.. తల్లిదండ్రులేమో డబ్బు విలువ తెలుసుకునేది.**

ఇంకెప్పుడు అంటారు ఈ సమస్యకు పరిష్కారమేంటి? కాలేజీ అంటేనే రంగుల ప్రపంచం. చదువులొక్క టేనా.. స్నేహితులూ, సరదాలూ, ఫ్యాషన్లూ, సినిమాలూ, షికార్లూ, షాపింగ్‌లూ, వారాంతపు విహారాలూ! వాటితోపాటే ఆర్థిక సవాళ్లు. పిల్లలకు చెలగాటం తల్లిదండ్రులకు ప్రాణసంకటంలా ఉంటుంది పరిస్థితి. ఇది అదుపు తప్పకుండా జాగ్రత్తపడాల్సిందే !

**తల్లిదండ్రులు ఏం చేయాలంటే...**

1 పిల్లల్ని బడ్జెట్ వేసుకోమనండి. అవసరాలు, పొదుపు, సరదాలు... మూడు విభాగాలుగా ఖర్చులను విభజించుకోమనండి.

2. స్నేహితుల్లో ఈరోజు ఒకరు సినిమా అంటే, మర్నాడు ఇంకొకరు షాపింగ్ అంటారు. అన్నింటికీ సిద్ధమైపోకుండా జాగ్రత్త పడమనాలి. వీటికి వెళ్లకపోవడం త్యాగం కాదు, తెలివైన నిర్ణయం. సమయం, డబ్బు రెండూ ఆదా అని వివరంగా చెప్పండి.

3. చాలా వరకు పైచదువులకు రుణాలు తీసుకుంటున్నారు. డిగ్రీ పూర్తవగానే ఈఎంఐ మొదలవుతుంది. అందుకు ఆర్థిక క్రమశిక్షణ అవసరమని చెప్పండి.

**విద్యార్థులు ఏం చేయాలంటే..**

1. ఔటింగ్స్ కోసం కొంత మొత్తం అనుకుని దాన్లోనే ఖర్చు చేయండి అంటుంది:

2. మీ బడ్జెట్ సహకరించకపోతే, బెస్ట్ ఫ్రెండ్ అయినా ఈసారి కుదరదు, తర్వాత చూద్దామని చెప్పండి.

3. చదువు పూర్తవగానే లోన్ తీర్చాలి. అంటే ఉద్యోగం తప్పనిసరి. చదువు ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోండి. చదువు, ఉద్యోగం, డబ్బు... వీటి విషయంలో ప్రణాళిక, క్రమశిక్షణతో ఉండండి.


4. ఖర్చులకు తల్లిదండ్రులు ఇచ్చిన మొత్తం నెలాఖరుకు రూ.500 మిగిల్చి చూడండి. ఎంత సంతృప్తినిస్తుందో?

5. ఆర్థిక విషయాలు నేర్చుకోవడానికి కాలేజీ రోజులకి మించిన సమయం ఉండదు. నేటి పొదుపు బాట, రేపటికి ఆర్థిక బాసట.

# దేశ ప్రథమ మహిళా నేర పరిశోధకురాలు !

నేరాలను గుర్తించడం, దర్యాప్తు చేయడం మరియు న్యాయ నిర్వహణలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం భారతదేశానికి కొత్తేమీ కాదు. మన పూర్వీకులకు ప్రస్తుత రూపంలోని నేర పరిశోధక సాంకేతికత (ఫోరెన్సిక్ సైన్స్) తెలియకపోయినా, నేర పరిశోధనలో వారు ఏదో విధమైన శాస్త్రీయ పద్ధతులు అనుసరించినట్లు అనిపిస్తుంది. దీని వివరణాత్మక ప్రస్తావన 2300 సంవత్సరాల క్రితం వ్రాయబడిన కౌటిల్యుని అర్థశాస్త్రంలో ఉండడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం. భారతీయులు వేల సంవత్సరాల క్రితమే హస్త (పాపిల్లరీ) రేఖల యొక్క వివిధ నమూనాలను అధ్యయనం చేశారు. తరితా అని పిలువబడే చేతి ముద్రలు నకలు చేసేందుకు వీలు కానివి (దేనికదే ప్రత్యేకమైనవి) అని భారతీయులకు అనాది కాలంగా తెలుసు. శతాబ్దాల క్రితం నుండి, ఏ ఒక్క వ్యక్తి యొక్క వేలి ముద్రలు కూడా మరే ఇతర వ్యక్తితో పోలి ఉండవు అన్న విషయం శాస్త్రీయంగా నిరూపించబడే వరకు, భారతదేశంలో నిరక్షరాస్యులైన ప్రజలు వేలిముద్రలను సంతకాలుగా ఉపయోగించడం కొంతమంది ఆచారంగా మాత్రమే పరిగణించారు. అయితే ఫోరెన్సిక్ సైన్స్ లేదా నేర పరిశోధన పురుషులకు మాత్రమే అనుకోవడం పూర్తిగా నిర్ధేశకం. ఈ రంగంలో స్త్రీ పురుషులకు సమానావకాశాలు ఉంటాయన్నది అక్షర సత్యం.

**దేశ ప్రథమ మహిళా నేర పరిశోధకురాలు:** డాక్టర్ రుక్మిణి కృష్ణమూర్తి భారతదేశపు తొలి మహిళా ఫోరెన్సిక్ శాస్త్రవేత్త లేదా నేర పరిశోధకురాలు. చాలా మందికి ఫోరెన్సిక్ సైన్స్ (నేర పరిశోధన) అంటే ఏమిటో కూడా తెలియని సమయంలో ఆమె ఈ రంగంలోకి ప్రవేశించారు. ఆమె స్నేహితురాలు ఒకరు ఆమె కళాశాలలో కెమిస్ట్రీ ల్యాబ్‌ను ఫోరెన్సిక్ పరిశోధన కోసం ఉపయోగించడంతో, ఆమెలో కూడా ఈ అంశం పై ఆసక్తి పెరిగి, 1974లో బొంబాయిలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో సాధారణ రీసెర్చ్ అసిస్టెంట్ గా చేరి 2008లో పదవీ విరమణ చేసేనాటికి సంస్థ డైరెక్టర్ గా ఎనిమిది సంవత్సరాలు విధులు నిర్వహించారు. 1974లో సంస్థలో చేరినప్పుడు ఆమె ఏకైక మహిళ అయినప్పటికీ, లాబొరేటరీ వీడి వెళ్లిపోయినప్పుడు మొత్తం సిబ్బందిలో 20 శాతం మహిళలు ఉండడం విశేషం. ప్రస్తుతం డాక్టర్ రుక్మిణి ముంబైలోని హెలిక్ అడ్వైజరీ లిమిటెడ్ ఛైర్ పర్సన్ మరియు ముఖ్య కార్య నిర్వాహణాధికారి (సిఈఓ) మాత్రమే కాక గుజరాత్‌లోని నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీలో అకడమిక్ కౌన్సిల్ సభ్యురాలు. ఆమె వీటితోపాటి విద్యార్థులకు మార్గదర్శనం చేయడంతో పాటు ఫోరెన్సిక్ సైన్స్ పై రెండు పుస్తకాలు కూడా రాసింది. ఫోరెన్సిక్స్‌ను కెరీర్ గా ఎందుకు ఎంచుకున్నారు అన్న ప్రశ్నకు సమాధానంగా డా రుక్మిణి కృష్ణమూర్తి, తనకు రసాయన శాస్త్రంలో (కెమిస్ట్రీ) మాస్టర్స్ డిగ్రీ ఉందని, తాను మూడు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోగా అనుకోకుండానే ఈ ఉద్యోగం వచ్చిందని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాకు క్లరికల్ ఉద్యోగం, ముంబైలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో టీచింగ్ ఉద్యోగం మరియు రీసెర్చ్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చాయి అని తెలిపారు. ఆమె నాగ్‌పూర్‌లో ఎం.ఎస్సీ చేసింది. ఆమె కుటుంబ సభ్యుల వ్యతిరేకత ఉన్నప్పటికీ, తన సోదరుడి మద్దతు, ప్రోత్సాహంతో చివరకి ఫోరెన్సిక్ లాబొరేటరీలో చేరింది. ఈ రంగంలో అమ్మాయిలు పనిచేయడం కష్టం, ఇక్కడ మీరెందుకు చేరాలనుకుంటున్నారని అప్పటి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ఆమెను అడగ్గా తనకు ఈ రంగంలో ఆసక్తి ఉందని ఆమె స్థిరంగా బదులిచ్చారు. నియామక లేఖలో, ఆమెకు కేటాయించిన విధి నేరం జరిగిన ప్రదేశాన్ని మరియు అవసరాన్ని బట్టి కోర్టును సందర్శించడం. కానీ డైరెక్టర్ మొదట్లో ఆమెను అనుమతించలేదు. అబ్బాయిలు కుటుంబానికి ఎక్కువ మద్దతు ఇస్తారని, అమ్మాయిలు భారమని ఆమె కుటుంబం కూడా నమ్మింది. డాక్టర్ రుక్మిణి మహారాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆరు ప్రపంచ స్థాయి ఫోరెన్సిక్ ప్రయోగశాలలను స్థాపించారు, డిఎన్‌ఏ, మెదడు వేలిముద్రలు, నార్కోఅనాలిసిస్, లై డిటెక్టర్, సైబర్ ఫోరెన్సిక్, టేప్ ఆథెంటికేషన్, స్పీకర్ ఐడెంటిఫికేషన్ మరియు ఫోరెన్సిక్ క్లినికల్ టాక్సికాలజీ వంటి కొత్త పద్ధతులను ప్రవేశపెట్టారు. ప్రస్తుతం, ఆమె ముంబైలోని హెలిక్ అడ్వైజరీ లిమిటెడ్ చైర్‌పర్సన్ మరియు సిఈఓ. విధి నిర్వహణలో



భాగంగా తాను చేపట్టిన మొదటి కేసు వరకట్న మరణం అని తెలిపారు. ఫిబ్రవరి 13, 1976న జరిగిన భయంకర మైన మాతుంగ రైలు అగ్నిప్రమాదం కేసు గురించి మాట్లాడుతూ ఆ సంఘటనలో 24 మంది ప్రయాణికులు మరణించి నట్లు తెలిపారు. తాను కూడా ఒక సభ్యురాలిగా ఫోరెన్సిక్ బృదం అప్పుడు చేపట్టిన విచారణలో ఒక ప్రయాణీకుడు కిరోసిన్ నిండిన ప్లాస్టిక్ డబ్బాతో ప్రయాణిస్తుండగా అందులోని కిరోసేన్ లీక్ కావడాన్ని గమనించక పోవడం, వేరొక ప్రయాణీకుడు అశ్రద్ధగా కాల్చేసిన సిగరెట్ ముక్కను విసిరినప్పుడు మంటలు చెలరేగినట్లు నిర్ధారణ అయినట్లు తెలిపారు. ఈ సంఘటన అనంతరం, తమ సలహా ప్రకారం ప్రజా రవాణా వ్యవస్థలో పెట్రోల్, కిరోసిన్ వంటి మండే స్వభావం గల వస్తువులను తీసుకెళ్లడంపై ప్రభుత్వం నిషేధం విధించినట్లు ఆమె తెలిపారు.

**1993 ముంబై బాంబు పేలుళ్ల కేసు:** 1993 ముంబై బాంబు పేలుళ్ల తర్వాత జరిగిన విధ్వంసాన్ని కళ్ళారా చూసిన ప్రత్యక్ష సాక్షి ఆమె.

ఆ రోజు ఉగ్ర దాడి కారణంగా ముంబైలో వరుస బాంబు పేలుళ్ల జరిగినప్పుడు, ఆసుపత్రిలో యాంజియోప్లాస్టీ చేయించుకుంటున్న తన సోదరుడిని కలవడానికి వెళుతున్న ఆమె దారిలో హృదయవిదారకమైన అనేక మంది మృతదేహాలను గమనించి విస్మయం చెందింది. ముంబై ఫోరెన్సిక్ లాబొరేటరీ డిప్యూటీ డైరెక్టర్ పదవిలో ఉన్న ఆమె మరుసటి రోజు ఉదయం పని ప్రారంభించారు. మొదట బాంబు పేలుడు జరిగిన అన్ని ప్రదేశాల నుండి నమూనాలను సేకరించి వాటిలో సాధారణమైన విషయం ఏమిటో కనుగొని, ఆ తరువాత ఒకసమగ్ర నివేదికను రూపొందించడానికి మూడు నెలలు కష్టపడి పనిచేశామని తెలిపారు. ఈ కుట్రలో ఉగ్రవాదులు ఒక స్కూటర్‌లో అమర్చిన బాంబు పేలలేదు. ఉగ్రవాదులు 20 కిలోల ఆర్డీఎక్స్‌ను ఇనుప ముక్కలతో కలిపి ఉపయోగించారు. అవి పేలినప్పుడు తూటాల లాగా పనిచేస్తాయి. ఒకే ఒక్క బాంబుతో దాదాపు 20 కార్లు దెబ్బతిన్నాయి. ఒక కారు ఇంజిన్ సాధారణ కాగితంలాగా కత్తిరించబడిందని, దీనిని బట్టి మానవ శరీరంపై దాని ప్రభావాన్ని ఊహించవచ్చని ఆమె తెలిపారు. ముంబై ఫోరెన్సిక్ లాబొరేటరీ తరువాత బాంబు పేలుళ్లను దర్యాప్తు చేసిన ఇంటర్‌పోల్ కూడా ఆమె మరియు ఆమె బృందం సభ్యులు తయారు చేసిన నివేదికను ప్రశంసించింది. దర్యాప్తు కోసం అనుసరించిన సాంకేతికత మరియు పద్ధతి అంతర్జాతీయ కార్యనిర్వహణ పద్ధతికి అనుగుణంగా ఉందని, డాక్టర్ రుక్మిణి మరియు ఆమె బృందానికి అభినందనలు తెలిపింది. తరువాత 2000వ సంవత్సరం తొలినాళ్ళలో జరిగిన స్టాంపు పేపర్ల కుంభకోణానికి సంబంధించిన అబ్దుల్ కరీం తెల్గి కేసులో డాక్టర్ రుక్మిణి కూడా ముఖ్యమైన పాత్ర పోషించారు. ఈ కేసులో నేరస్థుడు ప్రభుత్వ ముద్రలను ఉపయోగించడంతో నేర నిరూపణకు చాలా శ్రమించాల్సి వచ్చిందని తెలిపారు. మూడు సంవత్సరాలు శోధించి నేరస్తుడు ఉపయోగించిన కాగితం ప్రభుత్వ పత్రం కంటే భిన్నంగా ఉందని తాము కనుగొన్నామని తెలిపారు. ఇందుకు గాను సుప్రీంకోర్టు వారి పనితీరును ప్రశంసించిందన్నారు. నక్సలైట్లు దాడిలో, ఆమె దాడి చేసిన వారి లాలాజలం ఉన్న రుమాలు నుండి డిఎన్‌ఏ నమూనాలను సేకరించి నేర నిరూపణ చేయడంతో పాటు ఆ తరువాత ఆమె అనేక హత్య రహస్యాలను ఛేదించారు. అంతేకాదు, ఆమె ఎసిటిక్ అన్హైడ్రేట్ అమ్మకాలను నియంత్రించడం ద్వారా మాదకద్రవ్యాల వ్యాపారాన్ని నియంత్రించడంలో కీలక పాత్ర పోషించారు. 2008లో జరిగిన నీరజ్ గ్రోవర్ హత్య కేసు గురించి వివరిస్తూ, టీవీ తారల పాత్ర కూడా ఉన్నందున ఇదొక హై ప్రొఫైల్ కేసు అని ఇందులో నేరస్థులు బాధితుడిని చంపి, అతని శరీరాన్ని ముక్కలుగా చేసి, ఆపై అడవిలో నిప్పంటించారు. గదిలోని రక్తపు గుర్తులను గుర్తించకుండా ఉండేందుకు వారు గోడకు పెయింట్ వేసినప్పటికీ గోడపై మరియు కారులో బాధితుడి రక్తపు మరకలను తాము కనుగొనడంతో ఇది హత్య అని నిర్ధారించడానికి తమకు సహాయపడిందన్నారు. 26/11, 2008 నాటి ఉగ్రదాడి విచారణ కూడా డా రుక్మిణి ఆద్వర్యంలో జరగడం గమనార్హం. సామాజిక సేవ:ప్రస్తుతం ఆమె సామాజిక కార్యకలాపాలలో మరియు ప్లాస్టిక్ రహిత ప్రపంచం కోసం మద్దతు ఇచ్చే సంస్థలలో, పేద కుటుంబాల పిల్లలకు విద్య రుసుములను అందించడం మొదలైన వాటిలో చురుకుగా పాల్గొంటున్నారు. వన్యప్రాణుల ఫోరెన్సిక్స్‌పై ఆమె అభిప్రాయాల గురించి అడిగినప్పుడు, మన దేశంలో ఈ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. చట్టపరమైన ప్రక్రియలలో ఆధారాలకు సంబంధించి మానవ ఫోరెన్సిక్ విశ్లేషణ అంటే ఏమిటో బాగా నిర్వచించబడిన ప్రమాణాలు ఉన్నప్పటికీ వన్యప్రాణుల ఫోరెన్సిక్ కేసులను పరిష్కరించడానికి అవసరమైన మోర్ఫోమెట్రీ, మాలిక్యులర్ లాంటి ఇతర పద్ధతుల ఆధారంగా జాతుల వివిధ జంతు సమూహాలను గుర్తించడానికి సాంకేతికత ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. డాక్టర్ రుక్మిణి కృష్ణమూర్తి సాధించిన విజయాలు దేశంలోని మరెందరో యువతులకు మరియు మహిళలకు

- యేచన్ చంద్ర శేఖర్










# రెండువరుసలు పెండెంట్లు


ఈతరం కొత్తదనాన్నే కాదు... మినిమలిజాన్నీ తెగ ఇష్ట పడుతోంది. అందుకే, వారిని మెప్పించేందుకు నగలెన్నో నవ్యమైన హంగుల్ని అద్దుకుని మార్కెట్లోకి వచ్చేశాయి. వాటిలో ఇప్పుడు 2 లేయర్డ్ చెయిన్లో హవా. పాశ్చాత్య శైలిని అనుకరిస్తూ సంప్రదాయ సొబగుల్ని అద్దుకుని అందంగా వచ్చేశాయి. యువత మనసుని కొల్లగొట్టేశాయి. రెండు వరుసల్లో రెండు పెండెంట్లు వీటి ప్రత్యేకత. కొన్ని దుస్తుల మీదకు ఈ గొలుసులు కనీ కనిపించనట్లే ఉంటాయి. జతగా మారి ధగధగలాడిపోతాయి. మనకి కావలసింది అదే కదా అంటారా? అవును మీలా సరికొత్త రకం జ్యూయెలరీని కోరుకునే వారికోసమే ఇవి. సింపుల్గానూ, స్టైలిష్ గానూ సందడి చేస్తోన్న ఈ డిజైన్లను మీరూ ఓసారి చూసేయండి.











# తేన్పులతో ఇబ్బందా ..



తేన్పులతో కొన్నిసార్లు చాలా ఇబ్బందిగా ఉంటుంది. కడుపు, చాతీలో మంటగా అనిపిస్తుంది. తిన్న ఆహారం అరగదు. అస్తమానూ తేన్పులూ వస్తుంటాయి. ఈ సమస్యకు లవంగాలు చక్కని పరిష్కారాన్ని చూపిస్తాయి. వీటిని తినడం వల్ల నోట్లో లాలాజలం ఎక్కువగా ఊరుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

- తలనొప్పి, సైనస్, జలుబుల నుంచీ ఉపశమనం కలిగిస్తాయి.
- రోగ నిరోధక వ్యవస్థనూ మెరుగుపరుస్తుంది.

# నెమ్మది నెమ్మదిగా నేర్పించండి..

**ప్రశ్న:** మా అబ్బాయి చదువులో వెనకబడుతున్నాడు. వయస్సు 11 ఏళ్ళు పూర్తియ్యాయి. ఆరవ తరగతి పూర్తిచేసుకుని ఏడవ తరగతికి వెళుతున్నాడు. అతి కష్టం మీద ఆరవ తరగతి దాటిస్తున్నాము. తరగతులు పెరిగే కొద్ది మరింత జటిలం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అతనికి చదివింది సరిగా గుర్తు ఉండదు. ఇప్పుడు చదివింది కొద్ది సమయం తరువాత చెప్పలేదు. పుస్తకం ముందు కూర్చుంటాడు తప్పచదువుపై ఏకాగ్రత నిలపలేదు. ఒక్కోసారి అతను మూడవ తరగతి విద్యార్థిలా కనిపిస్తాడు. చదవడం నేర్చుకోవడం పట్ల శ్రద్ధ చూపడు. చదువు పట్ల విసుగు నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంటాడు. అయితే పిల్లలు అందరితో కలసి సరదాగా ఆడుకుంటాడు. పొలం పనులు బాగా చేస్తాడు. మా ఆవులకు వాటి దూడలకు గడ్డి వేయడం, నీళ్ళు పెట్టడం లాంటి పనులు చాల శ్రద్ధగా చేస్తాడు. అయితే చదువు అనగానే అతనిలో మంద కొడితనం కనిపిస్తోంది. పాఠశాల టీచర్ల సలహాతో పట్టణం వెళ్ళి న్యూరాలజిస్టుకు చూపించాము. అతను అన్ని పరీక్షలు చేసి లోపం ఏదీ లేదన్నారు. మా అబ్బాయి స్లో లెర్నర్ కాబట్టి శ్రద్ధ చూపమని సలహా ఇచ్చారు. అలాగే అభ్యసనలోపాలను సరిదిద్దే అనుభవం ఉన్న మానసిక నిపుణులకు చూపమన్నారు. మాది దిగువ మధ్య తరగతి కుటుంబం. నేను మావారు ఇద్దరం ఇంటర్‌వరకు చదువుకున్నాము. మాది మేనరికం కాబట్టి ఇలాంటి సమస్యలు వస్తాయని కొందరు చెప్పారు. అయితే నాలాగే మా బంధువులలో చాల మంది మేనరిపు వివాహాలు చేసుకున్నారు. వారిపిల్లలు అంతా బాగున్నారు. అయితే మా అబ్బాయికి పదేళ్ళ వయస్సు వచ్చేవరకు ఊపిరి తిత్తుల్లో నిమ్ము చేరేది డాక్టర్లు ఇచ్చిన మందులు వాడటం వల్ల ఇప్పుడు తగ్గిపోయింది. మా అబ్బాయిని బాగా చదివించి ప్రయోజకుని చేయడానికి తగిన సూచనలు ఇవ్వండి. - ఒక సోదరి, శ్రీకాకుళం .



**జవాబు :** అమ్మా! న్యూరాలజిస్ట్ చెప్పినట్టు మీ అబ్బాయి స్లో లెర్నర్ అనడంలో సందేహం లేదు. అంటే నెమ్మదిగా నేర్చుకునే తత్వం సందేహం లేదు. అంటే నెమ్మదిగా నేర్చుకునే తత్వం ఉన్న వ్యక్తి అని అర్థం. దీనిని అభ్యసనా వైకల్యం అని కూడ అంటారు. ఇలాంటి వారిలో గ్రహణశక్తిలోఅవరోధాలు ఉంటాయి. రాస్తున్న చదువుతున్న వింటున్న విషయాన్ని గ్రహించడంలో లోపం ఉంటుంది. దీనికి పలు కారణాలు ఉంటాయి. ప్రధానంగా ఎదుగుదల సమస్యలు ప్రతికూల పరిసరాలు, ఉద్వేగ లోపాలు, దీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలు ఇందుకు కారణం అవుతాయి. ఆత్మన్యూనత, నిర్లక్ష్యం, భయం, ఆందోళన, ఒత్తిడి లాంటివి ప్రభావం చూపుతాయి. కొందరు మీకు చెప్పినట్టు మేనరికం కూడ ఒక కారణం కావచ్చు. ఇలాంటి వారిలో విసుక్కునే స్వభావం కూడ ఉంటుంది. పిల్లలు అందరిలో ఒకే విధమైన ప్రజ్ఞ ఉండదు. కొందరు చాల త్వరగా నేర్చుకుంటారు. కొందరిలో ఊహాత్మక శక్తి నేర్చుకోవడానికి దోహద పడుతుంది. కొందరు వినడం ద్వారా మరికొందరు చేయడం ద్వారా నేర్చుకుంటారు. కొందరు ఏకాంతంగా చదవడం ఇష్టపడితే మరికొందరు నలుగురితో కలిసి చదవడం పట్ల ఆసక్తి చూపుతారు. కాబట్టి పిల్లలు లేదా విద్యార్థుల మానసిక స్థితిని బట్టి నేర్పించడం లేదా చదివించడం మంచిది. మీ అబ్బాయికి నెమ్మదిగా నేర్పించండి. అందుకు మీరు ఓపిక వహించవలసిన అవసరం ఉంది. ఇతరులతో పోల్చి అవహేలన చేయడం ముద్రవేయడం, ఒత్తిడి చేయడం ఏ మాత్రం మంచిది కాదు. అతనికి ఎలా నేర్పిస్తే త్వరగా నేర్చుకుంటారో తెలుసుకుని నెమ్మది నెమ్మదిగా నేర్పించండి. చిన్న చిన్న అంశాలుగా విడదీసి నేర్పించడం చిన్న చిన్న ప్రశ్నలు అడగడం ద్వారా అతనిలో నేర్చుకోవడం పట్ల అవగాహన కల్పించండి. ఆత్మ విశ్వాసంపెంచి, ప్రోత్సాహం కలిగించండి. సమతుల ఆహారం, వ్యాయామాల పట్ల శ్రద్ధ చూపండి. క్రమంగా నేర్చుకోవడం వేగం పెరుగుతుంది.



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

వ్యథ

# కన్నడిగుల దిల్‌పసంద్



దీనికి దిల్కుష్ అనే పేరు కూడా ఉంది. ఇది దేశమంతా ప్రసిద్ధమైనా పుట్టింది. కర్ణాటకలో. దీన్నెలా చేస్తారంటే. ముందుగా రెండు కప్పుల మైదా, అరకప్పు పాలు, పెళ్లి అరచెంచా డ్రై ఈస్ట్, పంచదార, నూనె రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, రుచికి తగినంత ఉప్పు వేసి పన్నెండు, బాదంపప్పులు ఐదారు, పావుచెంచా యాలకులపొడి వేసి కలపాలి. పిండిని రెండు భాగాలు చేసి మందమైన రొట్టెలుగా వత్తుకోవాలి. ఒక రొట్టెను అవెన్ సేఫ్ ప్లేటు మీద ఉంచి, కొబ్బరి స్టఫింగ్ను అంచుల దగ్గర కాస్త వదిలేసి.. మిగిలిన భాగంలో సమానంగా పరవాలి. రెండో రొట్టెను దాని మీద ఉంచి, అంచులను సీల్ చేసినట్టుగా కలపాలి. అరగంట అలా ఉంచేస్తే రొట్టె ఉబ్బి, రెట్టింపు సైజు అవుతుంది. దాని మీద చెంచా పాలు పోసి.. మధ్యలో ఇంటూ మార్క్ గాటు.. ప్రీహీట్ చేసి అవెన్‌లో 180 డిగ్రీలు పెట్టి అరగంట బేక్ చేయాలి. బయటకు తీసి టేబుల్స్పూన్ వెన్నను. సిలికాన్ కుంచెతో అద్దినట్లు చేయాలి. పది నిమిషాల తర్వాత స్లైసులుగా కట్ చేసుకోవాలి. వీటిని గోరు వెచ్చగానూ తినొచ్చు. కొంతసేపు ఫ్రిజ్‌లో ఉంచి చల్లగానూ తినొచ్చు.

# పార్వతీదేవి శాపం

ఆధ్యాత్మికం

పార్వతీదేవిని వివాహం చేసుకున్న తర్వాత శుకరుడు నూరు దివ్య సంవత్సరాలు దాంపత్య సుఖం అనుభవించాడు. అయినా వారికి సంతానం కలగ లేదు. ఒకరోజు బ్రహ్మాది దేవతలు శివుని సమీపించి మీ తేజ ప్రభావంతో కలిగే పుత్రుణ్ణి లోకాలు భరించలేవు. అందువల్ల సంతాన యోచన విరమించి మీరిద్దరూ తపస్సు ఆచరిస్తేనే ముల్లోకాలు క్షేమంగా ఉంటాయి. ఆ తేజస్సును మీలోనే నిలిపి, లోకాలను కాపాడండి అని ప్రార్థించారు. మహేశ్వరుడు ఇకపై నిలువరిస్తాం సరే.. కానీ ఇప్పటికే స్వస్థానం నుంచి కదలిన తేజస్సును ఎవరు భరిస్తారు? అనడిగాడు. భూదేవి మాత్రమే భరించగలదన్నారు దేవతలు. పరమేశ్వరుడి తేజస్సు పర్వతాలు, వనాలతో నిండిన భూమి మీద వ్యాపించింది. అగ్ని, వాయు దేవుళ్లను కూడా శివ తేజస్సును భరించమని దేవతలు ఆజ్ఞాపించారు. దాంతో అగ్నితో కూడిన శివ తేజస్సు శ్వేత పర్వతమైంది. అక్కడ అగ్ని, సూర్యుల తేజస్సుతో సమానమైన తేజస్సు గల రెల్లు గడ్డి ఏర్పడింది. అక్కడే కుమారస్వామి జన్మించాడు. కృత్తికలు పాలిచ్చి పెంచడం వల్ల కార్తికేయుడిగా, అగ్ని ధరించడం వల్ల అగ్ని సంభవుడిగా ప్రసిద్ధి చెందాడు శివనందనుడు. ఈ విషయం తెలుసుకున్న పార్వతీదేవి దేవతల మీద కోపించింది. నా భర్తతో పుత్రుని పొందాలన్న కోరిక తీరనివ్వలేదు కనుక మీకు భార్యలతో సంతానం కలగదు. వాళ్ళు సంతానవతులు కాలేదు" అంటూ ఆగ్రహంతో శపించింది. భూదేవినుద్దేశించి నువ్వు చౌడునేల లాంటి రూపాలు పొందుతావు. ఎందరో రాజులకు భార్యవై వాళ్ల పాలనలో ఉంటావు. నీక్కూడా సంతాన సుఖం ఉండదు" అని శపించింది. అది మొదలు దేవతలు, భూదేవి సంతానభాగ్యం కోల్పోయారు.



తెర


# 'మ్యాడ్ స్క్వేర్' ప్రిరిలీజ్

బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా రూపొందిన మ్యాడ్ స్క్వేర్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్‌నితిన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. ఈ వేసవికి వినోదాల విందుని అందించడానికి మ్యాడ్ స్క్వేర్ చిత్రం మార్చి 28న థియేటర్లలో అడుగుపెడుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు విశేషంగా ఆకట్టుకొని.. ఈ సినిమా సంచలన విజయం సాధిస్తుందనే నమ్మకాన్ని కలిగించాయి. ఈ చిత్ర ప్రిరిలీజ్ వేడుకను హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వైభవంగా నిర్వహించారు. యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుకలో ప్రముఖ దర్శకులు మారుతి, వెంకీ అట్లూరితో పాటు చిత్ర బృందం పాల్గొంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ, "మ్యాడ్ స్క్వేర్ ట్రైలర్ చూశాను. అది మ్యాడ్ స్క్వేర్ కాదు, మ్యాడ్ మ్యాక్స్. ట్రైలర్ చాలా బాగుంది. నాకు ఈవేడుకకు రావడం సంతోషంగాఉంది. నేను మ్యాడ్ సినిమాలోని కామెడీ సీన్స్ చూస్తూ, ఒత్తిడిని దూరం చేసుకుంటూ ఉంటాను. ఇలాంటి సినిమాలు ఆరోగ్యానికి చాలామంచిది. డల్‌గా ఉన్నప్పుడు మ్యాడ్‌లాంటిసినిమా చూడమని డాక్టర్లు కూడా సూచించాలనేది నా అభిప్రాయం. ఇలాంటి సినిమాలు చూడటం వల్ల.. ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి సరదాగా గడిపేలా చేస్తాయి. ఫ్రెండ్ షిప్‌ని స్ట్రాంగ్ చేస్తాయి. కొత్త ఫ్రెండ్స్‌ని పరిచయం చేస్తాయి. మ్యాడ్ లాంటిసినిమాలు రావడం సంతోషంగా ఉంది. మ్యాడ్ సినిమాతో ఈ ముగ్గురు హీరోలు స్టార్స్ అయిపోయారు.



# 'పెద్ది' ఫస్ట్ లుక్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తన 16వ చిత్రంతో వెండితెరపై తుపాను సృష్టించటానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రాన్ని జాతీయ అవార్డు గ్రహీత, ఉప్పెన ఫేమ్.. దర్శకుడు బుచ్చిబాబు సానా రూపొందిస్తోన్న చిత్రంతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ పాన్‌ఇండియా సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పిస్తోంది, సుకుమార్ రైటింగ్స్ సృజనాత్మక శక్తి కూడా తోడవుతుంది. ఈహ్యూజ్ బడ్జెట్ మూవీని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజమైనత తుపాను రాక మునుపే మేకర్స్ దాని రాకను తెలియజేసేలా ప్రి లుక్‌ను విడుదల చేసి సినిమాపై అందరిలో ఆసక్తిని మరింతగా పెంచారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ సినిమా టైటిల్‌ను 'పెద్ది' అని అనౌన్స్ చేశారు. ఈ టైటిల్ రామ్ చరణ్ పాత్రలోని శక్తి, గాంభీర్యాన్ని సంపూర్ణంగా, గొప్పగా తెలియచేస్తోంది. 'పెద్ది' సినిమాకోసం రామ్‌చరణ్ అందరూ ఆశ్చర్యపోయి చూసేలా తన లుక్‌ను రగ్డ్‌గా మార్చుకోవటం విశేషం. ఈ రా క్యారెక్టర్‌లో నటించటానికి ఆయన స్టార్ ఇమేజ్‌ను పక్కకు పెట్టి ఇంటెన్స్, రియల్‌గా కనిపించే ప్రయత్నం చేశారు. ఇది వరకు రామ్ చరణ్ కనిపించనటువంటి సరికొత్త లుక్ ఇది. పదునైన చూపులు, గజిబిజి జుట్లు, గుబురు గడ్డం, ముక్కుకి రింగు, మాసిన బట్టలు, సిగరెట్ తాగుతూ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించే అవతార్‌లో కనిపిస్తున్నారు చరణ్. మరో పోస్టర్‌ను గమనిస్తే పాత క్రికెట్ బ్యాట్‌ను పట్టుకుని ఫ్లడ్ లైట్ వెలుతురులో ఓ గ్రామంలోని స్టేడియంలో నిలుచుని ఉన్నాడు. ఈ రెండు పోస్టర్స్ సినిమాలో హీరో పాత్ర నేపథ్యాన్ని, కథ, కథనం.. గ్రామీణ వాతావరణంలోని తీవ్రత, నాటకీయత సినిమాపై మరింత ఆసక్తిని పెంచాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా రామ్ చరణ్ పాత్రను ఎంతో జాగ్రత్తగా రూపొందించినట్లు పోస్టర్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. తను చెప్పాలనుకున్న విషయాలను పోస్టర్స్ రూపంలో చూపెట్టారు. హీరో రా క్యారెక్టర్ తన పాత్రలోని ఇతర భావాలను చెప్పేలా పోస్టర్స్‌ను డిజైన్ చేశారు. రామ్‌చరణ్ తన పాత్రకు ప్రామాణికతను తీసుకు రావడానికి.. బుచ్చిబాబు ఏదో కొత్తదనాన్ని సృష్టించేందుకు.. తమ నిబద్ధతను చూపిస్తున్నారు. 'పెద్ది' చిత్రం భారీ స్థాయిలో, అన్‌కాంప్రమైజ్డ్ బడ్జెట్‌తో, అత్యాధునిక సాంకేతికతతో, అద్భుతమైన దృశ్యాలతో, ప్రపంచ స్థాయి నిర్మాణ విలువలతో రూపొందుతోంది. సినిమాలోని డెప్త్, భారీతనం గొప్పతనం అభిమానులను, సినీ పరిశ్రమలోని వారిని ఆకర్షిస్తోంది. ప్రేక్షకులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యే ఓ అనుభవాన్ని సినిమాను అందించటానికి సిద్దమవుతోంది. ఇతర చిత్ర పరిశ్రమల్లోని గొప్ప నటీనటులు ఈ సినిమాలో వర్క్ చేస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ కరుణడ చక్రవర్తి శివ రాజ్‌కుమార్ ఇందులో కీలకపాత్రలో నటిస్తుండగా, బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. అలాగే జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర ప్రముఖ పాత్రల్లో మెప్పించనున్నారు.





సంక్రాంతికి వస్తున్నాంతో మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి తన నెక్స్ట్ బిగ్ స్క్రీన్ షో కోసం రెడీ అవుతున్నారు. మెగాస్టార్ చిరంజీవితో కొలాబరేట్ అవుతున్నారు. తన అద్భుతమైన కామిక్ టైమింగ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు పేరుపొందిన అనిల్ రావిపూడి, కామెడీ, ఎమోషన్, యాక్షన్‌ను బ్లెండ్ చేసే స్క్రిప్ట్‌తో చిరంజీవిని ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పాత్రలో ప్రజెంట్ చేయనున్నారు. ప్రతిష్టాత్మక షైన్ స్క్రీన్స్

# అనిల్ రావిపూడి, మెగాస్టార్ కాంబినేషన్ షురూ

బ్యానర్‌లో గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి సాహు గారపాటి నిర్మించే ఈ చిత్రం పండగ వైబ్స్, ఎమోషన్స్, అనిల్ రావిపూడి ట్రేడ్‌మార్క్ వినోదంతో ఈ చిత్రం హెల్తీ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా ఉండనుంది. చిరుఅనిల్ కోసం అంతా లాక్, లోడ్ అయ్యింది. అనిల్ రావిపూడి చిరంజీవికి ఫైనల్ నరేషన్ వినిపించారు. స్క్రిప్ట్‌తో థ్రిల్ అయ్యారు మెగాస్టార్. వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మెగాస్టార్ ఆశీస్సులు లభించడంతో, ఈ చిత్ర బృందం ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో వర్క్ చేస్తోంది, గ్రాండ్ లాంచ్‌కు ముందే మిగిలిన నటీనటులు, సిబ్బందిని ఖరారు చేయనున్నారు. ఈ చిత్రానికి ప్లే ఫుల్ ట్విస్ట్‌ని జోడిస్తూ, చిరంజీవి శంకర్ వరప్రసాద్ పాత్రను పోషిస్తున్నారు. మెగాస్టార్ అసలు పేరు కొణిదెల శివ శంకర వరప్రసాద్.




# 'శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్' ఉగాది పురస్కారాలు

ఏటా ఉగాది పురస్కారాలు అందిస్తూ చెన్నైలో తెలుగు వారి కీర్తిని చాటుతున్న శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఈ ఏడాది ఉగాది పురస్కారాల కార్యక్రమా నికి సన్నద్ధమవుతోంది. ఈ నెల 30వ తేదీ న చెన్నై రాయపేట లోని మ్యూజిక్ అకాడెమీలో ఉగాది పురస్కారాల కార్యక్రమం ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమ వివరాలు హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు బేతిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, చెన్నై మహా నగరంలో తెలుగు వారి ఘన కీర్తిని చాటుతూ పాతిక సంవత్సరాలకు పైగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాలు అందిస్తున్నాం. ఈ ఏడాది ఈ నెల 30వ తేదీన సాయంత్రం 4.29 నిమిషాల నుంచి చెన్నై మ్యూజిక్ అకాడెమీలో ఈ కార్యక్రమం నిర్వహిస్తాం. ఈ ఏడాది హీరోయిన్స్ మీనాక్షి చౌదరి, సాక్షి వైద్యకు బుట్టబొమ్మ అవార్డ్ ఇవ్వబోతున్నాం, అలాగే హీరో దుల్కర్ సల్మాన్, డైరెక్టర్ ప్రశాంత్ వర్మకు బాపు రమణ పురస్కారం అందించనున్నాం. అలాగే ఉత్తమ సంచలన చిత్రంగా పుష్ప 2, ఉత్తమ చిత్రంగా హనుమాన్, ఉత్తమ నటులుగా ప్రభాస్, అల్లు అర్జున్, ఉత్తమ నటీమణులుగా ఇంద్రజ, నివేదా థామస్..ఇలా పలు విభాగాల్లో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న గొప్ప తెలుగు సినిమాలకు, నటీనటులకు, సాంకేతిక నిపుణులకు ఉగాది పురస్కారాలు ఇవ్వబోతున్నాం. ఈ ఏడాది కూడా మా ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని కోరుకుంటున్నాం అన్నారు.నటుడు జెమినీ సురేష్ మాట్లాడుతూ, మన తెలుగు వారి కోసం శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ చేస్తున్న కృషికి మనస్ఫూర్తిగా నా అభినందనలు తెలుపుతు న్నాను. ఈ సారి ఉగాది పురస్కారాల కార్యక్రమంలో వ్యాఖ్యాతగా సభా నిర్వహణ చేసే అవకాశం రావడం సంతోషంగాఉంది. తెలుగులో సభా నిర్వహణ చేసినందుకు గతంలో స్వర్గీయ ఎస్పీ బాలు ఆశీస్సు లు పొందాను. తెలుగు వారంతా ఎక్కడ ఉన్నా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాల్లో పాల్గొని విజయవంతం చేస్తారని కోరుకుంటున్నాం అన్నారు. ప్రముఖ సినీ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ పాతికేళ్లకు పైగా చెన్నైలో తెలుగు వారి సంస్కృతి సంప్రదాయం వైభవం చాటుతున్న శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ వారిని ఎంత ప్రశంసించినా తక్కువే. ఒక జర్నలిస్ట్‌గా నేను అనేకసార్లు ఈ అసోసి యేషన్‌లు వారి కార్యక్రమ కవరేజ్ కు వెళ్లాను. ఇప్పుడు ఈ ప్రతిష్టా త్మక సంస్థ నుంచి ఉగాది ప్రత్యేక పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉంది. తెలుగు వారంతా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని దిగ్వి జయం చేయాలనివిజ్ఞప్తిచేస్తున్నాఅన్నారు. అవార్డ్స్ గ్రహీతల వివరాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వేణు, పర్వతనేని రాంబాబు, డిఆర్ మీనాక్షి , కేశవ చారి, ముఖ్య అతిధులుగా వైజె రాంబాబు, రఘు లు పాల్గొ న్నారు.



# ఎస్ఎల్‌వి సినిమాస్ 'ది ప్యారడైజ్'

నేచురల్ స్టార్ నాని ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ ది ప్యారడైజ్ రా స్టేట్‌మెంట్ టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ గ్రిప్పింగ్ టీజర్ అందరి దృష్టిని ఆకర్షించి రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్ సంపాదించి, తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిధిని రీడిఫైన్ చేసింది. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సెకండ్ కొలాబరేషన్ ని సూచిస్తుంది.మార్చి 26, 2026న సరిగ్గా 365 రోజుల్లో ది ప్యారడైజ్ తెరపైకి రానుంది. భారతీయ సినిమా ఈ మ్యాడ్నెస్‌ను చూడటానికి సరిగ్గా ఏడాది వుంది. కౌంట్‌డౌన్‌ను గుర్తుచేసుకోవడానికి, పేలుళ్లు, వార్ బ్యాక్ డ్రాప్‌లో తుపాకీని పట్టుకుని వున్న పవర్ ఫుల్ కొత్త లుక్‌లో నానిని ప్రజెంట్ చేసే ఇంటెన్స్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ఇంటెన్స్ పోస్టర్ యాక్షన్‌ప్యాక్డ్ జర్నీని సూచిస్తుంది. హైదరాబాద్ హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ సెట్ చేయబడిన ది ప్యారడైజ్ నానిని మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేయనుంది. ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని అత్యున్నత స్థాయి నిర్మాణ విలువలతో నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించగా, బిరీ విష్ణు సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఈ చిత్రం ఇంగ్లీష్, స్పానిష్ సహా 8 భాషలలో విడుదల కానుంది.



విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీ "సంతాన ప్రాప్తిరస్తు" టీజర్ ఇప్పటికే హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటుండగా... తాజాగా ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ గ్రాండ్‌గా బిగిన్ అయ్యాయి. ఈ సినిమా నుంచి నాలో ఏదో.. లిరికల్ సాంగ్‌ను రేడియో మిర్చిలో లాంచ్ చేశారు. నాలో ఏదో.. పాటకు మ్యూజిక్ డైరెక్టర్ సునీల్ కశ్యప్ బ్యూటిఫుల్ ట్యూన్ ఇవ్వగా.. శ్రీజో క్యాచీ లిరిక్స్ అందించారు. సింగర్స్ దినకర్ కల్వల, అదితి భావరాజు ఆకట్టుకునేలా పాడారు. నాలో ఏదో.. పాట ఎలా ఉందో చూస్తే, నాలో ఏదో మొదలైందని, నీతో చెలిమే రుజువైందని, కనులే చెబితే మనసే వినదా, నిజమే అనదా... అంటూ సాగుతుందీ పాట. హీరో హీరోయిన్స్ విక్రాంత్, చాందినీ చౌదరిపై లవ్ సాంగ్‌గా ఈ పాటను చిత్రీకరించారు. రేడియో మిర్చిలో

# 'సంతాన ప్రాప్తిరస్తు' నుంచి లిరికల్ సాంగ్

జరిగిన నాలో ఏదో.. సాంగ్ లాంచ్ కార్యక్రమంలో హీరో విక్రాంత్, ప్రొడ్యూసర్ మధుర శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ సంజీవ్ రెడ్డి, లిరిసిస్ట్ శ్రీజో, సింగర్ అదితి భావరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిరిసిస్ట్ శ్రీజో మాట్లాడుతూ, నాలో ఏదో.. సాంగ్ హీరో హీరోయిన్స్ లవ్ జర్నీని, వాళ్ల ఎమోషన్స్‌ను చూపిస్తుంది. ఈ సినిమా చేసేప్పుడే మా డైరెక్టర్ ప్రొడ్యూసర్స్ లిరిక్స్ గురించి చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. పాటలోని సాహిత్యం అందంగా, క్లుప్తంగా ఉండాలని చెప్పారు. ఖినాలో ఏదో.. సాంగ్‌కు సునీల్ కశ్యప్ మంచి ట్యూన్ ఇచ్చారు. ఈ పాట మీ అందరిని ఆదరణ పొంది ఛాట్ బస్టర్ అవుతుందని ఆశిస్తున్నా అన్నారు. సింగర్ అదితి భావరాజు మాట్లాడుతూ, నాలో ఏదో.. సాంగ్ పాడటం హ్యాపీగా అనిపించింది. మ్యూజిక్ లవర్స్ రకరకాల పాటలు వింటుంటారు. అలా ఏ తరహా పాటలు వినేవారికైనా నాలో ఏదో.. సాంగ్ నచ్చుతుంది. ఈ పాట తప్పకుండా పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాం. అన్నారు. హీరో విక్రాంత్ మాట్లాడుతూ, సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు పనిచేయడాన్ని చాలా ఎంజాయ్ చేశాం. మా ప్రొడ్యూసర్ శ్రీధర్, హరి ప్రసాద్, డైరెక్టర్ సంజీవ్‌తో పాటు మా టీమ్ అంతా ఒక ఫ్యామిలీలా మూవీకి వర్క్ చేశాం. నాలో ఏదో.. సాంగ్ బ్యూటిఫుల్‌గా ఉంటుంది. ఈ పాటకు సునీల్ కశ్యప్ ఛాట్ బస్టర్ ట్యూన్ ఇచ్చారు. మీరంతా ఈ పాటను ఎంజాయ్ చేస్తారు అన్నారు. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, సంతాన ప్రాప్తిరస్తు ఒక కాంటెంపరీ ఫిల్మ్. నాలో ఏదో.. సాంగ్ గురించి చెప్పాలంటే చాలా విశేషాలు ఉన్నాయి. మా సంస్థకు సునీల్ కశ్యప్ ఎన్నో గుర్తుండిపోయే పాటలు ఇచ్చారు. ఇట్స్ మై లవ్ స్టోరీ మూవీలో నిన్నలా లేదే మొన్నలా లేదే సాంగ్, అలాగే ఏబీసీడీ మూవీలో అదితీ మెల్లమెల్ల మెల్లగా సాంగ్, శ్రీజో రాసిన నీవే ..పాట రాశారు. ఇలా వీళ్ల కాంబినేషన్ లో వచ్చిన పాటే నాలో ఏదో.. ఈ పాట టాప్ టెన్ ఛాట్ బస్టర్స్‌లో ఉంటుందని స్ట్రాంగ్‌గా బిలీవ్ చేస్తున్నాం. మీ అందరికీ ఈ పాట తప్పకుండా నచ్చుతుంది. అన్నారు.



# 'పిఆర్‌ఓ4' గ్రాండ్‌గా లాంచ్

ప్రదీప్ రంగనాథన్ తను దర్శకత్వం వహించిన బ్లాక్ బస్టర్ లవ్ టుడేతో నటుడిగా అరంగేట్రం చేసాడు, ఆ తర్వాత తమిళం, తెలుగు రెండింటిలోనూ విజయం సాధించిన తన రీసెంట్ హిట్ డ్రాగన్‌తో మ్యాసీవ్ పాపులరిటీ సాధించారు. వరుస విజయాలతో, ప్రదీప్ రంగనాథన్ తమిళ సినిమాల్లోనే కాకుండా తెలుగులో కూడా పేరు తెచ్చుకున్నాడు. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా తమిళం, తెలుగు ద్విభాషా ప్రాజెక్టును అనౌన్స్ చేసింది. గతంలో అనేక సక్సెస్ ఫుల్ ప్రాజెక్టులకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన కీర్తిశ్వరన్ ఈ చిత్రం డైరెక్టర్ పరిచయం కానున్నారు. పిఆర్‌ఓ4 చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ముహూర్తపు వేడుకలోని ఫస్ట్ విజువల్స్ ప్రదీప్ రంగనాథన్ నటించిన ఆసక్తికరమైన సన్నివేశాన్ని రివిల్ చేశాయి, ఇది ఒక ఇంటెన్స్‌లో ప్రారంభమై, ఒక ఫన్ ఫుల్ కిస్‌తో ముగుస్తుంది, ఇది న్యూ ఏజ్ కథాంశంతో కంప్లీట్ ఎంటర్టైనర్‌గా ఉండబోతోంది. ప్రేమలు చిత్రంతో అందరినీ అలరించిన మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా, సీనియర్ నటుడు శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్ కోసం ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్‌ని ఎంపిక చేసింది. ఈ చిత్రానికి సంగీతం యంగ్ సెన్సేషన్ సాయి అభ్యాంకర్ మ్యూజిక్ అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్‌గా, భరత్ విక్రమన్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. తారాగణం: ప్రదీప్ రంగనాథన్, శరత్ కుమార్, మమిత బైజు, హృదు హరూన్, ద్రవిడ్ సెల్వం, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: కీర్తిశ్వరన్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, సిఇఒ: చెర్రీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనిల్ యెర్నేని, సంగీతం: సాయి అభ్యంకర్, సినిమాటోగ్రాఫర్: నికేత్ బొమ్మి ప్రొడక్షన్ డిజైనర్: లతా నాయుడు కాస్ట్యూమ్ డిజైనర్: పూర్ణిమా రామస్వామి ఎడిటర్: బరత్ విక్రమన్ తమిళ పిఆర్ఓ: సురేష్ చంద్ర, సతీష్ తెలుగు, పిఆర్ఓ: వంశీశేఖర్ మార్కెటింగ్: ఫస్ట్ షో.



హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిధి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో హీరో నితిన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. రాబిన్ హుడ్ ఫైనల్ కాఫీ చూసాము. చాలా హ్యాపీగా ఉన్నాము. సినిమా చేసినప్పుడు ఎంత కాన్ఫిడెంట్ గా ఉన్నానో, చూసుకున్నప్పుడు కూడా అంతే కాన్ఫిడెంట్ గా అనిపించింది. వెంకీ నా కాంబినేషన్లో వచ్చిన భీష్మ కంటే ఈ సినిమా చాలా బాగుండబోతుంది. మార్చి 28న సినిమా రిలీజ్ అవుతుంది. కచ్చితంగా ఆడియన్స్ అందరికీ సినిమా నచ్చుతుందని నమ్మకం ఉంది. ఆడియన్స్ రెస్పాన్స్ కోసం ఎదురు చూస్తున్నాను అన్నారు డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశాం, సినిమా ఎల్లుండి రిలీజ్ కాబోతోంది. మొత్తం అవుట్ పుట్ చూసుకున్నాం. వెరీ హ్యాపీ. ఆడియన్స్ అందరూ సినిమా చూసి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ చేస్తారని నమ్మకం వుంది అన్నారు. నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమా అన్ని ఫార్మాలిటీస్‌ని

# ఎంటర్‌టైనర్ మూవీ 'రాబిన్‌హుడ్'

పూర్తి చేసుకుంది. పబ్లిసిటీ పరంగా కూడా చాలా బాగా ఆడియన్స్ కి చేరింది. సినిమా మంచి ఫన్ ఎంటర్ టైనర్. ఖచ్చితంగా ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారుఅన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శీ అండ్ తి ప్రెస్ మీట్‌లో మీడియా ఆడిన ప్రశ్నలు చిత్ర యూనిట్ సమాధానాలు ఇచ్చారు.

**నితిన్ ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?**

నా క్యారెక్టర్ ఇందులో వెరీ బిగ్ మానిప్లేటర్. చాలా స్మార్ట్ మైండ్. ఫిజికల్ స్ట్రెంత్ కంటే మెంటల్ స్ట్రెంత్ ఎక్కువగా ఉండే క్యారెక్టర్. ఫస్ట్ టైం ఇలాంటి క్యారెక్టర్ ప్లే చేస్తున్నాను. క్లైమాక్స్ లో నా క్యారెక్టర్ రౌండప్, వచ్చే ట్విస్టులు, షాకులు చాలా ఫ్రెష్‌గా ఉంటాయి. భీష్మ సినిమాలో కంటే నా క్యారెక్టర్ వెరీ స్ట్రీట్ స్మార్ట్‌గా ఉంటుంది. వెరీ ఇంటలెక్చువల్ క్యారెక్టర్.

**ఎమోషన్ ప్రమోషన్స్ లో దాచిపెట్టడానికి కారణం?**

సినిమా అంతా షుగర్ కోట్ లాగా ఫన్ కొటెడ్‌గా ఉంటుంది. కానీ సినిమాలలో సోల్ ఎమోషనే. ఆ ఎమోషన్ సీక్వెన్స్ చాలా బాగా వర్కౌట్ అయింది. అది మీరు బిగ్ స్క్రీన్ లోనే చూడాలి. ఇప్పటివరకు చూసిన వారు చాలా అద్భుతంగా ఉందని చెప్పారు.

**వెంకీ, వార్నర్ ఎలాంటి మ్యాజిక్ చేయించారు?**

ఆయనది చిన్న క్యామియో. అది మీరు థియేటర్లో చూసినప్పుడే ఆ మ్యాజిక్ ఉంటుంది. దాని గురించి ఇప్పుడు చెప్తే సర్ప్రైజ్ మిస్ అవుతుంది.

**రవి టికెట్స్ రేట్స్‌లో కొన్ని చోట్ల హై కనిపిస్తుంది.. దీనివల్ల ఎఫెక్ట్ ఏమైనా ఉంటుందా?**

ఏం లేదండి. 95శతం పాత రేట్లే వున్నాయి. ఐదు శాతం అది కూడా కొన్ని మాల్స్‌లో మాత్రమే స్మాల్ చేంజ్ వుంటుంది. అది కూడా ఎఫర్టబుల్ గానే ఉంటుంది. టికెట్ రేట్ వల్ల ఈ సినిమా చూడలేదనే ఫీలింగు ఎక్కడ ఉండదు.

**నితిన్ ఈ సినిమా నుంచి ఆడియన్స్ ఏమి ఆశించవచ్చు?**

ఈ సినిమా చాలా మంచి ఎంటర్ టైన్మెంట్ వుంది. ఎమోషన్ కూడా ఉంది. హార్ట్ టచింగ్ పాయింట్ ఉంది. క్లైమాక్స్ చాలా బాగుంటుంది. ఆడియన్స్‌కి చాలా కొత్త అనుభూతి పొందుతారు.

**రవి ఈ వారం నాలుగు సినిమాలు వస్తున్నాయి.. సోలో డేట్ వుంటే ఇంకా బెటర్‌గా ఉండేది కదా?**

ఈ రోజుల్లో ఉన్న పోటీ ప్రపంచంలో సోలో ఆశించకూడదు. మేము వస్తున్నప్పుడు ఒకటే సినిమా అనుకున్నాం. కానీ రెండు డబ్బింగ్ సినిమాలు వచ్చాయి. ఇది మేము ముందుగా ఊహించలేదు.



28-03pg10exHMNWJQET.qxd:28-03pg10exHMNWJQET.qxd 1/1/02 6:13 AM Page 1



## మహిళల ఛాలెంజ్ ట్రోఫీలో..
# జెమీమా టీమ్ 409 వద్ద డిక్లేర్



**న్యూఢిల్లీ:** జాతీయ సీనియర్ చాలెంజర్ ట్రోఫీలో స్నేహ్ రాణా సారధ్యంలోని గ్రూప్ డి 83 పరుగులతో వెనుకబడింది. జెమీమా రోడ్రిగ్స్ కెప్టెన్సీలోని టీమ్ సి 9 వికెట్ల నష్టానికి 409 పరుగులతో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఈ మ్యాచ్‌లో రెండో రోజుఆట ముగిసే సమయానికి టీమ్ డి జట్టు 99 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 322 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ధారా గుజ్జర్ ఎడాపెడా దుమ్మురేపింది. దీంతో (212 బంతుల్లో 103బ్యాటింగ్; 15 ఫోర్లు) అజేయ శతకంతో ధారా చెలరేగిం ది. ఇక తెలంగాణ ఆల్రౌండర్ గొంగడి త్రిష ఎర్రబంతితో 3రోజుల పాటు త్రుటిలో సెంచరీని చేజార్చుకుంది. త్రిష (137 బంతుల్లో 93; 15 ఫోర్లు, 1 సిక్స్) రాణించింది.కెప్టెన్ స్నేహ్ రాణా (28; 3 ఫోర్లు), నందిని (32; 5 ఫోర్లు), అమన్‌జ్యోత్ కౌర్ (34 బంతుల్లో 39 బ్యాటింగ్; 6 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు.అంతకుముందు టీమ్ సి9 వికెట్లు కోల్పోయి 405 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. జట్టులోనిహాసబ్నిస్ సెంచరీ, అర్ధసెంచరీతో ప్రత్యర్థి గ్రూప్ డి ప్లేయర్లలో రైళ్లు పరుగెత్తించింది. హాసబ్నిస్ (185 బంతుల్లో 169; 20 ఫోర్లు, 6సిక్సులు) చెలరేగగా, షఫాలీవర్మ (104 బంతుల్లో108; 19ఫోర్లు) సెంచ రీలతో కదంతొక్కారు. టీమ్ డిబౌలరల్లో త్రిష, కాశ్వీ గౌతమ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. ప్రస్తుతం చేతిలో 5 వికెట్లు ఉన్న టీమ్‌డి ప్రత్యర్థి స్కోరుకు ఇంకా 83 పరుగులు వెనుకబడి ఉంది. ధారా గుజ్జర్‌తో పాటు, అమన్‌జ్యోత్ కౌర్ క్రీజులో ఉంది.

## సెపక్‌తక్రా వరల్డ్ కప్ టోర్నీలో..
# చాంపియన్‌గా భారత్
### జపాన్‌ను ఓడించి స్వర్ణం కైవసం



**న్యూఢిల్లీ:** సెపక్‌తక్రా ప్రపంచ కప్‌లో భారత జట్టు చాంపియన్‌గా నిలిచింది. బీహార్ రాజధాని పట్నా వేదికగా జరిగిన ప్రపంచ కప్ పురుషుల రెగూ ఈవెంట్‌లో భారత జట్టు స్వర్ణ పతకం సాధించింది. సెపక్‌తక్రా ప్రపంచ కప్‌లో భారత్ పురుషుల జట్టుకు ఇదే తొలి పసిడిపతకం కావడం విశేషం. కాగా, స్వదేశంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత్ ప్లేయర్లు మొత్తం 7 పతకాలు సాధించారు. పురుషుల రెగూ ఫైనల్లో భారత్ 11-15, 15-11, 17-14 తేడాతో జపాన్‌పై విజయం సాధించి బంగారు పతకం కైవసం చేసుకుంది. తొలి సెట్లో ఓడి వెనుకబడిన భారత జట్టు, ఆ తర్వాత పుంజుకొని వరుసగా రెండు సెట్లు నెగ్గి విజేతగా నిలిచింది. ఈ క్రీడలో భారత జట్టు చక్కటి ప్రదర్శన కనబర్చింది. కేవలం స్వర్ణంతో సరిపెట్టు కోకుండా, ఈ ప్రపంచ కప్‌లో మరో 6 పతకాలు కూడా కైవసం చేసుకుంది. మహిళల డబుల్స్ విభాగంలో రజతం, పురుషుల డబుల్స్, మహిళల రెగూ, మిక్స్డ్ క్వాడ్,మహిళల క్వాడ్, పురుషుల క్వాడ్ విభాగాల్లో కాంస్య పతకాలు నెగ్గింది. స్వదేశంలో జరిగిన సెపక్‌తక్రా ప్రపంచ కప్‌లో స్వర్ణం దక్కించుకుని భారత్ ప్రతిష్టను పెంచింది.




## మహిళల వన్డే వరల్డ్ కప్:
# 8 దేశాలు: 31 మ్యాచ్‌లు
### సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 26 వరకు

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే వరల్డ్ కప్-2025 టోర్నీకి భారత్ నాలుగో సారి ఆతిథ్యమివ్వనుంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఆధ్వర్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నిర్వహించనున్న ఈ మహిళల వన్డే వరల్డ్ కప్ తేదీలు దాదాపు ఖరారయ్యాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 26 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. ఈ తేదీలను ఐసీసీ, బీసీసీఐ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఎనిమిది దేశాలకు చెందిన జట్ల మధ్య ఈ వన్డే వరల్డ్ కప్ జరగనుంది. మొత్తం 31 మ్యాచ్‌లు జరుగుతా యి. ఆతిథ్యదేశం భారత్‌తో పాటు, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షి ణాఫ్రికా, శ్రీలంక జట్లు ఇప్పటికే ఈ మెగా టోర్నీకి అర్హత సాధించాయి. ఏప్రిల్ 9 నుంచి 19 వరకు లాహోర్‌లో జరిగే క్వాలిఫయింగ్ టోర్నీ ద్వారా చివరి రెండు జట్లు ఖరారవుతాయి. క్వాలిఫయింగ్ టోర్నీలో పాకిస్తాన్, వెస్టిండీస్, స్కాట్లాండ్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, థాయ్‌లాండ్ జట్లు పోటీపడనున్నాయి. ఒకవేళ పాకిస్తాన్ వరల్డ్ కప్‌కు అర్హత సాధించినట్లయితే ఈ మెగా టోర్నీని హైబ్రిడ్ మోడల్లో నిర్వహిస్తారు.



పాకిస్తాన్ జట్టు ఆడే మ్యాచ్‌ను శ్రీలంక లేదా యూఏఈలలో నిర్వహిస్తారు. ఇక ఈ ఏడాది భారత్ ఆతిథ్యమివ్వనున్న మహిళల వన్డే వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ వేదికల వివరాలు కూడా బహిర్గతమయ్యాయి. పంజాబ్ రాష్ట్రం, ముల్లాన్పూర్ లోని మహారాజా యాదవేంద్ర సింగ్ అంతర్జాతీయ స్టేడియం ఈ మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్‌కు ఆతిథ్యమివ్వనున్నట్లు తెలుస్తోంది. 34 వేల మంది ప్రేక్షకుల సామర్థ్యం గల ఈ స్టేడియం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టుకు రెండో హోంగ్రౌండ్‌గా ఉంది. ముల్లాన్‌పూర్‌తో పాటు, విశాఖపట్నం, తిరువనంతపురం, ఇండోర్, రాయ్‌పూర్లలో వరల్డ్ కప్ మ్యాచ్‌లను నిర్వహిస్తారు. ముల్లాన్పూర్, తిరువనంతపురం, రాయ్పూర్లలో ఇప్పటివరకు మహిళల అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరగలేదు.


కాగా మహిళల వన్డే వరల్డ్ కప్ టోర్నీకి గతంలోనూ భారత్ ఆతిథ్యమిచ్చింది. గతంలో భారత్ 1978, 1997, 2013లలో ఈ మెగా టోర్నీని నిర్వహించింది. ఇప్పటి వరకు వన్డే వరల్డ్ కప్ 12 సార్లు జరగ్గా, భారత్ రెండు సార్లు (2005, 2017) రన్నరప్‌గా నిలిచింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 27:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. నిన్నటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. ఆటో దిగుమతులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తామని ట్రంప్ పేర్కొనడంతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. ఆటో, ఫార్మా, టెలికమ్యూనికేషన్ షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు రాణించాయి. నిఫ్టీ స్మాల్, మిడ్‌క్యాప్ సూచీల్లోనూ కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ నేపథ్యంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ మాతృ సంస్థ అయిన టాటా



మోటార్స్ షేర్లు 6 శాతం మేర కుంగాయి. జాగ్వార్ ల్యాండ్ రోవర్‌కు అమెరికా కీలకమైన మార్కెట్ కావడం ఇందుకు కారణం. సెన్సెక్స్ ఉదయం 77,087.39 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 77,082.51 77,747.46 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 317.93 పాయింట్ల లాభంతో 77,606.43 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 105.10 పాయింట్లు లాభపడి 23,591.95 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.79గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్టీపీసీ, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్‌షేర్లు లాభపడ్డాయి. టాటా మోటార్స్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.61 డాలర్లు వద్ద కొనసాగగా, బంగారం ధరలు మళ్లీ పెరిగి ఔన్సు 3087 డాలర్లు వద్ద ట్రేడయింది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.